सत्यमेव जयते

# 2017 మార్చితో ముగిసిన సంవత్సరానికి
# రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలపై
# భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

*2018 లో 3వ నివేదిక*

**2017 మార్చి తో ముగిసిన సంవత్సరానికి**

రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలపై

భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

*2018 లో 3వ నివేదిక*

| విషయసూచిక | | |
|---|---|---|
| విషయం | పేరా(గ్రాఫ్(లు) | పేజీ(లు) |
| **ముందు మాట** | ... | v |
| **అవలోకనం** | ... | vii-x |
| **అధ్యాయం I** | | |
| **రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల పనితీరు** | | |
| ఉపోద్ఘాతం | 1.1 | 1 - 3 |
| జవాబుదారి తనమునకు దిశా మార్గము | 1.2-1.3 | 3 - 4 |
| ప్రభుత్వం మరియు శాసన సభ యొక్క పాత్ర | 1.4 | 4 |
| ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క వాటా | 1.5 | 4 |
| రాష్ట్ర పి.ఎస్.యులలో పెట్టుబడి | 1.6-1.7 | 5 - 7 |
| బడ్జెట్ ద్వారా పి.ఎస్.యులకు ఇచ్చిన సహకారము | 1.8 | 7 - 8 |
| ప్రభుత్వముతో సమన్వయము | 1.9 | 9 - 10 |
| లెక్కల సమయపాలన | 1.10 -1.11 | 10 - 11 |
| శాసనబద్ధ సంస్థలపై ప్రత్యేక తనిఖీ నివేదికల సమర్పణ | 1.12 | 11 - 12 |
| లెక్కలను ఖరారు చేయకపోవటం వలన కలిగిన ప్రభావము | 1.13 | 12 |
| కడపటిగా ఖరారు చేసిన లెక్కల ప్రకారంగా పి.ఎస్.యుల పనితీరు | 1.14-1.15 | 12 - 15 |
| లెక్కల తనిఖీ | 1.16 | 15 - 17 |
| పనిచేయని పి.ఎస్.యుల మూసివేత | 1.17 | 17 |
| **తనిఖీపై ప్రభత్వం యొక్క ప్రతిస్పందన** | 1.18 | 18 |
| తనిఖీ నివేదికలపై తదుపరి చర్య | 1.19 | 18 |
| తనిఖీ నివేదకలపై ప్రభుత్వరంగ సంస్థల కమిటి (కోపు)లో చర్చ | 1.20 | 19 |
| ప్రభుత్వరంగ సంస్థల కమిటి (కోపు) నివేదికలతో **అనువర్తనం** | 1.21 | 19 - 20 |
| ఈ నివేదికలో పొందుపరిచినవి | 1.22 | 20 - 21 |

| అధ్యాయం II | | |
|---|---|---|
| ప్రభుత్వ కంపెనీకి సంబంధించిన పర్ఫార్మెన్స్ ఆడిట్ | | |
| ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ లిమిటెడ్ | | |
| విత్తనాల ఉత్పత్తి, సేకరణ, శుద్ధి, నిల్వ మరియు అమ్మకం | 2 | 25 - 55 |
| **అధ్యాయం III** | | |
| **కాంప్లియన్స్ ఆడిట్ పరిశీలనలు** | | |
| ప్రభుత్వ కంపెనీలు | | |
| ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ లిమిటెడ్ | | |
| *టెండర్ లోని నిబంధనల మరియు షరతుల ఉల్లంఘన* | 3.1 | 59 - 61 |
| శాసన బద్ధ సంస్థ | | |
| ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ | | |
| నిర్వహణేతర ఆదాయం | 3.2 | 61 - 70 |
| నివారించదగిన వడ్డీ | 3.3 | 70 - 71 |
| నివారించదగిన అదనపు వ్యయం | 3.4 | 72 - 73 |
| అనుబంధాలు | | 77 - 106 |

| అనుబంధాలు | | |
|---|---|---|
| అనుబంధం సంఖ్య | విషయము | పేజీ(లు) |
| 1.1(ఎ) | వార్షిక లెక్కలు బకాయిలో ఉన్న పి.ఎస్.యులలో (ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు మాత్రమే చెందిన) రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన పెట్టుబడులను చూపే పట్టిక | 77 - 79 |
| 1.1(బి) | వార్షిక లెక్కలు బకాయిలో ఉన్న పి.ఎస్.యులలో (విభజన దశలో ఉన్నవి) రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన పెట్టుబడులను చూపే పట్టిక | 80 |
| 1.1(సి) | వార్షిక లెక్కలు బకాయిలో ఉన్న పి.ఎస్.యులలో (విభజన వలన ఏర్పడిన) రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన పెట్టుబడులను చూపే పట్టిక | 81 - 84 |
| 1.2(ఎ) | కడపటిగా పూర్తి చేయబడిన ఖాతాలు/లెక్కల ప్రకారము పి.ఎస్.యుల (రాష్ట్రానికి మాత్రమే చెందిన) యొక్క సంక్షిప్త ఆర్థికస్థితి మరియు నిర్వహణ ఫలితములను చూపే పట్టిక | 85 - 89 |
| 1.2(బి) | కడపటిగా పూర్తి చేయబడిన ఖాతాలు/లెక్కల ప్రకారము పి.ఎస్.యుల (విభజన దశలో ఉన్నవి) యొక్క సంక్షిప్త ఆర్థికస్థితి మరియు నిర్వహణ ఫలితములను చూపే పట్టిక | 90 - 94 |
| 1.2(సి) | కడపటిగా పూర్తి చేయబడిన ఖాతాలు/లెక్కల ప్రకారము పి.ఎస్.యుల (విభజన వలన ఏర్పడిన) యొక్క సంక్షిప్త ఆర్థికస్థితి మరియు నిర్వహణ ఫలితములను చూపే పట్టిక | 95 - 100 |
| 2.1 | పరికరాల కొనుగోలును మరియు స్థాపనను చూపే పట్టిక | 101 - 102 |
| 3.1 | నిర్దిష్ట క్లాజు లేనందువలన బకాయివున్న పెనల్టీని వసూలు చేయకపోవుటను చూపించే పట్టిక | 103 - 105 |
| 3.2 | మే 2016 నుండి మార్చి 2017 కాలంలో తయారీదారుడి నుండి మరియు పంపిణీదారుడి నుండి కొనుగోలు చేసిన ఔషధాల ధరలలోని వ్యత్యాసాలను చూపే పట్టిక | 106 |

## ముందుమాట

ఈ నివేదికలో మార్చి 2017 చివరినాటికి ప్రభుత్వ కంపెనీలు మరియు శాసనబద్ధ సంస్థల తనిఖీ పరిశీలనల ఫలితాలు పొందుపరచబడినాయి.

ప్రభుత్వ కంపెనీల (కంపెనీల చట్టం ప్రకారం, డీమ్డ్ ప్రభుత్వ కంపెనీలుగా పరిగణించే కంపెనీలతో కలిపి) లెక్కల తనిఖీను, కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 139, 143 నిబంధనల క్రింద సి.ఏ.జి నిర్వహిస్తారు. కంపెనీల చట్టం క్రింద సి.ఏ.జిచే నియమించబడిన శాసనబద్ధ తనిఖీదారులచే (చార్టర్డ్ అకౌంటెంట్స్) ధృవీకరించబడిన లెక్కలను అనుబంధ (సప్లిమెంటరీ) తనిఖీ చేసే అధికారం సి.ఏ.జికి ఉన్నది మరియు వాటిపై సి.ఏ.జి తన వ్యాఖ్యలు లేదా శాసనబద్ధ తనిఖీదారుల నివేదికపై వ్యాఖ్యలు చేయును. దీనికి అదనంగా ఈ కంపెనీల లెక్కలపై మచ్చు తనిఖీ చేయును.

సి.ఏ.జి (విధులు, అధికారాలు, సేవా నిబంధనలు) చట్టం, 1971లోని సెక్షన్ 19ఏ క్రింద ప్రభుత్వ కంపెనీ లేదా శాసన బద్ధ సంస్థల లెక్కలపై రూపొందించిన నివేదికలను శాసన సభ ముందు ఉంచేందుకు సి.ఏ.జి ప్రభుత్వానికి సమర్పిస్తారు.

ఈ నివేదికలో ఉదహరించిన కేసులు 2016-17 సంవత్సరంలో జరిపిన తనిఖీలో వెల్లడైనవే కాకుండా గత సంవత్సరాలలో దృష్టికి వచ్చి, ఆయా నివేదికల్లో పొందుపరచలేకపోయిన అంశాలు కూడా ఉన్నాయి. 2016-17 తరువాత కాలానికి సంబంధించిన విషయాలను కూడా అవసరమైన చోట్ల ఈ నివేదికలో పొందుపరచడం జరిగింది.

ఈ నివేదికలో "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ లిమిటెడ్ చే విత్తనాల ఉత్పత్తి, సేకరణ, శుద్ధి, నిల్వ మరియు అమ్మకం" పై పర్ఫార్మెన్స్ తనిఖీ మరియు "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో నిర్వహణేతర ఆదాయం" పై ఒక వివరణాత్మక కాంప్లియన్స్ తనిఖీ పరిశీలనలతో కలుపుకొని మొత్తం నాలుగు కాంప్లియన్స్ తనిఖీ పరిశీలనలు కలవు.

సి.ఏ.జి జారీ చేసిన తనిఖీ ప్రమాణాలకు కట్టుబడి తనిఖీ నిర్వహించబడింది.

ఈ తెలుగు అనువాద నివేదికలో ఏవైనా సందేహాలు ఉంటే ఆంగ్ల నివేదికను మూలముగా మరియు అధికారికంగా తీసుకోగలరు.

## అవలోకనం

## 1. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పనితీరు

ప్రభుత్వరంగ సంస్థల యొక్క తనిఖీ, కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 139 మరియు 142లకు లోబడి ఉంటుంది. ప్రభుత్వ కంపెనీల ఫైనాన్షియల్ స్టేట్ మెంట్ల యొక్క తనిఖీని భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ చే నియమించబడే శాసనబద్ధ తనిఖీదారులు నిర్వహిస్తారు. ఈ ఫైనాన్షియల్ స్టేట్ మెంట్ల పై భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ అనుబంధ తనిఖీని నిర్వహిస్తారు. శాసనబద్ధ సంస్థల తనిఖీ, ఆయా సంస్థల యొక్క చట్టాలకు లోబడి ఉంటుంది. 31 మార్చి 2017 నాటికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 64 పనిచేయుచున్న ప్రభుత్వ రంగ సంస్థలు (61 కంపెనీలు మరియు 3 శాసనబద్ధ సంస్థలు) మరియు 22 పనిచేయని ప్రభుత్వరంగ సంస్థలు (అన్నీ కంపెనీలే) ఉన్నవి, ఇందులో పనిచేయుచున్న ప్రభుత్వరంగ సంస్థలలో 0.94 లక్షల ఉద్యోగులు ఉన్నారు. 30 సెప్టెంబరు 2017 నాటికి, కడపటిగా ఖరారు చేయబడిన లెక్కల ప్రకారం పనిచేయుచున్న ప్రభుత్వరంగ సంస్థలు ₹ 61,972.50 కోట్ల టర్నోవరును నమోదు చేసాయి. 30 సెప్టెంబరు 2017 నాటికి, కడపటిగా ఖరారు చేయబడిన లెక్కల ప్రకారం రాష్ట్రానికి మాత్రమే చెందిన మరియు విభజన వలన ఏర్పడిన 60 పనిచేయుచున్న పి.ఎస్.యుల యొక్క ఈక్విటి పై రాబడి (-) 48.84 శాతంగా ఉన్నది.

*(పేరాగ్రాఫ్ 1.1, 1.2 మరియు 1.3)*

### ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టుబడులు

31 మార్చి 2017 నాటికి మొత్తం 86 ప్రభుత్వ రంగ సంస్థలలో ₹ 61,345.31 కోట్ల పెట్టుబడులు (మూలధనం మరియు దీర్ఘకాలిక ఋణాలు) ఉన్నవి. మొత్తం పెట్టుబడులలో, 99.24 శాతం పనిచేయుచున్న కంపెనీలలో (రాష్ట్రానికి మాత్రమే చెందిన మరియు విభజన వలన ఏర్పడినవి) మరియు 0.76 శాతం కంపెనీలలో (విభజన దశలో ఉన్న మరియు పనిచేయని కంపెనీలు) ఉన్నవి.

*(పేరాగ్రాఫ్ 1.6 మరియు 1.7)*

### ప్రభుత్వరంగ సంస్థల యొక్క పర్ఫార్మెన్స్

రాష్ట్రంలోని మొత్తం 64 పనిచేయుచున్న పి.ఎస్.యులలో, 37 పి.ఎస్.యులు అక్టోబరు 2016 నుండి సెప్టెంబరు 2017 మధ్య వివిధ నివేదనా కాలాలకు, తమ లెక్కలను ఖరారు చేసాయి. ఇందులో 15 పనిచేయుచున్న పి.ఎస్.యులు ₹ 1,164.23 కోట్ల లాభాలను ఆర్జించగా 20 పి.ఎస్.యులు ₹ 3,240.49 కోట్ల నష్టాలను చవిచూసాయి. ఒక పి.ఎస్.యు అనగా ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ తన లెక్కలను లాభనష్టాలు లేని పద్ధతిలో తయారు చేసినది మరియు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ సంస్థ లిమిటెడ్ అనే పి.ఎస్.యు కార్యకలాపాలను ఇంకనూ ప్రారంభించలేదు.

*(పేరాగ్రాఫ్ 1.14(ఎ))*

మొత్తం 64 పి.ఎస్.యుల యొక్క పోగైన నష్టాలు ₹ 25,367.89 కోట్లుగా ఉన్నవి. ఈ విధంగా పి.ఎస్.యులలో పోగైన నష్టాలు ప్రజాధనాన్ని హరించడం అనేది తీవ్ర ఆందోళన చెందాల్సిన విషయం.

*(పేరాగ్రాఫ్ 1.14(బి))*

తనిఖీ నివేదికలను (వాణిజ్య/ప్రభుత్వరంగ సంస్థలు) రాష్ట్ర శాసనసభకి నివేదించిన మూడు నెలలలోపు, ఆ నివేదికలలో చేర్చబడిన పేరాగ్రాఫ్ లు/ పర్ఫార్మెన్స్ తనిఖీలపై వివరణాత్మక జవాబులు సమర్పించాలి. తనిఖీ నివేదికలలో (వాణిజ్య/ప్రభుత్వరంగ సంస్థలు) చేర్చిన 13 శాఖలకు సంబంధించిన 98 పేరాగ్రాఫ్ లు/ పర్ఫార్మెన్స్ తనిఖీలపై వివరణాత్మక జవాబులు ఇంకనూ అందవలసి ఉన్నవి. 30 సెప్టెంబరు 2017 నాటికి ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ (కోపు) నివేదికలలో చేర్చిన 464 సిఫార్సులపై తీసుకున్న చర్యల నివేదికలు, ప్రభుత్వ శాఖల నుండి అందలేదు.

*(పేరాగ్రాఫ్ 1.19 మరియు 1.21)*

## 2. ప్రభుత్వ కంపెనీకి సంబంధించిన పెర్ఫార్మెన్స్ తనిఖీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ లిమిటెడ్, 26 మార్చి 1976లో ₹ 5.00 కోట్ల అధీకృత మూలధనంతో స్థాపించబడింది. 1 జూన్ 2014న, కంపెనీ యొక్క చెల్లించిన మూలధనం ₹ 275.80 లక్షలుగా ఉన్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు వాటా ₹ 107.51 లక్షలుగా (39 *శాతం*), భారత ప్రభుత్వపు వాటా 90.00 లక్షలుగా (33 *శాతం*) మరియు విత్తన ఉత్పత్తిదారుల వాటా ₹ 78.29 లక్షలు (28 *శాతం*) గా ఉన్నది.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ లిమిటెడ్ చే విత్తనాల ఉత్పత్తి, సేకరణ, శుద్ధి, నిల్వ మరియు అమ్మకం** పై పర్ఫార్మెన్స్ తనిఖీ నిర్వహించబడింది. తనిఖీలో కనుగొన్న విషయాల సమీక్ష ఈ క్రింద తెలుపబడినది:

- లక్ష్యాలతో పోల్చినట్లైతే, 2012-13 నుంచి 2016-17 మధ్య కాలంలో సర్టిఫైడ్ విత్తనాల ఉత్పత్తిలో, 16.40 లక్షల క్వింటాళ్ళ లోటు ఉన్నది. బ్రీడర్ మరియు ఫౌండేషన్ విత్తనాలను తగినంత పరిమాణంలో విత్తన ఉత్పత్తిదారులకు (వ్యక్తిగత రైతులు) పంపిణీ చేయకపోవడం, వరికి, విత్తన ఉత్పాదనా నిష్పత్తి ప్రమాణల కంటె తక్కువగాను, మినుములు, పెసలు మరియు వేరుశనగలకు ఎక్కువగాను పరిగణించట మరియు విత్తన ఉత్పత్తిదారులు, ఫౌండేషన్ మరియు సర్టిఫైడ్ విత్తనాలను తక్కువగా సరఫరా చేయుట అనేవి ఈ లోటు ఉత్పత్తికి గల కారణాలు.

*(పేరాగ్రాఫ్ 2.7.1.2)*

- ధరావతు సొమ్ముకు సంబంధించి విత్తన నిర్వాహకులతో (ప్రైవేటు విత్తన ఉత్పత్తి కంపెనీలు) లోపభూయిష్టమైన ఒప్పందాలను కుదుర్చుకోవడం వలన ₹ 5.16 కోట్ల అనుచిత ప్రయోజనానికి దారితీసినది.

*(పేరాగ్రాఫ్ 2.7.2.3)*

- 2015-16 రబీ సీజన్ లో జెజి-11 రకానికి చెందిన సర్టిఫైడ్ శనగ విత్తనాలను నిర్వాహకుల నుండి సేకరించుటలో ఆలస్యమైనందువలన, సేకరణ ధరను మూడుసార్లు సవరించుటకు దారితీయుట, ఆ విధంగా ఖరారు చేసిన ధరలు మార్చి 2016లో నిర్ణయించిన ధరల కంటే ఎక్కువగా ఉన్నందున ₹ 38.24 కోట్ల అధిక సేకరణ వ్యయాన్ని చేయాల్సివచ్చినది.

*(పేరాగ్రాఫ్ 2.7.2.4)*

- ఒక సంవత్సర కాలం లోపు, కంపెనీ, ధరల ప్రోత్సాహకాన్ని రెండుసార్లు సవరించింది. కంపెనీ ఎటువంటి వ్యయ విశ్లేషణ చేయక, ఉత్పత్తిదారుల డైరెక్టర్ల విజ్ఞాపన మేరకు, ఈ సవరణ చేసింది.

*(పేరాగ్రాఫ్ 2.7.2.7)*

- భారత ప్రభుత్వ పథకాల క్రింద, కంపెనీ 25 గోడౌన్లను (3.78 లక్షల చదరపు అడుగులు) నిర్మించుటకు ప్రతిపాదించినది. కంపెనీ, మార్చి 2016 వరకు 8 గోడౌన్ల (1.40 లక్షల చదరపు అడుగుల) మాత్రమే నిర్మించగలిగినది మరియు నాలుగు గోడౌన్లను (1.18 లక్షల చదరపు అడుగులు) నిర్మించ లేకపోయినది (జూన్ 2017). మిగిలిన 13 గోడౌన్ల నిర్మాణాన్ని కంపెనీ చేపట్టలేదు. దీని వలన ప్రైవేటు గోడౌన్ల అద్దె రూపంలో ₹ 5.24 కోట్ల నివారించగల వ్యయం జరిగింది.

*(పేరాగ్రాఫ్ 2.7.3.2)*

- సర్టిఫైడ్ మరియు నాణ్యతగల ఇతర విత్తనాలను రైతులకు పంపిణీచేయుట అనేది కంపెనీ ఉద్దేశాలలో ఒకటి. అయినప్పటికి, సరఫరా చేయబడిన ₹ 1.40 కోట్ల విలువగల 4,945.60 క్వింటాళ్ళ విత్తనాల నాణ్యతకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించబడినవి. వీటిలో ₹ 33.24 లక్షల విలువగల విత్తనాలను కంపెనీ మార్పిడి చేసినది మరియు ₹ 15.06 లక్షలను చెల్లించింది.

*(పేరాగ్రాఫ్ 2.7.4.4)*

- 3.69 లక్షల క్వింటాళ్ళ విత్తనాలను సరైన సమయంలో అమ్మడంలో కంపెనీ వైఫల్యం చెందినది. అమ్మకంలో జాప్యం కారణంగా విత్తనాలు శక్తి కోల్పోవడానికి, ఉపయుక్తం కాకపోవడానికి మరియు అంకురోత్పత్తి సామర్థ్య లోపానికి దారితీసింది. తత్ఫలితంగా కంపెనీ, ఈ విత్తనాలను అనర్హంగా ప్రకటించి ధాన్యంగా అమ్మవలసి వచ్చింది. ఇందుమూలంగా ₹25.25 కోట్ల నష్టం వాటిల్లింది.

*(పేరాగ్రాఫ్ 2.7.4.5)*

## 3. కాంప్లియన్స్ తనిఖీ పరిశీలనలు

ఈ నివేదికలోని కాంప్లియన్స్ తనిఖీ పరిశీలనలు ముఖ్యంగా, ఆర్థిక ఇబ్బందులకు కారణమైన పి.ఎస్.యుల నిర్వహణలోని లోపాలను తెలియజేస్తున్నాయి. కాంప్లియన్స్ తనిఖీలో కనుగొన్న అంశాల యొక్క సమీక్ష ఈ క్రింది విధంగా ఉంది:

- ఒప్పందం మరియు టెండర్ లోని షరతులు మరియు నిబంధనలకు విరుద్ధంగా గుత్తేదారునికి అనుబంధ పనిని అప్పగించడం వలన ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ లిమిటెడ్‌పై ₹ 7.10 కోట్ల అదనపు ఆర్థిక భారం పడింది.

*(పేరాగ్రాఫ్ 3.1)*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యొక్క నిర్వహణేతర వ్యయం పై వివరణాత్మక కాంప్లియన్స్ తనిఖీని నిర్వహించడం జరిగింది. ఇందులో కనుగొన్న ముఖ్య అంశాల యొక్క సమీక్ష ఈ క్రింది విధంగా ఉంది:

- ఒకే ప్రాంగణంలోని ప్రస్తుత ధరల కంటే, ఖాళీ స్థలాన్ని తక్కువ లైసెన్సు ధరకు నామినేషన్ పద్ధతి పై కేటాయించడం వలన ₹ 0.91 కోట్ల ఆదాయం నష్టం వాటిల్లింది.
- తిరుపతి బస్ డిపోలో ఒక సుందరమైన కార్పొరేట్ భవనాన్ని అభివృద్ధి చేయుటకు ఒక నిర్దిష్ట ప్రణాళిక లేకుండానే స్టాల్స్ యొక్క ప్రస్తుత లైసెన్సులను రద్దు చేయడం వలన ₹ 22.65 లక్షల ఆదాయ నష్టం వాటిల్లింది.
- సేవా పన్నుకి సంబంధించిన నిబంధనను అమలు పరచుటలో జాప్యం మరియు స్టాల్స్ యొక్క లైసెన్సుదారుల నుండి సేవా పన్ను వసూలు చేయకపోవడం వలన సంస్థ, ₹ 7.46 కోట్ల సేవా పన్నును చెల్లించవలసి వచ్చింది.
- చెల్లించాల్సిన లైసెన్సు రుసుము బకాయిలు పూచీ ధరావతుని అధిగమించినప్పటికి వాటిని వసూలు చేయుటకు తీసుకునే చర్యలలో జాప్యం వలన ₹ 90.71 లక్షల ఆదాయ నష్టం వాటిల్లంది.

*(పేరాగ్రాఫ్ 3.2)*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థపై ఇతర కాంప్లియన్స్ తనిఖీ పరిశీలనులు:

- బస్సులను కొనుగోలు చేయుటకు నిర్ణీతకాల ఋణాన్ని అవరానుకూలం తీసుకోవడంలో విఫలం చెందడం వలన ఆ ఋణాన్ని స్వల్పకాల డిపాజిట్లలో నిలుపుట జరిగింది. దీని వలన ₹ 4.52 కోట్ల మేర నివారించదగిన వడ్డీ భారం పడింది.

*(పేరాగ్రాఫ్ 3.3)*

- టెండర్ల ద్వారా ఔషధ తయారీదార్ల నుండి ఔషధాలను సేకరించే స్థాపిత పద్ధతిలో కాకుండా పంపిణీదారు వద్ద నుండి అధిక ధరలకు ఔషధాలను సేకరించడం వలన సంస్థకు ₹ 1.75 కోట్ల అదనపు వ్యయం జరిగింది.

*(పేరాగ్రాఫ్ 3.4)*

# అధ్యాయం I

## 1. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పనితీరు

### ఉపోద్ఘాతం

1.1 రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలలో (పి.ఎస్.యులు) రాష్ట్ర ప్రభుత్వ కంపెనీలు మరియు శాసనబద్ధ సంస్థలు కలవు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వాణిజ్య స్వభావము గల కార్యకలాపాలను కొనసాగించుటకు రాష్ట్ర పి.ఎస్.యులు స్థాపించబడినవి. ఇవి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఒక ముఖ్యమైన స్థానాన్ని కలిగివున్నాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వవస్థీకరణ చట్టం 2014 (ఏ.పి పునర్వ్యవస్థీకరణ చట్టం) 2 జూన్ 2014 నుండి అమలులోకి వచ్చింది. దీని ద్వారా పూర్వపు సంకీర్ణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విభజించబడి, అదేరోజున అవశిష్ట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం, ఏదైనా పి.ఎస్.యు ఒక రాష్ట్రంలో ప్రత్యేకంగా స్థాపించబడి లేదా వాటి కార్యకలాపాలు ఏదైనా రాష్ట్రానికి పరిమితమై వుంటే అటువంటి సంస్థలు ఆ రాష్ట్రానికే చెందుతాయి. అంతర్ రాష్ట్ర కార్యకలాపాలు గల పి.ఎస్.యుల ఆస్తులు మరియు అప్పులు రెండు రాష్ట్రాల మధ్య ఈ క్రింది విధముగా విభజన చేయవలసి ఉన్నది:

- నిర్వహణ యూనిట్లను, ప్రాంతము ఆధారంగా మరియు
- ముఖ్య కార్యాలయాల ఆస్తులు మరియు అప్పులను జనాభా నిష్పత్తి ఆధారంగా విభజించాలి.

విభజన చట్టంలో, విభజన జరుగవలసి ఉన్న 33[1] అంతర్ రాష్ట్ర కార్యకలాపాలు గల పి.ఎస్.యులను గుర్తించడం జరిగింది. ఇందులో 28 పి.ఎస్.యుల[2]ను క్రియాశీలకంగా విభజించడం జరిగింది. అయితే విభజింపబడిన పి.ఎస్.యుల ఆస్తులు మరియు అప్పుల బదలాయింపు ఇంకనూ జరుగవలసివుంది.

31 మార్చి 2017 నాటికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 86 పి.ఎస్.యులు ఉన్నవి. ఇందులో, 64 పనిచేయుచున్న పి.ఎస్.యులు (32 రాష్ట్రానికి మాత్రమే చెందినవి, శాసనబద్ధ సంస్థలతో కలిపి 28 పి.ఎస్.యులు విభజన ద్వారా ఏర్పడినవి మరియు 4 పి.ఎస్.యులు విభజన దశలో ఉన్నవి) మరియు 22 పనిచేయని పి.ఎస్.యులు ఉన్నవి. ఈ మొత్తం పి.ఎస్.యులలో ఏ ఒక్క పి.ఎస్.యు స్టాక్ ఎక్స్చేంజ్ లో నమోదుచేయబడలేదు. 2016-17 సంవత్సరములో

---

[1] 5 సంస్థలు, అవి ది నిజాం షుగర్స్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ రాజీవ్ స్వగృహ సంస్థ లిమిటెడ్, మౌలిక సదుపాయాల సంస్థ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ పవర్ కంపెనీ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలన చిత్ర, టి.వి, నాటక రంగ అభివృద్ధి సంస్థ లిమిటెడ్. పూర్వపు నివేదికలో, ది నిజాం షుగర్స్ లిమిటెడ్ ను విభజన దశలో ఉన్న పి.ఎస్.యులలో చూపించగా, ఈ సంస్థను తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే చెందిన పి.ఎస్.యుగా పరిగణించడం వలన, ఈ సంవత్సరపు నివేదికలో తీసికొనలేదు

[2] 25 ప్రభుత్వ కంపెనీలు మరియు 3 శాసనబద్ధ సంస్థలు

5 పి.ఎస్.యులు[3] కొత్తగా ఏర్పడినవి. 4 పి.ఎస్.యులు[4] 2015-16 సంవత్సరములో ఏర్పడిననూ వాటి ఇన్ కార్పొరేషన్ సర్టిఫికేట్లు 2015-16 సంవత్సరపు తనిఖీ నివేదిక ఖరారు అయిన తరువాత అందినవి. 2016-17 సంవత్సరములో ఏ ఒక్క పి.ఎస్.యు మూసివేయబడలేదు. 31 మార్చి 2017 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల పి.ఎస్.యుల వివరాలు క్రింద ఇవ్వబడినవి:

*పట్టిక 1.1: 31 మార్చి 2017 నాటికి మొత్తం పి.ఎస్.యుల సంఖ్య*

| పి.ఎస్.యుల రకము | పనిచేయుచున్న పి.ఎస్.యులు | పనిచేయని పి.ఎస్.యులు | మొత్తం |
|---|---|---|---|
| ప్రభుత్వ కంపెనీలు (రాష్ట్రానికి మాత్రమే చెందినవి[5] మరియు విభజన వలన ఏర్పడినవి)[6] | 57 | 0 | 57 |
| విభజన దశలో ఉన్న ప్రభుత్వ కంపెనీలు[7] (పనిచేయుచున్న/పనిచేయనివి) | 04 | 22 | 26 |
| విభజన వలన ఏర్పడిన శాసనబద్ధ సంస్థలు | 03 | 0 | 03 |
| మొత్తం | **64** | **22** | **86** |

*మూలం: రాష్ట్ర ప్రభుత్వము మరియు పి.ఎస్.యులు ఇచ్చిన వివరాలు*

మార్చి 2017 చివరి నాటికి మొత్తం 64 పనిచేయుచున్న పి.ఎస్.యులలో[8] 0.94 లక్షల ఉద్యోగులు ఉన్నారు.

30 సెప్టెంబర్ 2017 నాటికి, రాష్ట్రానికి మాత్రమే చెందిన మరియు విభజన ద్వారా ఏర్పడిన మొత్తం 60 పనిచేయుచున్న పి.ఎస్.యులలో 49 పి.ఎస్.యులు[9] అవి ఏర్పడిన నాటి నుండి కనీసం ఒక సంవత్సరానికైన తమ లెక్కలను సమర్పించాయి. మిగిలిన 11 పి.ఎస్.యులు అవి ఏర్పడిన నాటి నుండి తమ మొదటి లెక్కలను కూడా సమర్పించలేదు. ఈ 49 పి.ఎస్.యులు ₹ 61,948.62 కోట్ల టర్నోవరు నమోదు చేసాయి. 30 సెప్టెంబర్ 2017 నాటికి కడపటిగా ఖరారు చేయబడిన లెక్కల ప్రకారం ఈ పి.ఎస్.యులు ₹ 2,913.43 కోట్ల నికర నష్టాలను చవిచూసాయి. 30 సెప్టెంబరు 2017 నాటికి కడపటిగా ఖరారు అయిన లెక్కల ఆధారంగా పైన తెలిపిన పనిచేయుచున్న పి.ఎస్.యుల యొక్క ఈక్విటీ పై రాబడి మరియు పెట్టుబడి పై రాబడి క్రమంగా (-) 48.84 మరియు 7.39 శాతముగా ఉన్నవి. వడ్డీ

[3] ఆంధ్రప్రదేశ్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్స్ అండ్ సర్వీసెస్, ఆంధ్రప్రదేశ్ మెడ్ టెక్ జోన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ టౌన్ షిప్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, ఏ.పి టవర్స్ లిమిటెడ్ మరియు గోదావరి గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్

[4] అమరావతి అభివృద్ధి సంస్థ లిమిటెడ్, గ్రేటర్ విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ లిమిటెడ్

[5] (ఎ) విభజనకు పూర్వం తమ కార్యకలాపాలు మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఉండటం వలన విభజన తరువాత కూడా పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందే సంస్థలు (బి) విభజన సమయములో లేదా తరువాత ఏర్పడిన కొత్త సంస్థలు

[6] రాష్ట్ర విభజన వలన ఏర్పడిన సంస్థలు

[7] ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం, ఇంకనూ విభజించబడాల్సిన సంస్థలు

[8] పి.ఎస్.యులలో శాసనబద్ధ సంస్థలు కూడా కలిగి ఉన్నాయి

[9] 30 సెప్టెంబర్ 2017 నాటికి, ఈ పి.ఎస్.యులు అవి ఏర్పడిన నాటి నుండి కనీసం ఒక సంవత్సరానికైన తమ లెక్కలను సమర్పించాయి

మరియు పన్నులు చెల్లించకముందు రాబడి మొత్తంగా లాభాలలో ఉన్నందున పెట్టుబడి పై రాబడి ధనాత్మకంగా ఉంది.

30 సెప్టెంబర్ 2017 నాటికి, విభజన దశలో ఉన్న 4 పనిచేయుచున్న పి.ఎస్.యులలో 3 పి.ఎస్.యులు అవి ఏర్పడిన నాటి నుండి కనీసం ఒక సంవత్సరానికైన తమ లెక్కలను సమర్పించాయి. మిగిలిన 1 పి.ఎస్.యు అది ఏర్పడిన నాటి నుండి తన మొదటి లెక్కలను కూడా సమర్పించలేదు. 30 సెప్టెంబర్ 2017 నాటికి కడపటిగా ఖరారు చేయబడిన లెక్కల ప్రకారం ఈ 3 పి.ఎస్.యులు ₹ 23.88 కోట్ల టర్నోవరు నమోదు చేసాయి. 30 సెప్టెంబర్ 2017 నాటికి కడపటిగా ఖరారు చేయబడిన లెక్కల ప్రకారం ఈ పి.ఎస్.యులు ₹ 12.34 కోట్ల నికర నష్టాలను చవిచూసాయి. కడపటిగా ఖరారు అయిన లెక్కల ఆధారంగా పైన తెలిపిన పనిచేయుచున్న పి.ఎస్.యుల యొక్క ఈక్విటీ పై రాబడి మరియు పెట్టుబడి పై రాబడి క్రమంగా (-) 37.31 *శాతం* మరియు 11.09 *శాతంగా* ఉన్నవి.

నష్టాలలో ఉన్న పి.ఎస్.యుల జాబితా పెరుగుతూ వస్తున్నది. గత ఐదు సంవత్సరాల గణాంకాలను పరిశీలించగా కొన్ని పి.ఎస్.యులు వరుసగా ప్రతి సంవత్సరం అధిక నష్టాలను నమోదు చేస్తున్నాయి. కొన్ని పి.ఎస్.యులు వార్షిక లెక్కలను ఖరారు చేయడం లేదు (***అనుబంధం 1.2 (ఎ), 1.2 (బి) & 1.2 (సి)***).

31 మార్చి 2017 నాటికి 22 పనిచేయని పి.ఎస్.యులు ₹ 259.19 కోట్ల పెట్టుబడులు కలిగి గత 21 సంవత్సరములుగా ఉనికిలో ఉన్నాయి. ఇది ఒక కీలకమైన, విషయము ఎందుకనగా పనిచేయని పి.ఎస్.యులలోని పెట్టుబడులు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడవు. ఈ పనిచేయని పి.ఎస్.యులు విభజన దశలో ఉన్నాయి.

**జవాబుదారి తనమునకు దిశామార్గము**

**1.2** ఏదైనా ప్రభుత్వ కంపెనీ లేదా ఏ ఇతర కంపెనీ అయినా కేంద్ర ప్రభుత్వంచే లేదా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వాలచే లేదా పాక్షికంగా కేంద్ర ప్రభుత్వం మరియు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్ర ప్రభుత్వాలచే ప్రత్యక్షంగా గాని కానీ లేదా పరోక్షంగా గాని స్థాపించబడి లేదా నియంత్రించబడుతుంటే అటువంటి సంస్థల తనిఖీ ప్రక్రియ కంపెనీల చట్టం 2013లోని (చట్టం) సెక్షన్ 139 మరియు 143లోని నిబంధనలకు లోబడి జరుగుతుదుంది. ఈ చట్టం యొక్క సెక్షను 2(45) ప్రకారం, ఏదైనా కంపెనీ యొక్క చెల్లించబడిన వాటా మూలధనంలో 51 శాతానికి తక్కువ కాకుండా కేంద్ర ప్రభుత్వం లేదా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వాలు లేదా పాక్షికంగా కేంద్ర ప్రభుత్వం మరియు పాక్షికంగా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనములో ఉన్న యెడల అటువంటి కంపెనీ "ప్రభుత్వ కంపెనీగా" పరిగణింపబడును మరియు ఆ ప్రభుత్వ కంపెనీ యొక్క ఆధీనములో ఉన్న సబ్సిడరీ కంపెనీ కూడా ప్రభుత్వ కంపెనీగా పరిగణింపబడును.

**1.3** కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 139 ప్రకారం శాసనబద్ధ తనిఖీదారులు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ చే నియమించబడతారు. కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షను 143 ప్రకారం ప్రభుత్వ కంపెనీల లెక్కల యొక్క తనిఖీని శాసనబద్ధ తనిఖీదారులు నిర్వహిస్తారు.

కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 143 ప్రకారం, పి.ఎస్.యుల లెక్కలపై అనుబంధ తనిఖీని సి.ఎ.జి నిర్వహిస్తారు. శాసనబద్ధ తనిఖీదారులు యొక్క పనితీరును పర్యవేక్షించు

పాత్రను సి.ఏ.జి పోషిస్తారు. వారికి అప్పగించబడిన విధులను శాసనబద్ధ తనిఖీదారులు సరిగ్గా నిర్వర్తించారని నిర్ధారించుటే సి.ఏ.జి తనిఖీ యొక్క ముఖ్య లక్ష్యం. ఈ విధిని క్రింద తెలిపిన అధికారాలను ఉపయోగించుట ద్వారా సి.ఏ.జి నిర్వహిస్తారు:

- కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 143(5) ప్రకారం శాసనబద్ధ తనిఖీదారులకు ఆదేశాలు జారీచేయటం మరియు
- కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 143(6) ప్రకారం శాసనబద్ధ తనిఖీదారు యొక్క నివేదికపైన అనుబంధించుట లేదా వ్యాఖ్యానించుట.

శాసనబద్ధ సంస్థల తనిఖీ, ఆయా సంస్థల యొక్క చట్టాలకు లోబడి జరుగును. మూడు శాసనబద్ధ సంస్థలలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు సి.ఏ.జి ఏకైక తనిఖీదారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ యొక్క తనిఖీని చార్టర్డ్ అకౌంటెంట్లు నిర్వహిస్తారు, ఆ తరువాత సి.ఏ.జి చే అనుబంధ తనిఖీ చేయబడతాయి.

## ప్రభుత్వం మరియు శాసనసభ యొక్క పాత్ర

**1.4** పి.ఎస్.యుల కార్యకలాపాలను రాష్ట్ర ప్రభుత్వం తమ పరిపాలనా విభాగాల ద్వారా నియంత్రించును. ముఖ్య కార్యనిర్వాహక అధికారి మరియు బోర్డు యొక్క నిర్దేశకులు ప్రభుత్వం చేత నియమించబడతారు.

ఈ పి.ఎస్.యులలోని ప్రభుత్వ పెట్టుబడులకు సంబంధించిన లెక్కల తనిఖీ మరియు వాటిని వినియోగించిన తీరును రాష్ట్ర శాసనసభ కూడా పర్యవేక్షించును. కంపెనీల చట్టంలోని సెక్షను 394 ప్రకారం వార్షిక నివేదికలు, వాటితోపాటు శాసనబద్ధ తనిఖీదారుల నివేదికలు మరియు సి.ఏ.జి వ్యాఖ్యానాలను శాసనసభల యందు ప్రవేశపెట్టవలెను. సంబంధిత చట్టాలలో నిర్దేశించినట్లుగా, శాసనబద్ధ సంస్థల విషయంలో ప్రత్యేక తనిఖీ నివేదికలు కూడా శాసనసభ యందు ప్రవేశపెట్టవలెను.

సి.ఏ.జి (విధులు, అధికారాలు మరియు షరతులు) చట్టం 1971 లోని సెక్షను 19ఎ ప్రకారం సి.ఏ.జి తనిఖీ నివేదికలను ప్రభుత్వానికి సమర్పించబడును.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క వాటా

**1.5** పి.ఎస్.యులలో రాష్ట్ర ప్రభుత్వానికి గణనీయమైన ఆర్థిక వాటా ఉన్నది. ఈ వాటా ముఖ్యంగా మూడు విధాలుగా ఉన్నది:

- **మూలధనం మరియు ఋణాలు**: రాష్ట్ర ప్రభుత్వం కాలానుగుణంగా మూలధనం సమకూర్చటమే కాకుండా పి.ఎస్.యులకు ఋణాల రూపములో ఆర్థిక సహకారం అందచేయును.
- **ప్రత్యేక ఆర్థిక సహాయం**: రాష్ట్ర ప్రభుత్వం పి.ఎస్.యులకు గ్రాంట్లు మరియు సబ్సిడీల రూపంలో బడ్జెట్ సహాయాన్ని, అవసరాన్ని బట్టి సమకూర్చును.
- **హామీలు**: పి.ఎస్.యులు ఆర్థిక సంస్థల నుండి పొందిన ఋణాలను వడ్డీతో సహా తిరిగి చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన హామీలు కూడా ఇచ్చును.

## రాష్ట్ర పి.ఎస్.యులలో పెట్టుబడి

1.6 31 మార్చి 2017 నాటికి, 86 పి.ఎస్.యులలో ప్రభుత్వ పెట్టుబడి (మూలధనం మరియు దీర్ఘకాలిక ఋణాలు) ఈ క్రింద వివరించబడనది:

*పట్టిక 1.2: పి.ఎస్.యులలో మొత్తం పెట్టుబడి*

*(₹ కోట్లలో)*

| పి.ఎస్.యుల రకం | ప్రభుత్వ కంపెనీలు | | | శాసనబద్ధ సంస్థలు | | | స్థూల మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| | మూల ధనం | దీర్ఘకాలిక ఋణాలు* | మొత్తం | మూల ధనం | దీర్ఘకాలిక ఋణాలు* | మొత్తం | |
| 60 (57+3) పనిచేయుచున్న పి.ఎస్.యులు | 6,068.50 | 49,229.64 | 55,298.14 | 337.08 | 5,244.43 | 5,581.51 | 60,879.65 |
| విభజన దశలో ఉన్న 4 పనిచేయుచున్న పి.ఎస్.యులు | 36.64 | 169.83 | 206.47 | వర్తించదు | వర్తించదు | వర్తించదు | 206.47 |
| విభజన దశలో ఉన్న 22 పనిచేయని పి.ఎస్.యులు | 74.66 | 184.53 | 259.19 | వర్తించదు | వర్తించదు | వర్తించదు | 259.19 |
| మొత్తము | 6,179.80 | 49,584.00 | 55,763.80 | 337.08 | 5,244.43 | 5,581.51 | 61,345.31 |

*మూలం: పి.ఎస్.యులు ఇచ్చిన సమాచారం*

** దీర్ఘ కాలిక ఋణాలలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజా ఆర్థిక సంస్థలు మరియు వాణిజ్య బ్యాంకులు ఇచ్చిన ఋణాలు కలిసి ఉన్నాయి.*

31 మార్చి 2017 నాటికి, రాష్ట్ర పి.ఎస్.యుల మొత్తము పెట్టుబడిలో, 99.24 శాతం పనిచేయుచున్న పి.ఎస్.యులలోను (రాష్ట్రానికి మాత్రమే చెందిన మరియు విభజన ద్వారా ఏర్పడిన పి.ఎస్.యులు) మరియు మిగిలిన 0.76 శాతం విభజన దశలో ఉన్న పి.ఎస్.యులలోను (4 విభజన చేయవలసిన పి.ఎస్.యులు మరియు 22 పనిచేయని పి.ఎస్.యులు) ఉన్నది. మొత్తం పెట్టుబడిలో 9.89 శాతం మూలధన రూపంలో మరియు 80.25 శాతం దీర్ఘకాలిక ఋణాల రూపంలో ఉన్నది. ఈ పెట్టుబడి 2012-13లో ₹ 11,022.52 కోట్ల నుండి 2016-17లో ₹ 27,266.98 కోట్లకు అనగా 147.38 శాతం వృద్ధి చెందింది, ఈ వివరాలు క్రింది రేఖాచిత్రంలో చూపబడ్డాయి:

**చార్టు 1.1: పి.ఎస్.యులలో (ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే చెందిన) మొత్తం పెట్టుబడులు**



***రంగాల వారిగా పెట్టుబడుల విశ్లేషణ***

1.7 31 మార్చి 2017 నాటికి పనిచేయుచున్న పి.ఎస్.యులలో (శాసన బద్ధ సంస్థలతో కలిపి) రంగాల వారిగా సంగ్రహింపబడిన పెట్టుబడుల వివరణ ఈ క్రింద ఇవ్వబడినది:

*పట్టిక 1.3: 86 పి.ఎస్.యులలో రంగాల వారీగా పెట్టుబడులు*

*(₹ కోట్లలో)*

| రంగం పేరు | ప్రభుత్వ పెట్టుబడులు | | |
|---|---|---|---|
| | 2016-17 | 2015-16 | పెరుగుదల/ తగ్గుదల % |
| విద్యుత్ | 41,736.79 | 30,535.97 | 36.68 |
| తయారీ | 268.92 | 339.72 | (-) 20.84 |
| ఆర్థిక | 4,556.84 | 4,782.54 | (-) 4.72 |
| ఇతరములు | 12.18 | 13.96 | (-) 12.75 |
| సేవలు | 3,408.32 | 5,331.46 | (-) 36.07 |
| మౌలిక సదుపాయాలు | 10,894.61 | 590.67 | 1,744.45 |
| వ్యవసాయ మరియు అనుబంధ | 467.65 | 528.79 | (-) 11.56 |
| మొత్తము | **61,345.31** | **42,123.11** | |

*మూలం: పి.ఎస్.యులు ఇచ్చిన సమాచారం*

ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే చెందిన 32 పి.ఎస్.యులలో 31 మార్చి 2013 మరియు 31 మార్చి 2017 నాటికి రంగాల వారిగా పెట్టుబడులు ఈ క్రింది బార్ చార్ట్ లలో సూచించబడినవి:

**చార్ట్ 1.2 (ఎ): రంగాల వారిగా పెట్టుబడులు**

**(32 ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే చెందిన పి.ఎస్.యులు) - 2012-13**



**చార్ట్ 1.2 (బి): రంగాల వారిగా పెట్టుబడులు**

**(32 ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే చెందిన పి.ఎస్.యులు) -2016-17**




2016-17లో మొత్తం పెట్టుబడులలో, ప్రభుత్వ పెట్టుబడులు మొదట విద్యుత్ రంగంలో తరువాత మౌలిక సదుపాయాల రంగంలో అధికంగా ఉన్నవి (పట్టిక 1.3). అలాగే 2016-17లో రాష్ట్రంలో పనిచేయుచున్న పి.ఎస్.యుల మొత్తం నష్టాలలో, విద్యుత్ రంగంలో వచ్చిన నష్టాలు 99.54 శాతంగా ఉన్నవి. సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ మరియు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ వారు సేకరించిన ఋణాల వలన విద్యుత్ రంగంలోని పెట్టుబడులు (ఋణాలు) 178.31 శాతం వృద్ధి చెందాయి. అదే విధంగా, నూతన మౌలిక సదుపాయాల సంస్థను స్థాపించడం మరియు అప్పటికే ఉన్న సంస్థలు సేకరించిన ఋణాల వలన మౌలిక సదుపాయాల రంగంలో కూడా పెట్టుబడులు వృద్ధి చెందాయి.

**బడ్జెట్ ద్వారా పి.ఎస్.యులకు ఇచ్చిన సహకారము**

1.8 రాష్ట్ర ప్రభుత్వం పి.ఎస్.యులకు వార్షిక బడ్జెట్ ద్వారా అనేక రూపాలలో ఆర్థిక సహాయం చేస్తుంది. 31 మార్చి 2017 నాటికి పనిచేయుచున్న పి.ఎస్.యులు మరియు విభజన దశలో ఉన్న పి.ఎస్.యుల విషయంలో బడ్జెట్ నుండి విడుదల అయిన ఈక్విటీ, ఋణాలు, గ్రాంట్లు/రాయితీలు, రద్దు చేయబడిన ఋణాలు మరియు మాఫీచేయబడిన వడ్డీల యొక్క సంక్షిప్త వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నవి:

*పట్టిక 1.4: బడ్జెట్ ద్వారా పి.ఎస్.యులకు ఇచ్చిన సహకారం యొక్క వివరాలు*

*(₹ కోట్లలో)*

| క్రమ సంఖ్య | వివరాలు | 2016-17 | | 2015-16 | |
|---|---|---|---|---|---|
| | | 60 పనిచేయుచున్న పి.ఎస్.యులు | | 52[10] పనిచేయుచున్న పి.ఎస్.యులు | |
| | | పి.ఎస్.యుల సంఖ్య | మొత్తం (₹) | పి.ఎస్.యుల సంఖ్య | మొత్తం (₹) |
| 1 | బడ్జెట్ నుండి జారీ చేసిన ఈక్విటీ మూలధనం | 10 | 224.84 | 7 | 16.28 |
| 2 | బడ్జెట్ నుండి జారీ చేసిన ఋణాలు | 6 | 423.68 | 3 | 536.94 |
| 3 | బడ్జెట్ నుండి ఇచ్చిన గ్రాంట్లు/సబ్సిడీ | 27 | 11,833.85 | 17 | 6,737.45 |
| 4 | **మొత్తం విడుదల** | **35** | **12,482.37** | **25** | **7,290.67** |
| 5 | మాఫీచేసిన వడ్డీ/ జరిమానా వడ్డీ | 0 | 0.00 | 0 | 0.00 |
| 6 | ఇచ్చిన హామీలు [11] | 2 | 1,200.00 | 0 | 0.00 |
| 7 | ఒప్పుకున్న హామీలు [12] | 9 | 10,645.29 | 6 | 1,342.77 |
| 8 | పై క్రమ సంఖ్య 4లో చూపిన మొత్తం విడుదలలో రాష్ట్రానికి మాత్రమే చెందిన పి.ఎస్.యులకు[13] విడుదల చేసిన మొత్తం | 3 | 3,591.36 | వర్తించదు | 3,596.53 |

*మూలం: పి.ఎస్.యులు ఇచ్చిన సమాచారం*

**చార్ట్1.3: బడ్జెట్ నుండి విడుదల అయిన ఈక్విటీ, ఋణాలు మరియు గ్రాంట్లు/సబ్సీడీలు**
**(32 ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే చెందిన పి.ఎస్.యులు)**




32 పి.ఎస్.యుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వపు బడ్జెట్ సహకారం 2015-16లో ₹ 3,596.53 కోట్ల నుండి 2016-17లో ₹ 3,591.36 కోట్లకు స్వల్పంగా తగ్గినది.

---

10 ఈ మొత్తం 52 పి.ఎస్.యులలో, కేవలం 46 మాత్రమే సమాచారం అందించినవి. ఈ 52 పి.ఎస్.యులలో, ఉన్న ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ ను కేంద్ర పి.ఎస్.యుగా మార్చడం జరిగింది. అందువలన ఈ నివేదికలో దానిని రాష్ట్ర పి.ఎస్.యుగా పరిగణించలేదు

11 సంబంధిత సంవత్సరములో పి.ఎస్.యులకు జారీ చేసిన ప్రభుత్వ హామీలు

12 సంబంధిత సంవత్సరాంతానికి, పి.ఎస్.యుల విషయంలో ప్రభుత్వ హామీల యొక్క ముగింపు విలువ

13 పూర్వపు నివేదికల ప్రకారం ఆంధ్రప్రదేశ్ కి మాత్రమే చెందిన 15 పి.ఎస్.యులనే పట్టికలో సరిపోల్చుటకు తీసుకోవటం జరిగింది. విభజన దశలో ఉన్న సంస్థలు , విభజన వలన ఏర్పడిన సంస్థలు మరియు కొత్త కంపెనీలను వాటి యొక్క పట్టికలో సరిపోల్చుటకు అవసరమైన అయిదు సంవత్సరాల సమాచారం లేనందున వాటిని మినహాయించడం జరిగింది

## ప్రభుత్వముతో సమన్వయము

1.9 రాష్ట్ర పి.ఎస్.యుల రికార్డుల ప్రకారం బకాయి ఉన్న ఈక్విటీ, ఋణములు మరియు హామీలకు చెందిన వివరాలు రాష్ట్ర ఆర్థిక లెక్కలతో తప్పక సరిసమానముగా ఉండవలెను. సమానముగా లేని పక్షాన సంబంధిత పి.ఎస్.యులు మరియు ఆర్థిక శాఖ ఈ వ్యత్యాసాలను సమన్వయపరచాలి. ఈ విషయంలో 31 మార్చి 2017 నాటి స్థితి ఈ క్రింద తెలిపిన ప్రకారంగా ఉన్నది:

*పట్టిక 1.5 (ఎ): ఆర్థిక లెక్కలు మరియు పి.ఎస్.యులకు (రాష్ట్రానికి మాత్రమే చెందినవి) సంబంధించిన రికార్డుల ప్రకారం బకాయి ఉన్న ఈక్విటీ, ఋణాలు మరియు హామీలు*

*(₹ కోట్లలో)*

| బకాయిల వివరాలు | ఆర్థిక లెక్కల ప్రకారం | | కంపెనీల యొక్క రికార్డుల ప్రకారం | వ్యత్యాసం (₹) |
|---|---|---|---|---|
| | మొత్తం (₹) | కంపెనీల సంఖ్య | మొత్తం (₹) | |
| ఈక్విటీ | 117.90 | 20 | 880.81 | (-) 762.91 |
| ఋణాలు | 1.55 | 8 | 909.24 | (-) 907.69 |
| హామీలు | 854.00 | 3 | 631.37 | 222.63 |

*పట్టిక 1.5 (బి): ఆర్థిక లెక్కలు మరియు పి.ఎస్.యులకు (విభజన వలన ఏర్పడినవి) సంబంధించిన రికార్డుల ప్రకారం బకాయి ఉన్న ఈక్విటీ, ఋణాలు మరియు హామీలు*

*(₹ కోట్లలో)*

| బకాయిల వివరాలు | ఆర్థిక లెక్కల ప్రకారం | | కంపెనీల యొక్క రికార్డుల ప్రకారం | వ్యత్యాసం (₹) |
|---|---|---|---|---|
| | మొత్తం (₹) | కంపెనీల సంఖ్య | మొత్తం (₹) | |
| ఈక్విటీ | 5,094.92 | 23 | 3,221.21 | 1,873.71 |
| ఋణాలు | 12,307.23 | 15 | 13,313.11 | (-) 1,005.88 |
| హామీలు | 5,533.45 | 7 | 10,013.92 | (-) 4,480.47 |

*మూలం:- ఆర్థిక లెక్కలు మరియు సంబంధిత పి.ఎస్.యులు ఇచ్చిన వివరాలు*

ఈక్విటీ, ఋణాలు మరియు హామీల విషయంలో రాష్ట్ర పి.ఎస్.యుల యొక్క రికార్డులు మరియు ఆర్థిక లెక్కల మధ్య వ్యత్యాసాలు ఉన్నవని తనిఖీలో గమనించినది. ఈ లెక్కల వ్యత్యాసం 49 పి.ఎస్.యులకు చెందినది (అందులో 24 పి.ఎస్.యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాత్రమే చెందినవి మరియు 25 పి.ఎస్.యులు విభజన వలన ఏర్పడినవి). వీటిలో కొన్ని వ్యత్యాసాల సమన్వయం రెండు దశాబ్దాలుగా నిలిచి ఉన్నది. ఈ విషయమును రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి (అక్టోబరు 2017) తీసుకుని వెళ్ళటం జరిగింది. అయితే, సమాధానాలు రావలసి ఉన్నవి. ఒక నిర్ణీత కాల పరిమితిలో ఈ వ్యత్యాసాలను సమన్వయ పరుచుటకు రాష్ట్ర ప్రభుత్వం మరియు పి.ఎస్.యులు నిర్దిష్టమైన చర్యలు తప్పక తీసుకొనవలెను.

### *గ్యారంటీ ఫీజు*

బ్యాంకులు మరియు ప్రజా ఆర్థిక సంస్థల నుండి ఋణాలను పొందుటకు రాష్ట్ర ప్రభుత్వం, అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించే విధంగా హామీలు ఇస్తుంది. దీని కొరకు ప్రభుత్వం హామీ రుసుమును వసూలు చేస్తుంది, ఈ రుసుమును రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించును మరియు ఋణ గ్రహీతలను బట్టి ఈ రుసుము 0.25 శాతం నుండి ఒక శాతం వరకు

మారుతూ ఉంటుంది. విభజన దశలో ఉన్న పి.ఎస్.యులతో కలిపి మొత్తం తొమ్మిది పి.ఎస్.యుల విషయంలో ఈ హామీల నిబద్ధత 2015-16లో ₹ 1,342.77 కోట్ల నుండి 2016-17 నాటికి ₹ 10,645.29 కోట్లకు పెరిగింది. ఈ సంవత్సరంలో మూడు పి.ఎస్.యులు[14] గ్యారంటీ కమీషన్/ ఫీజు చెల్లించలేదు మరియు పోగైన గ్యారంటీ కమీషన్/ ఫీజు బకాయిలు ₹ 2.68 కోట్లుగా (31 మార్చి 2017 నాటికి) ఉన్నవి.

## లెక్కల సమయపాలన

**1.10** కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 96(1) ప్రకారం, సంబంధిత ఆర్థిక సంవత్సరం ముగిసిన ఆరు నెలల లోపు అనగా సెప్టెంబరు చివరి నాటికి కంపెనీలకు చెందిన లెక్కలు ఖరారు చేయవలెను. ఖరారు చేయని యెడల కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 99 మరియు సెక్షన్ 137(3) లోని అపరాధిత అంశము వర్తిస్తుంది. అదే విధముగా, శాసనబద్ధ సంస్థలకు చెందిన లెక్కలను ఖరారు చేయుట, తనిఖీ చేయుట మరియు శాసనసభకు సమర్పించుట, ఆయా సంస్థలకు సంబంధించిన చట్టాలలోని అంశాల ప్రకారం జరుగుచున్నది.

30 సెప్టెంబరు 2017 నాటికి పనిచేయుచున్న పి.ఎస్.యులకు చెందిన లెక్కల ఖరారుకు సంబంధించిన పురోగతి వివరాలను పట్టిక 1.6 తెలుపుచున్నది:

**పట్టిక 1.6:** *పనిచేయుచున్న పి.ఎస్.యులకు చెందిన లెక్కల ఖరారు తెలియజేయు స్థితి*

| క్రమ సంఖ్య | వివరాలు | 2016-17 | 2015-16 |
|---|---|---|---|
| 1 | పనిచేయుచున్న పి.ఎస్.యుల సంఖ్య * | 64 | 57 |
| 2 | ఈ సంవత్సరంలో[15] పూర్తి కాబడ్డ లెక్కల సంఖ్య | 59 | 29 |
| 3 | బకాయిపడ్డ లెక్కల సంఖ్య | 127 | 122 |
| 4 | పి.ఎస్.యుల సరాసరి బకాయి (క్ర.సం.3/క్ర.సం.1) | 1.98 | 2.14 |
| 5 | లెక్కలు బకాయి ఉన్న పని చేయుచున్న పి.ఎస్.యుల సంఖ్య | 51 | 49 |
| 6 | బకాయిల మోతాదు | 1 నుండి 12 సంవత్సరాలు | 1 నుండి 14 సంవత్సరాలు |

*మూలం: మహాగణకుల కార్యాలయము (ఆడిట్) ఆంధ్రప్రదేశ్ లచే సంకలనం చేయబడినవి*

** పనిచేయుచున్న పి.ఎస్.యులలో రాష్ట్రానికి మాత్రమే చెందిన పి.ఎస్.యులు, విభజన వలన ఏర్పడిన పి.ఎస్.యులు మరియు విభజన దశలో ఉన్న పి.ఎస్.యులు ఉన్నవి.*

30 సెప్టెంబరు 2017 నాటికి ఈ క్రింది విధముగా గమనించడమైనది:

- రాష్ట్రానికి మాత్రమే సంబంధించిన 22 పి.ఎస్.యుల (38 లెక్కలు) యొక్క లెక్కలు బకాయిలలో ఉన్నవి, ఈ బకాయిల పరిధి ఒకటి నుంచి ఐదు సంవత్సరాలుగా ఉన్నది. విభజన వలన ఏర్పడిన 25 పి.ఎస్.యుల (74 లెక్కలు) యొక్క లెక్కలు బకాయిలలో ఉన్నవి. ఈ బకాయిల పరిధి ఒకటి నుంచి పన్నెండు సంవత్సరాలుగా ఉన్నది. విభజన దశలో ఉన్న నాలుగు పి.ఎస్.యుల విషయంలో, 15 లెక్కలు బకాయిలలో ఉన్నవి. ఈ బకాయిల పరిధి ఒకటి నుంచి తొమ్మిది సంవత్సరాలుగా ఉన్నది.

---

[14] నూతన మరియు పునరుద్ధరణీయ ఇంధన అభివృద్ధి సంస్థ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (₹ 3 లక్షలు), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ (₹ 56.86 లక్షలు) మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ (₹ 208 లక్షలు)

[15] అక్టోబరు 2016 నుండి సెప్టెంబరు 2017 కాలంలో అందిన లెక్కలు

- విభజన వలన ఏర్పడిన పి.ఎస్.యులకు సంబంధించి, ఈ వార్షిక సంవత్సరంలో 26 లెక్కలు అందినప్పటికీ, రెండు పి.ఎస్.యులు తప్ప మిగతా 23 పి.ఎస్.యులు (శాసనబద్ధ సంస్థలు మినహాయించి) యొక్క లెక్కలు బకాయిలో ఉన్నవి. ఈ 25 పి.ఎస్.యులలో 2 పి.ఎస్.యులు తమ మొదటి లెక్కలను సమర్పించలేదు ***(అనుబంధం 1.1(సి).***

ఇక్కడ గమనించవలసినది ఏమనగా, విజయవాడ అర్బన్ ట్రాన్స్ పోర్ట్ కంపెనీ లిమిటెడ్, రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ మహిళ సాధికార సంస్థ (రాష్ట్రానికి మాత్రమే చెందిన), ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (విభజన దశలో ఉన్నది) మరియు ఆంధ్రప్రదేశ్ ఏవియేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (విభజన వలన ఏర్పడిన) అను సంస్థలు ఏర్పడి చాలా కాలము అయినప్పటికి (2005-06 నుండి 2013-14) తమ మొదటి సంవత్సరపు లెక్కలను ఇంకనూ సమర్పించలేదు.

ఈ పి.ఎస్.యుల కార్యకలాపాలను పర్యవేక్షించుట మరియు నిర్ణీత కాల వ్యవధిలో పి.ఎస్.యుల లెక్కలు ఖరారు చేసి మరియు వాటిని సంబంధిత పి.ఎస్.యుల బోర్డుల చేత ఆమోదింప పడేటట్లు చూడటం అనేది పబ్లిక్ ఎంటర్ ప్రైసెస్ శాఖ మరియు పరిపాలనా శాఖల బాధ్యత. ఈ స్థితిని ఎప్పటికప్పుడు సంబంధిత ప్రభుత్వ శాఖలకు తెలియజేసినప్పటికి, లెక్కల బకాయిలు ఇంకనూ కొనసాగుతూనే ఉన్నవి.

1.11 లెక్కలు ఖరారు చేయని 22 పి.ఎస్.యులలో (ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే చెందినవి) రాష్ట్ర ప్రభుత్వం ₹ 4,571.10 కోట్లను ఈక్విటి, ఋణాలు మరియు గ్రాంట్ల రూపములో పెట్టుబడి పెట్టడం జరిగింది. ఈ వివరాలు ***అనుబంధం 1.1 (ఎ)***లో చూపబడినవి.

లెక్కలు ఖరారు చేయని 25 పి.ఎస్.యులలో (విభజన వలన ఏర్పడిన) రాష్ట్ర ప్రభుత్వం ₹ 2,518.56 కోట్లను ఈక్విటి, ఋణాలు మరియు గ్రాంట్ల రూపములో పెట్టుబడి పెట్టడం జరిగింది. ఈ వివరాలు ***అనుబంధం 1.1 (సి)*** లో చూపబడినవి.

లెక్కలు ఖరారు చేయని సంవత్సరాలకుగాను, విభజన దశలో ఉన్న 3 పి.ఎస్.యులలో రాష్ట్ర ప్రభుత్వం ₹17.64 కోట్లను గ్రాంట్ల రూపములో పెట్టుబడి పెట్టడం జరిగింది. ఈ వివరాలు ***అనుబంధం 1.1 (బి)*** లో చూపబడినవి.

లెక్కలు ఖరారు కాకపోవడం మరియు ఆ లెక్కలను తనిఖీ చేయకపోవడం కారణంగా ప్రభుత్వ పెట్టుబడులు మరియు సంబంధిత ఖర్చులను ఖచ్చితంగా లెక్కలలోనికి తీసుకోబడినవా లేదా మరియు ఏ ఉద్దేశమునకై పెట్టుబడులు పెట్టబడినవో అవి నెరవేరినవా లేదా అనేది అంచనా వేయలేము. దీని వలన పి.ఎస్.యులలోని ప్రభుత్వ పెట్టుబడి రాష్ట్ర శాసన సభ నియంత్రణ పరిధిలోనికి రావడం లేదు.

## శాసనబద్ధ సంస్థలపై ప్రత్యేక తనిఖీ నివేదికల సమర్పణ

1.12 శాసనబద్ధ సంస్థల లెక్కల మీద సి.ఏ.జి జారీచేసిన ప్రత్యేక తనిఖీ నివేదికలు (ఎస్.ఎ.ఆర్ లు) శాసనసభలో ప్రవేశపెట్టవలెను. అయితే ఆంధ్రప్రదే రాష్ట్ర ఆర్థిక సంస్థకు సంబంధించిన రెండు ప్రత్యేక తనిఖీ నివేదికలను ఇంకనూ శాసనసభల యందు ప్రవేశపెట్టలేదు. శాసన బధ సంస్థల లెక్కల మీద సి.ఏ.జి జారీ చేసిన (30సెప్టెంబరు 2017) మరియు శాసనసభల యందు ప్రవేశపెట్టబడిన ఎస్.ఎ.ఆర్ల స్థితి పట్టిక 1.7లో విశదీకరించడినది.

*పట్టిక 1.7: రాష్ట్ర శాసనసభలో ప్రవేశ పెట్టబడిన ప్రత్యేక తనిఖీ నివేదికల స్థితి*

| క్రమ సంఖ్య | శాసన బద్ధ సంస్థల పేరు | ప్రత్యేక తనిఖీ నివేదిక శాసన సభలో ప్రవేశ పెట్టబడిన సంవత్సర వివరాలు | శాసనసభలో ప్రవేశపెట్టబడని ప్రత్యేక తనిఖీ నివేదిక సంవత్సరం వివరాలు | |
|---|---|---|---|---|
| | | | ప్రత్యేక తనిఖీ నివేదిక సంవత్సరం | ప్రభుత్వానికి ఇచ్చిన తేది/ ప్రస్తుత స్థితి |
| 1 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ | 2014-15 | 2015-16 | 14-02-2017 |
| | | | 2016-17 | 09-11-2017 |
| 2 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ | 2014-15 (1 జూన్ 2014) | లెక్కలు బకాయిలలో ఉన్నవి | వర్తించదు |
| 3 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ | 2012-13 | 2013-14 (1 జూన్ 2014) | 18-12-2017 |
| | | | లెక్కలు బకాయిలలో ఉన్నవి | వర్తించదు |

*మూలం: పి.ఎస్.యులు అందించిన సమాచారం*

### లెక్కలను ఖరారు చేయక పోవటం వలన కలిగిన ప్రభావము

**1.13** పైన పేర్కొనిన విధంగా ***(పేరాగ్రాఫ్ 1.10 నుండి 1.11 వరకు)*** లెక్కల ఖరారులో ఏర్పడిన జాప్యం వలన మోసాలకు మరియు ప్రజా ధనము దుర్వినియోగానికి కూడా అవకాశం ఉన్నది. ఈ జాప్యం అనునది సంబంధిత చట్టాల యొక్క నిబంధనలను ఉల్లంఘించడమే. లెక్కల ఖరారులో ఏర్పడిన జాప్యం కారణంగా 2016-17 సంవత్సరంలో పి.ఎస్.యుల నుండి రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తికి (జి.ఎస్.డి.పి) అందిన సహకారాన్ని నిర్ధారించుట సాధ్యపడలేదు. రాష్ట్ర ఖజానాకు వాటి వలన చేకూరిన సహకారం కూడా రాష్ట్ర శాసనసభకు నివేదించబడలేదు.

అందువలన సిఫారసు చేయబడినది ఏమనగా, ప్రభుత్వం:

- ఈ లెక్కల బకాయిలను పరిష్కరించుటకు ఒక విభాగం ఏర్పాటు చేసి మరియు ప్రతి పి.ఎస్.యు కోసం నిర్దేశించిన లక్ష్యాలను ఈ విభాగం చేత పర్యవేక్షించాలి;
- ఎక్కడైతే సిబ్బంది కొరత మరియు నైపుణ్యత కొరత వుందో, అక్కడ లెక్కలను తయారు చేయడానికి సంబంధించిన పనిని ఔట్ సోర్సింగ్ చేయుటకు యోచించాలి.

### కడపటిగా ఖరారు చేసిన లెక్కల ప్రకారంగా పి.ఎస్.యుల పనితీరు

**1.14** (ఎ) 2012-13 నుండి 2016-17 సంవత్సరాలకుగాను పనిచేయుచున్న పి.ఎస్.యులు (రాష్ట్రానికి మాత్రమే చెందిన 32 పి.ఎస్.యులు) ఆర్జించిన/ చవిచూసిన మొత్తం లాభాలు/నష్టాల యొక్క వివరాలు క్రింద రేఖా చిత్రము యందు ఇవ్వబడినవి. గత సంవత్సరంతో పోల్చితే, పి.ఎస్.యులు చవిచూసిన నికర నష్టం 39.93 శాతం తగ్గినది:

*చార్ట్ 1.4: పనిచేయుచున్న పి.ఎస్.యుల లాభము/ నష్టము (అనుబంధం 1.2 (ఎ))*




కడపటిగా ఖరారు చేసిన లెక్కల ప్రకారం రాష్ట్రానికి మాత్రమే చెందిన 32 పనిచేయు పి.ఎస్.యులు ₹ 2,353.91 కోట్ల సమిష్టి నష్టాలను చవిచూసాయి. అయితే విభజన వలన ఏర్పడిన 25 పనిచేయు పి.ఎస్.యులు ₹ 418.85 కోట్ల సమిష్టి లాభాలను ఆర్జించాయి మరియు 3 శాసనబద్ధ సంస్థలు ₹ 978.37 కోట్ల సమిష్టి నష్టాలను చవిచూసాయి. ఇంకనూ విభజన దశలో ఉన్న 4 పి.ఎస్.యులు ₹ 12.34 కోట్ల సమిష్టి నష్టాలను చవిచూసాయి. 3 సంస్థలు[16] తమ లెక్కలను లాభ నష్టాలులేని పద్దతిలో తయారు చేసాయి మరియు ఈ సంస్థలు తమ వ్యయాన్ని గ్రాంట్లు/ సహాయం/ కమీషన్ల ద్వారా సమాకూర్చుకున్నాయి. ఒక సంస్థ[17] తన కార్యకలాపాలను ఇంకనూ ప్రారంభించలేదు.

అక్టోబరు 2016 నుండి సెప్టెంబరు 2017 మధ్య కాలంలో రాష్ట్రంలోని మొత్తం 64 పనిచేయుచున్న పి.ఎస్.యులలో 37 పి.ఎస్.యులు[18] తమ లెక్కలను ఖరారు చేసాయి. లెక్కలు ఖరారు చేసిన 15 పనిచేయుచున్న పి.ఎస్.యులు ₹ 1,164.23 కోట్ల లాభాలను ఆర్జించాయి మరియు 20 పి.ఎస్.యులు ₹ 3,240.49 కోట్ల నష్టాలను చవిచూసాయి.

ఆర్జించిన లాభాలలో అధిక భాగం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ లిమిటెడ్ (₹ 609.17 కోట్లు), ఆంధ్రప్రదేశ్ ఖనిజ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (₹ 307.40 కోట్లు) మరియు ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (₹ 85.45 కోట్లు) సంస్థలు చేకూర్చినవి.

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (₹ 1,890.09 కోట్లు), ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్ (₹ 844.33 కోట్లు) మరియు ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (₹ 441.31 కోట్లు) సంస్థలు భారీ నష్టాలను

---

16 ఆంధ్రప్రదేశ్ మాంస అభివృద్ధి సంస్థ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్ మరియు ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ సంస్థ లిమిటెడ్

17 భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ సంస్థ లిమిటెడ్

18 ఈ 37 పి.ఎస్.యులలో 20 పి.ఎస్.యులు ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే చెందినవి, 14 పి.ఎస్.యులు విభజన వలన ఏర్పడినవి, విభజన వలన ఏర్పడిన ఒక శాసనబద్ధ సంస్థ మరియు విభజన దశలోరెండు పి.ఎస్.యులు ఉన్నవి

చవిచూసాయి (**అనుబంధం 1.2 (ఎ) నుండి (సి)**). ఈ నష్టాలకు ముఖ్య కారణాలు, ఆర్జించిన ఆదాయం కంటే అధికంగా విద్యుత్ కొనుగోలుపై చేసిన వ్యయం మరియు అధిక నిర్వహణ వ్యయం.

కడపటిగా ఖరారు చేసిన లెక్కల ప్రకారం విభజన దశలో ఉన్న నాలుగు పి.ఎస్.యులు ₹ 12.34 కోట్ల సమిష్టి నష్టాలను చవిచూసాయి.

ఐదు[19] పి.ఎస్.యులు ₹ 19.72 కోట్ల డివిడెండ్ ను ప్రకటించాయి. అయితే, మూడు పి.ఎస్.యులు[20] ప్రకటించిన ₹ 7.62 కోట్ల డివిడెండ్ ను చెల్లించలేదు.

**నష్టాల కారణంగా మూలధన హరింపు**

**1.14 (బి)** 30 సెప్టెంబరు 2017 నాటికి ఖరారు చేయబడిన లెక్కల ప్రకారం, రాష్ట్ర పి.ఎస్.యుల యొక్క చెల్లించిన మూలధనం మరియు పేరుకుపోయిన నష్టాలు క్రమముగా ₹ 6,096.76 కోట్లు మరియు ₹ 24,044.63 కోట్లు ఉన్నవి. ఈ వివరాలు ***అనుబంధాలు 1.2 (ఎ), 1.2 (బి) మరియు 1.2 (సి)*** లలో వివరించబడినవి. పెట్టుబడి మరియు పేరుకోపోయిన నష్టాల వివరాలను పరిశీలించగా, మొత్తం 64 పి.ఎస్.యులలో[21] తొమ్మిది పి.ఎస్.యులకు సంబంధించిన 'నెట్ వర్త్' హరింపబడినదని వెల్లడైనది. ఈ తొమ్మిది పి.ఎస్.యుల యొక్క చెల్లించిన మూలధనం మరియు పేరుకుపోయిన నష్టాలు క్రమముగా ₹ 626.17 కోట్లు మరియు ₹25,367.89 కోట్లుగా ఉన్నవి.

ఈ తొమ్మిది పి.ఎస్.యులలో ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్ ((-) ₹ 7,872.40 కోట్లు) మరియు సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ ((-) ₹ 5,359.89 కోట్లు) సంస్థలలో ప్రధానంగా 'నెట్ వర్త్' హరించబడినది. ఈ పి.ఎస్.యులలో ₹ 358.97 కోట్లు చెల్లించిన మూలధనం ఉండగా ₹ 21,357.97 కోట్లు పేరుకుపోయిన నష్టాలు ఉన్నవి ***(అనుబంధాము 1.2 (ఎ) మరియు 1.2 (సి))***.

ఈ విధంగా ఈ పి.ఎస్.యులలో అధికంగా పేరుకుపోయిన నష్టాలు ప్రజాధనాన్ని హరించటం అనేది తీవ్ర ఆందోళన చెందాల్సిన విషయం.

---

[19] ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (₹ 0.10 కోట్లు), ఆంధ్రప్రదేశ్ ఖనిజ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (₹ 1.58 కోట్లు), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ (₹ 5.65 కోట్లు), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (₹ 0.39 కోట్లు) మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ (₹ 12.00 కోట్లు)

[20] ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ (₹ 5.65 కోట్లు), ఆంధ్రప్రదేశ్ ఖనిజ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (₹ 1.58 కోట్లు) మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (₹ 0.39 కోట్లు)

[21] మొత్తం 64 పి.ఎస్.యులలో 12 పి.ఎస్.యులు తమ మొదటి లెక్కలను సమర్పించలేదు

1.15 పి.ఎస్.యుల యొక్క మరికొన్ని కీలక పారామితులు క్రింద ఇవ్వబడినవి:

*పట్టిక 1.8: పనిచేయుచున్న పి.ఎస్.యులకు మరియు విభజన దశలో ఉన్న పి.ఎస్.యులకు చెందిన కీలక పారామితులు*

*(₹ కోట్లలో)*

| వివరాలు | 2016-17 | | | 2015-16 | | |
|---|---|---|---|---|---|---|
| | పనిచేయుచున్న పి.ఎస్.యులు | | విభజన దశలో ఉన్న పి.ఎస్.యులు | పనిచేయుచున్న పి.ఎస్.యులు | | విభజన దశలో ఉన్న పి.ఎస్.యులు |
| | రాష్ట్రానికి మాత్రమే చెందిన | విభజన వలన ఏర్పడినవి | | రాష్ట్రానికి మాత్రమే చెందిన | విభజన వలన ఏర్పడినవి | |
| ఈక్విటీ పై రాబడి *(శాతం)* | (-) 152.47 | (-) 7.45 | (-) 37.31 | (-) 50.80 | (-) 3.76 | (-) 29.01 |
| మూలధనం పై రాబడి *(శాతం)*[22] | 0.17 | 7.07 | 11.03 | (-) 14.41 | 13.07 | 3.94 |
| ఋణము | 22,184.25 | 48,676.89 | 0.10 | 20,216.30 | 32,631.20 | 56.05 |
| టర్నోవరు [23] | 25,358.42 | 36,590.20 | 23.88 | 20,654.87 | 34,281.19 | 47.60 |
| ఋణము/ టర్నోవరు నిష్పత్తి | 0.87 | 1.33 | 0.004 | 0.98 | 0.96 | 1.18 |
| వడ్డీ చెల్లింపులు^ | 2,388.83 | 4,702.30 | 16.00 | 2,116.99 | 6,209.80 | 6.90 |

*మూలం: కడపటిగా ఖరారు కాబడిన పి.ఎస్.యుల లెక్కల ప్రకారం*

*^సెప్టెంబరు 2017 వరకు లెక్కలు ఖరారు చేసిన పి.ఎస్.యులకు సంబంధించినది*

పైన పేర్కొన్న పారామితులు పి.ఎస్.యుల యొక్క ఆర్థిక స్థితిలో ఒక మిశ్రమ ధోరణి చూపించాయి. రాష్ట్రానికి మాత్రమే చెందిన పనిచేయుచున్న పి.ఎస్.యులకు సంబంధించి వినియోగించిన మూలధనం పై రాబడి 2015-16లో (-) 14.41 *శాతంగా* ఉండి 2016-17లో 0.17 *శాతానికి* పెరిగినది. దీనికి ముఖ్య కారణం, విద్యుత్ రంగ కంపెనీలైన సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ మరియు ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ యొక్క మూలధనంపై రాబడిలో పెరుగుదల. రాష్ట్రానికి మాత్రమే చెందిన 32 పి.ఎస్.యుల విషయంలో, 2015-16 నాటికి 0.98 ఉన్న బకాయిల-టర్నోవరు నిష్పత్తి 2016-17లో 0.87కి స్వల్పంగా తగ్గినది.

## లెక్కల తనిఖీ

### *తనిఖీ యొక్క స్థితి*

1.16 2016-17 సంవత్సరంలో రాష్ట్రానికి మాత్రమే చెందిన 32 పనిచేయుచున్న పి.ఎస్.యులలో, 20 పి.ఎస్.యులు వాటి యొక్క 29 తనిఖీ చేయబడిన లెక్కలను పి.ఏ.జికి సమర్పించాయి. ఇందులో 21 లెక్కలు అనుబంధ తనిఖీ[24] కొరకు ఎంపికచేయబడ్డాయి.

---

22 మూలధనము అనగా వాటాదారుల నిధి + దీర్ఘ కాలిక ఋణాలు. మూలధనముపై రాబడి అనగా వడ్డీ చెల్లించుటకు ముందు లాభం/నష్టం

23 30 సెప్టెంబరు 2017 నాటికి కడపటిగా ఖరారు చేయబడిన లెక్కల ప్రకారం, పనిచేయుచున్న పి.ఎస్.యుల యొక్క టర్నోవరు

24 8 లెక్కలకు నాన్-రివ్యూ సర్టిఫికెట్లు ఇవ్వబడినవి (ఈ లెక్కలు 5 పి.ఎస్.యులకు సంబంధించినవి, అవి అమరావతి మెట్రో రైల్ సంస్థ లిమిటెడ్ (2016-17), ఆంధ్రప్రదేశ్ హెవీ మెషినరీ అండ్ ఇంజనీరింగ్ లిమిటెడ్ (2016-17), ఒంగోలు ఐరన్ ఓర్ మైనింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ (2013-14 & 2014-15), వైజాగ్ అపారెల్ పార్క్ ఫర్ ఎక్స్ పోర్ట్ (2013-14, 2014-15 & 2015-16) మరియు విశాఖపట్నం అర్బన్ ట్రాన్స్ పోర్ట్ కంపెనీ లిమిటెడ్ (2016-17) )

విభజన వలన ఏర్పడిన 28 పి.ఎస్.యులలో, 15 పి.ఎస్.యులు వాటి యొక్క 28 తనిఖీ చేయబడిన లెక్కలను సమర్పించాయి. ఇందులో 25 లెక్కలు అనుబంధ తనిఖీ కొరకు ఎంపికచేయబడ్డాయి.

2016-17 సంవత్సరంలో విభజన దశలో ఉన్న నాలుగు పి.ఎస్.యులలో రెండు పి.ఎస్.యులు[25] వాటి యొక్క తనిఖీ చేయబడిన లెక్కలను పి.ఏ.జికి సమర్పించాయి మరియు ఆ లెక్కలు అనుబంధ తనిఖీకి ఎంపిక చేయబడ్డాయి.

***శాసనబద్ధ తనిఖీదారులచే చేయబడ్డ తనిఖీ యొక్క ఫలితాలు***

ఈ సంవత్సరంలో శాసనబద్ధ తనిఖీదారులు ఈ క్రింది విధంగా తమ సర్టిఫికేట్లను జారీ చేసారు:

- 2 లెక్కలకు అన్ క్వాలిఫైడ్ సర్టిఫికేట్లు;
- 15[26] పి.ఎస్.యులకి చెందిన 23 లెక్కలకు క్వాలిఫైడ్ సర్టిఫికేట్లు; మరియు
- విభజన వలన ఏర్పడిన ఒక[27] పి.ఎస్.యు విషయంలో డిస్ క్లైమర్ సర్టిఫికేట్ (అనగా తనిఖీదారులు లెక్కల మీద ఒక అభిప్రాయము వ్యక్తపరచ లేకపోవుట).

***సి.ఏ.జి తనిఖీ ఫలితాలు***

సి.ఏ.జిచేత నియమించబడిన శాసనబద్ధ తనిఖీదారుల యొక్క తనిఖీ నివేదికలు మరియు సి.ఏ.జి యొక్క అనుబంధ తనిఖీ నివేదికలు, లెక్కల నాణ్యతను మరియు నిర్వహణను మెరుగుపరచవలసిన ఆవశ్యకతను తెలియచేయుచున్నవి. రెండు[28] పి.ఎస్.యులు అనుబంధ తనిఖీని అనుసరించి వాటి లెక్కలను సవరించుకోవడం జరిగింది. సి.ఏ.జి మరియు శాసనబద్ధ తనిఖీదార్ల వ్యాఖ్యల ప్రభావం యొక్క వివరాలు ఈ క్రింద ఇవ్వబడినవి:

---

[25] ఆంధ్రప్రదేశ్ రాజీవ్ స్వగృహ సంస్థ లిమిటెడ్ & ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలన చిత్ర, టి.వి మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ లిమిటెడ్

[26] ఆంధ్రప్రదేశ్ గ్యాస్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ప్రై) లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అభివృద్ధి సంస్థ లిమిటెడ్, ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్, సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ రాజీవ్ స్వగృహ సంస్థ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలన చిత్ర, టి.వి మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ ఆర్థిక సంస్థ, ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ లిమిటెడ్, ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్

[27] ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ లిమిటెడ్

[28] ఆంధ్రప్రదేశ్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్స్ అండ్ సర్వీసెస్ మరియు ఓవర్ సీస్ మ్యాన్ పవర్ కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్

*పట్టిక 1.9: పనిచేయుచున్న పి.ఎస్.యుల మీద తనిఖీ వ్యాఖ్యల ప్రభావము*

*(₹ కోట్లలో)*

| క్రమ సంఖ్య | వివరాలు | 2016-17 | |
|---|---|---|---|
| | | లెక్కల సంఖ్య | మొత్తం (₹) |
| 1 | లాభంలో తగ్గుదల | 15 | 385.93 |
| 2 | నష్టంలో పెరుగుదల | 9 | 3,551.68 |
| 3 | ప్రాముఖ్యము గల వాస్తవిక విషయాలను వెల్లడి చేయక పోవటం | 12 | 2,017.77 |
| 4 | వర్గీకరణలో లోపాలు | 1[29] | 5,257.02 |

*మూలం: సి.ఏ.జి మరియు శాసనబద్ధ తనిఖీదారులచే జారీ చేయబడిన వ్యాఖ్యానాల ప్రకారం*

## పనిచేయని పి.ఎస్.యుల మూసివేత

1.17 31 మార్చి 2017 నాటికి 22 పనిచేయని పి.ఎస్.యులు ఉన్నవి. పనిచేయని పి.ఎస్.యుల మూసివేత దశలు ఈ క్రింద ఇవ్వబడినవి:

*పట్టిక 1.10: పనిచేయని పి.ఎస్.యుల మూసివేత*

| క్రమ సంఖ్య | వివరాలు | కంపెనీలు | శాసనబద్ధ సంస్థలు | మొత్తం |
|---|---|---|---|---|
| 1 | పనిచేయని పి.ఎస్.యుల మొత్తం సంఖ్య | 22 | 0 | 22 |
| 2 | క్రమ సంఖ్య 1 లోని వివిధ అంశాలు | | | |
| (ఎ) | కోర్టు ద్వారా రద్దు చేయుట (లిక్విడేటరు నియామకం) | 10 | 0 | 10 |
| (బి) | స్వచ్ఛందంగా మూసివేతకు అభ్యర్థించినవి (లిక్విడేటరు నియామకం) | లభ్యంకాలేదు | | |
| (సి) | మూసివేత అనగా మూసివేతకు చెందిన ఆదేశములు/సూచనలు జారీ చేసినను లిక్విడేషన్ ప్రక్రియ ప్రారంభం కానివి | లభ్యంకాలేదు | | |

*మూలం: అధికారిక లిక్విడేటరుచే ఇవ్వబడిన సమాచారం*

ఈ మొత్తం పనిచేయని పి.ఎస్.యులలో 10 పి.ఎస్.యులు, దశాబ్దాల కాలం నుండి లిక్విడేషన్ ప్రక్రియలోనే ఉన్నవి. 11 నుంచి 27 సంవత్సరాల క్రితమే ఈ కంపెనీలకు అధికారిక లిక్విడేటర్ నియమించబడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖ నుండి వాటి యొక్క స్థితిని విచారించడమైనది (మే 2017 మరియు ఆగష్టు 2017). సమాధానం ఇంకనూ రావలసివున్నది (డిసెంబరు 2017). కంపెనీల చట్టం క్రింద స్వచ్ఛందంగా మూసివేసే ప్రక్రియ వేగవంతమైనది, కావున ఈ విధానమును త్వరితగతంగా పాటించవలసిన/ అమలుపరచవలసిన అవసరం ఉన్నది. మిగిలిన పనిచేయని పి.ఎస్.యుల విషయంలో వాటిని కొనసాగించుట లేదా వేరే ఇతర నిర్ణయంగానీ తీసుకొనని సందర్భములో, ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని వాటిని మూసివేయుటను పరిగణించవచ్చును.

[29] సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ కు సంబంధించినది

## తనిఖీపై ప్రభుత్వం యొక్క ప్రతిస్పందన

**1.18** 31 మార్చి 2017 సంవత్సరానికి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా నివేదిక కొరకు ఒక పర్ఫార్మెన్స్ తనిఖీ మరియు 4 కాంప్లియన్స్ తనిఖీ పేరాగ్రాఫ్‌లను, తత్సంబంధమైన శాఖలకు చెందిన ప్రత్యేక అదనపు ముఖ్య కార్యదర్శులకు/ప్రధాన కార్యదర్శులకు జారీ చేస్తూ వాటి యొక్క జవాబులను 6 వారాలలోపుగా ఇవ్వవలసినదిగా కోరడమైనది. ఒక పర్ఫార్మెన్స్ తనిఖీ మరియు నాలుగు కాంప్లియన్స్ తనిఖీ పేరాగ్రాఫ్లకు సమాధానాలు రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చినవి (నవంబరు 2017).

## తనిఖీ నివేదికలపై తదుపరి చర్య

**రావలసిన జవాబులు**

1.19 తనిఖీ ప్రక్రియ భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (సి.ఏ.జి) యొక్క తనిఖీ నివేదికతో ముగుస్తుంది. అందువలన కార్యనిర్వాహక వర్గం నుండి సముచిత మరియు సకాల ప్రతిస్పందనను పొందడం చాలా అవసరం. పూర్వపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వపు ఆర్థిక శాఖ, అన్ని పరిపాలనా విభాగాలకు ఆదేశాలు జారీ చేస్తూ (జూన్ 2004) తనిఖీ నివేదికలో చేర్చిన పేరాగ్రాఫ్ లు/రివ్యూలపై వాటిని శాసనసభకి నివేదించిన 3 నెలలలోపు ప్రభుత్వరంగ సంస్థల కమిటీ (కోపు) వారి నుంచి నోటీసు కొరకుగాని పిలుపు కొరకుగాని వేచిచూడక, తీసుకున్న లేదా తీసుకోబోవు దిద్దుబాటు/నివారణ చర్యలను సూచిస్తూ వివరణాత్మక జవాబులను నివేదించమని తెలిపినది.

*పట్టిక 1.11: వివరణాత్మక సమాధానాలు అందలేదు (30 సెప్టెంబరు 2017 నాటికి)*

| తనిఖీ నివేదిక సంవత్సరం (వాణిజ్య/ పి.ఎస్.యు లు) | రాష్ట్ర శాసన సభ యందు తనిఖీ నివేదికను సమర్పించిన తేది | తనిఖీ నివేదిక యందు మొత్తం పర్ఫార్మెన్స్ తనిఖీలు మరియు పేరాగ్రాఫ్ లు | | వివరణాత్మక సమాధానాలు అందని పర్ఫార్మెన్స్ తనిఖీల/ పేరాగ్రాఫ్ల సంఖ్య | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | రాష్ట్రానికి మాత్రమే చెందినవి | | రెండు రాష్ట్రాలకు చెందినవి (ఏపి & టిఎస్) | |
| | | పర్ఫార్మెన్స్ తనిఖీలు | పేరాగ్రాఫ్ లు | పర్ఫార్మెన్స్ తనిఖీలు | పేరాగ్రాఫ్ లు | పర్ఫార్మెన్స్ తనిఖీలు | పేరాగ్రాఫ్ లు |
| 2011-12 వరకు | | 77 | 385 | 0 | 1 | 18 | 60 |
| 2012-13 | 06/09/2014 | 2 | 9 | 0 | 1 | 2 | 2 |
| 2013-14 | 26/03/2015 | 2 | 5 | 0 | 0 | 1 | 2 |
| 2014-15 | 30/03/2016 | 1 | 4 | 1 | 3 | 0 | 0 |
| 2015-16 | 31/03/2017 | 1 | 6 | 1 | 6 | 0 | 0 |
| మొత్తం | | **83** | **409** | **2** | **11** | **21** | **64** |

*మూలం: మహాగణకుల కార్యాలయం (ఆడిట్) ఆంధ్రప్రదేశ్ చే సంకలనం చేయబడినవి*

పై పట్టిక నుండి తెలియుచున్నది ఏమనగా, మొత్తం 492 పేరాగ్రాపులు/పర్ఫార్మెన్స్ తనిఖీలలో 13[30] విభాగాలకు సంబంధించి వ్యాఖ్యానింపబడిన 98 పేరాగ్రాపులు/పర్ఫార్మెన్స్ తనిఖీలపై వివరణాత్మక సమాధానాలు ఇంకనూ రావలసివున్నవి (సెప్టెంబరు 2017).

---

[30] (1) పరిశ్రమలు మరియు వాణిజ్యం (2) పర్యావణం, అటవీ, శాస్త్ర సాంకేతిక మరియు విజ్ఞానం (3) రెవెన్యూ (4) పశు సంరక్షణ (5) విద్యుత్ (6) వ్యవసాయ మరియు సహకార (7) రవాణా మరియు రోడ్లు & భవనాలు (8) గృహ నిర్మాణం (9) యువత అభివృద్ధి, పర్యాటక మరియు సాంస్కృతిక (10) పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి (11) వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాలు (12) హోమ్ (13) జనరల్ అడ్మినిస్ట్రేషన్

## తనిఖీ నివేదికలపై ప్రభుత్వరంగ సంస్థల కమిటిలో చర్చ

**1.20** 30 సెప్టెంబరు 2017 నాటికి తనిఖీ నివేదికలలో (పి.ఎస్.యులు) ఉన్నటువంటి మరియు ప్రభుత్వరంగ సంస్థల కమిటీ (కోపు) ద్వారా చర్చించబడిన పర్ఫార్మెన్స్ తనిఖీలు మరియు పేరాగ్రాఫ్ల యొక్క స్థితి ఈ క్రింది విధంగా ఉంది.

*పట్టిక 1.12: 30 సెప్టెంబరు 2017 నాటికి తనిఖీ నివేదికలలో పేర్కొనబడి మరియు చర్చించబడిన పర్ఫార్మెన్స్ తనిఖీలు/పేరాగ్రాఫ్ లు*

| తనిఖీ నివేదిక సంవత్సరం (వాణిజ్య/ పి.ఎస్.యు లు) | పర్ఫార్మెన్స్ తనిఖీల/పేరాగ్రాఫ్ల సంఖ్య | | | |
|---|---|---|---|---|
| | తనిఖీ నివేదికలో పేర్కొనబడినవి | | చర్చించిన పేరాగ్రాఫ్ లు | |
| | పర్ఫార్మెన్స్ తనిఖీలు | పేరాగ్రాఫ్ లు | పర్ఫార్మెన్స్ తనిఖీలు | పేరాగ్రాఫ్ లు |
| **2011-12 వరకు** | 77 | 385 | 21 | 210 |
| **2012-13** | 2 | 9 | 0 | 0 |
| **2013-14** | 2 | 5 | 0 | 0 |
| **2014-15** | 1 | 4 | 0 | 0 |
| **2015-16** | 1 | 6 | 0 | 0 |
| **మొత్తము** | **83** | **409** | **21** | **210** |

*మూలం: మహాగణకుల కార్యాలయం (ఆడిట్) ఆంధ్రప్రదేశ్ చే సంకలనం చేయబడినవి*

## ప్రభుత్వరంగ సంస్థల కమిటి నివేదికలతో అనువర్తనం

**1.21** ఏప్రిల్ 1983 నుండి మార్చి 2007 మధ్య శాసనసభలో ప్రవేశపెట్టబడిన 50 కోపు నివేదికలకి సంబంధించిన 464 పేరాగ్రాఫ్లపై తీసుకున్న చర్యల నివేదికలు (ఎ.టి.ఎన్ లు) ఇంకనూరాలేదు (సెప్టెంబరు 2017). వాటి వివరాలు ఈ క్రింద ఇవ్వబడినవి:

*పట్టిక. 1.13: కోపు నివేదికలతో అనువర్తనం*

| కోపు నివేదికల సంవత్సరం | మొత్తం కోపు నివేదికల సంఖ్య | కోపు నివేదికలలో చేసిన మొత్తం సిఫార్సులు | ఎ.టి.ఎన్ లు రాని సిఫార్సుల సంఖ్య |
|---|---|---|---|
| **1998-99 వరకు** | 22 | 592 | 380 |
| **2000-01** | 13 | 114 | 52 |
| **2002-03** | 1 | 24 | 0 |
| **2004-05** | 9 | 66 | 7 |
| **2004-06** | 1 | 14 | 0 |
| **2006-07** | 4 | 25 | 25 |
| **మొత్తము** | **50** | **835** | **464** |

*మూలం: మహాగణకుల కార్యాలయం (ఆడిట్) ఆంధ్రప్రదేశ్ చే సంకలనం చేయబడినవి*

*గమనిక 1: పైన తెలిపిన సమాచారం పూర్వపు సంకీర్ణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినది*

*గమనిక 2: 2006-07 తరువాత కోపు నుండి ఎటువంటి నివేదిక వెలువడలేదు.*

1983-84 నుండి 2006-07 మధ్య, సి.ఏ.జి నివేదికలలో పేర్కొనిన 12[31] విభాగాలకు సంబంధించిన పేరాగ్రాఫ్‌లపై చేసిన సిఫార్సులు, ఈ కోపు నివేదికలో ఉన్నాయి.

ప్రభుత్వం( (ఎ) నిర్థిష్ట సమయములో తనిఖీ నివేదికలకు/డ్రాఫ్ట్ పేరాగ్రాఫ్‌లకు/ పర్ఫార్మెన్స్ తనిఖీ నివేదికలకు వివరణాత్మక సమాధానాలు పంపేలా మరియు కోపు సిఫార్సులపై తీసుకున్న చర్యల నివేదికలను సమర్పించేలా చూడాలి, (బి) నష్టాలను/ బకాయి ఉన్న అడ్వాన్స్‌లు/ అధిక చెల్లింపులను ఒక నిర్ణీత సమయములో రాబట్టుకోవడానికి చర్యలు తీసుకోవాలి మరియు (సి) తనిఖీ పరిశీలనలకు ప్రతిస్పందించే వ్యవస్థను పునరుద్ధరించవలెనని సిఫారసు చేయడమైనది.

**ఈ నివేదికలో పొందుపరిచినవి**

**1.22** ఈ నివేదికలో నాలుగు పేరాగ్రాఫ్ లు మరియు ఒక పర్ఫార్మెన్స్ తనిఖీ అనగా 2012-13 నుండి 2016-17 కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థచే విత్తన ఉత్పత్తి, సేకరణ, శుద్ధి, నిల్వ మరియు విత్తన అమ్మకాలకు సంబంధించి ఉన్నవి.

ఈ తనిఖీలో కనుగొన్న విషయాలు వ్యవసాయ మరియు సహకార శాఖ, విద్యుత్, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మరియు రవాణా, రహదారులు మరియు భవనాల శాఖల ఆధీనంలో ఉన్న పి.ఎస్.యులకు సంబంధించినవి. ఈ శాఖల ఆధీనంలో ఉన్న అన్ని పి.ఎస్.యులకు సంబంధించి పి.ఎస్.యుల సంఖ్య, పెట్టుబడులు, టర్నోవరు మరియు ఈక్విటీ పై రాబడి లాంటి వివరాలు ఈ క్రింది పట్టికలో చూపబడినవి.

*పట్టిక 1.14: నివేదికలో పొందుపరిచిన శాఖల యొక్క కీలక పారామితులు*

| క్రమ సంఖ్య | శాఖ పేరు | పి.ఎస్.యుల సంఖ్య | పెట్టుబడి (₹ కోట్లలో) | టర్నోవరు (₹ కోట్లలో) | ఈక్విటీ పై రాబడి (*శాతంలో*) |
|---|---|---|---|---|---|
| 1 | వ్యవసాయ మరియు సహకారం | 3 | 662.86 | 906.33 | 25.32 |
| 2 | విద్యుత్, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడులు | 6 | 34,196.77 | 34,729.81 | (-) 193.65 |
| 3 | రవాణా, రహదారులు మరియు భవనాలు | 1 | 11,516.92 | 7,727.55 | (-) 16.75 |
| **మొత్తం** | | **10** | **46,376.55** | **43,363.69** | **(-) 32.39** |

విద్యుత్, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ ఆధీనంలో వున్న పి.ఎస్.యులలో పెట్టుబడులు ₹ 34,196.77 కోట్లు, టర్నోవరు ₹ 34,729.81 కోట్లు మరియు ఈక్విటీ పై రాబడి (-) 193.65 *శాతంగా* ఉన్నట్లు గమనించవచ్చు.

---

[31] (1) పరిశ్రమలు మరియు వాణిజ్యం (2) నీటి పారుదల మరియు కమాండ్ ప్రాంతం అభివృద్ధి (3) రెవెన్యూ (4) పశు సంరక్షణ (5) విద్యుత్ (6) వ్యవసాయ మరియు సహకారం (7) రవాణా మరియు రోడ్లు & భవనాలు (8) గృహ నిర్మాణం (9) యువత అభివృద్ధి, పర్యాటక మరియు సాంస్కృతిక (10) వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాలు మరియు (11) జనరల్ అడ్మినిస్ట్రేషన్ (12) హోమ్ శాఖ

నివేదికలో వ్యాఖ్యానించబడిన పి.ఎస్.యులకు సంబంధించిన పెట్టుబడి, టర్నోవరు మరియు ఈక్విటీపై రాబడి శాతం లాంటి వివరాలు ఈ క్రింది పట్టికలో చూపబడినవి:

*పట్టిక 1.15: నివేదికలో పొందుపరచిన పి.ఎస్.యుల యొక్క కీలక పారామితులు*

| క్రమ సంఖ్య | పి.ఎస్.యు యొక్క పేరు | పెట్టుబడి (₹ కోట్లలో) | టర్నోవరు (₹ కోట్లలో) | ఈక్విటీపై రాబడి *(శాతంలో)* |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ లిమిటెడ్ | 208.80 | 556.84 | 1.24 |
| 2 | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ లిమిటెడ్ | 22,263.12 | 12,909.62 | 15.97 |
| 3 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లిమిటెడ్ | 11,516.92 | 7,727.55 | (-) 16.75 |
| మెత్తము | | **33,988.84** | **21,194.01** | **(-) 5.05** |

# అధ్యాయం II

## ప్రభుత్వ కంపెనీకి సంబంధించిన పర్ఫార్మెన్స్ తనిఖీ

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ లిమిటెడ్ చే విత్తనాల ఉత్పత్తి, సేకరణ, శుద్ధి, నిల్వ మరియు అమ్మకం

అధ్యాయం II

ప్రభుత్వ సంస్థకు సంబంధించిన పెర్ఫార్మన్స్ తనిఖీ

## 2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ లిమిటెడ్ చే విత్తనాల ఉత్పత్తి, సేకరణ, శుద్ధి, నిల్వ మరియు అమ్మకం

### కార్యనిర్వాహక సంక్షిప్త వివరణ

***ఉపోద్ఘాతం***

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ లిమిటెడ్ మార్చి 26, 1976లో ₹ 5.00 కోట్ల అధీకృత మూలధనముతో స్థాపించబడింది. 2014 జూన్ 1న, కంపెనీ యొక్క చెల్లించిన మూలధనము ₹ 275.80 లక్షలుగా ఉన్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు వాటా ₹ 107.51 లక్షలుగా (39 *శాతం*), భారత ప్రభుత్వపు వాటా 90.00 లక్షలుగా (33 *శాతం*) మరియు విత్తన ఉత్పత్తిదారుల వాటా ₹ 78.29 లక్షలు (28 *శాతం*) గా ఉన్నది.

- 2012-13 నుంచి 2016-17 మధ్య కాలంలో సర్టిఫైడ్ విత్తనాల ఉత్పత్తి, లక్ష్యాలతో పోల్చినట్లైతే 16.40 లక్షల క్వింటాళ్ళ లోటుగ ఉన్నది. (బ్రీడర్ మరియు ఫౌండేషన్ విత్తనాలను విత్తనాలను తగినంత పరిమాణంలో విత్తన ఉత్పత్తిదారుల (వ్యక్తిగత రైతులు)కు పంపిణీ చేయకపోవడం, వారికి విత్తన ఉత్పాదనా నిష్పత్తి ప్రమాణల కంటె తక్కువగాను, మినుములు, పెసలు మరియు వేరుశనగలకు ఎక్కువగాను పరిగణించటం వలన మరియు విత్తనఉత్పత్తిదారులు, ఫౌండేషన్ మరియు సర్టిఫైడ్ విత్తనాలను తక్కువగా సరఫరా చేయుట అనేవి ఈ లోటు ఉత్పత్తికి కారణాలుగా ఉన్నవి.
- ధరావత్తు సొమ్ముకు సంబంధించి విత్తన నిర్వాహకులతో లోపభూయిష్టమైన ఒప్పందాలను కుదుర్చుకోవడం వలన ₹ 5,16 కోట్ల అనుచిత ప్రయోజనానికి దారితీసినది. ఇంకనూ, కంపెనీ ₹ 33.06 కోట్ల అధిక మొత్తాన్ని అడ్వాన్సు రూపంలో విత్తన నిర్వాహకులకు ఇచ్చినందువలన ఆ అధిక మొత్తంపై ₹ 0.75 కోట్ల వడ్డీ నష్టాన్ని భరించాల్సి వచ్చినది.
- 2015-16 రబీ సీజన్ లో జెజి-11 రకానికి చెందిన సర్టిఫైడ్ శనగ విత్తనాలను నిర్వాహకుల నుండి సేకరించుటలో ఆలస్యమైనందువలన, సేకరణ ధరను మూడుసార్లు సవరించుటకు దారితీసింది. దీని వలన ₹ 38.24 కోట్ల అధిక సేకరణ వ్యయాన్ని చేయాల్సివచ్చినది.
- ఒక సంవత్సర కాలంలోపల కంపెనీ, ధరల ప్రోత్సాహకాన్ని రెండుసార్లు సవరించింది. ఫౌండేషన్ మరియు సర్టిఫైడ్ విత్తనాల ఉత్పత్తికి సంబంధించి ఉత్పత్తిదారులుచేసిన అదనపు వ్యయాన్ని కంపెనీ విశ్లేషణ చేయక, ఉత్పత్తిదారుల డైరెక్టర్ల విజ్ఞాపన మేరకు, ఈ సవరణ చేయబడినది.

- భారత ప్రభుత్వ పథకాల క్రింద, కంపెనీ 25 గోడౌన్లను (3.78 లక్షల చదరపు అడుగులు) నిర్మించుటకు ప్రతిపాదించినది. కంపెనీ, మార్చి 2016 వరకు 8 గోడౌన్ల (1.40 లక్షల చదరపు అడుగుల) మాత్రమే నిర్మించగలిగినది మరియు మరియు నాలుగు గోడౌన్లను (1.18 లక్షల చదరపు అడుగులు) నిర్మించ లేకపోయినది (జూన్ 2017). మార్చి 2017 నాటికి మిగిలిన 13 గోడౌన్లను నిర్మించక పోవడం వలన ₹ 28.39 కోట్ల గ్రాంట్లు కంపెనీ వద్ద ఉండిపోయినవి. గోడౌన్ల నిర్మాణంలో జాప్యం కారణంగా ప్రైవేటు గోడౌన్ల అద్దె రూపంలో ₹ 5.24 కోట్ల నివారించగల వ్యయానికి దారితీసినది.
- గోడౌన్ల నిర్మాణంలో జాప్యం కారణంగా, ప్రాసెసింగ్ యంత్ర సామాగ్రిని స్థాపించుటలో ఆలస్యంనకు దోహదపడింది. దీని కారణంగా విత్తనాల బాహ్య సంస్థల ద్వారా ప్రాసెసింగ్ చేయుటకు ₹ 91.39 లక్షల నివారించగల వ్యయానికి దారితీసినది.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వివిధ పథకాల క్రింద పంపిణీ విధానం ద్వారా కంపెనీ విత్తనాలను రైతులకు సబ్సిడీ క్రింద విక్రయం చేసినది. 31 మార్చి 2017 నాటికి ₹ 12.26 కోట్లు పంపిణీ సంస్థల నుండి రావాల్సి ఉన్నది. దానిలో ₹ 5.84 కోట్లు మూడు సంవత్సరాలకు పైబడి రావాల్సి ఉన్నది. లోపభూయిష్టమైన విధానం ఉండడం వలన పంపిణీ సంస్థల నుండి అమ్మకాలకు సంబంధించిన బాకీలను వసూలు చేయలేక పోయింది.
- సర్టిఫైడ్ మరియు నాణ్యతగల ఇతర విత్తనాలను రైతులకు పంపిణీచేయుట అనేది కంపెనీ ఉద్దేశాలలో ఒకటి. అయినప్పటికి, సరఫరా చేయబడిన ₹ 1.40 కోట్ల విలువగల 4,945.60 క్వింటాళ్ళ విత్తనాల నాణ్యతకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించబడినవి. వీటిలో ₹ 33.24 లక్షల విలువగల విత్తనాలను కంపెనీ భర్తీ చేసినది మరియు ₹ 15.06 లక్షలను చెల్లించింది.
- 3.69 లక్షల క్వింటాళ్ళ విత్తనాలను సరైన సమయంలో అమ్మడంలో కంపెనీ వైఫల్యం చెందినది. అమ్మకంలో జాప్యం కారణంగా విత్తనాలు శక్తి కోల్పోవడానికి, ఉపయుక్తం కాకపోవడానికి మరియు అంకురోత్పత్తి సామర్థ్య లోపానికి దారితీసింది. తత్ఫలితంగా కంపెనీ, ఈ విత్తనాలను నాసిరకంగా ప్రకటించి ధాన్యంగా అమ్మవలసి వచ్చింది. ఇందుమూలంగా ₹25.25 కోట్ల నష్టం వాటిల్లింది.

## 2.1 ఉపోద్ఘాతము

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (కంపెనీ) 26 మార్చి 1976న ₹ 5.00 కోట్ల అధీకృత మూలధనంతో స్థాపించబడినది. నాణ్యమైన విత్తన ఉత్పత్తిని పెంపొందించుట కొరకు మరియు జాతీయ విత్తన ప్రాజెక్టుని సమర్థవంతంగా అమలు చేసే ఉద్దేశ్యముతో కంపెనీ స్థాపించబడినది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014, అమలులోకి వచ్చిన తర్వాత, కంపెనీని రెండు వేర్వేరు కంపెనీలు గా విభజిస్తూ ఒక విభజన ప్రణాళిక తయారు చేయబడినది[32]. అది జూన్ 2014 నుంచి అమలులో వచ్చి మరియు దీనికోసం నియమించబడిన నిపుణుల సంఘం (ఇ.సి) యొక్క ఆమోదాన్ని 30 ఏప్రిల్ 2015 న పొందినది. విభజన ప్రణాళికకు, నిపుణుల సంఘం ఆమోదం తెలిపిన తర్వాత ఈ విషయాన్ని రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు[33] తెలియజేయబడినది. ప్రణాళికకు భారత ప్రభుత్వం ఆమోదం తెలిపిన తర్వాత, విభజన అమలు చేయవలసి ఉండెను. భారత ప్రభుత్వ ఆమోదం రావల్సి ఉన్నది (అక్టోబర్ 2017). 1 జూన్ 2014న[34], కంపెనీ యొక్క చెల్లించిన మూలధనం ₹ 275.80 లక్షలుగా ఉన్నది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వపు వాటా ₹ 107.51 లక్షలుగా (39 *శాతం*), భారత ప్రభుత్వపు[35] వాటా ₹ 90.00 లక్షలుగా (33 *శాతం*) మరియు విత్తన ఉత్పత్తిదారుల[36] వాటా ₹ 78.29 లక్షలుగా (28 *శాతం*) ఉన్నది.

కంపెనీ యొక్క ప్రధాన ఉద్దేశ్యాలు ఏమనగా:

- కంపెనీ అన్ని రకాల పంటలకు సంబంధించి సర్టిఫైడ్ విత్తనాలను ఉత్పత్తి చేయడం మరియు వాటిని తగినంత పరిమాణంలో మరియు సహేతుకమైన ధరలకు రైతులకు పంపిణీ చేయడం;
- సర్టిఫైడ్ మరియు నాణ్యమైన ఇతర విత్తనాల ఉత్పత్తి, ఉష్ణీకరణ, సేకరణ, నిల్వ, రవాణా మరియు వాటి క్రయ విక్రయాల కొరకు వ్యక్తులతో, సహకార సంఘాలతో మరియు ఇతర సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోవటం ;
- విత్తన ఉత్పత్తిదారులకు ఫౌండేషన్ విత్తనాలను సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేయడం;
- రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ చేయుత పథకాలను నిర్వహించడం; మరియు
- ప్రాసెస్సింగ్ ప్లాంట్లను స్థాపించుట, విత్తనాలను నిల్వ చేయుటకు కావాల్సిన సదుపాయాలను కల్పించుట మరియు వాటిని నిర్వహించి, అమలు చేయుట.

---

32 కంపెనీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లోని షెడ్యూలు IX క్రింద వస్తుంది

33 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు తెలంగాణ ప్రభుత్వం

34 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 నియమిత తేదికి పూర్వం అనగా; 2 జూన్ 2014

35 నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా (ఎన్.ఎస్.సి.ఎల్)

36 కంపెనీతో ఒప్పందం ఆధారంగా విత్తన ఉత్పత్తిని చేపట్టు రైతులు

## 2.2 సంస్థాగత నిర్మాణం

కంపెనీ యొక్క సంస్థాగత నిర్మాణం, దిగువన ఇవ్వబడినది:




ఉమ్మడి రాష్ట్రంలో కంపెనీకి వివిధ ప్రాంతాలలో 20 యూనిట్లు[37] కలిగి ఉన్నాయి. వాటిలో, 12 యూనిట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఉన్నవి. ప్రతి యూనిట్ కు జిల్లా మేనేజర్ ముఖ్య అధికారిగా ఉండి, కంపెనీ యొక్క అన్ని కార్యకలాపాలలో కీలక పాత్ర పోషిస్తూ, వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ (విసి&ఎమ్‌డి)కు నివేదిస్తాడు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో, నియమిత తేది నాటికి (2 జూన్ 2014) కంపెనీలో వాస్తవంగా ఉన్న ఉద్యోగస్థుల సంఖ్యా బలం మంజూరు అయిన 354 కు గాను, 215 గా ఉన్నది. ఆంధ్రప్రదేశ్ కి కేటాయించిన మంజూరు అయిన ఉద్యోగుల సంఖ్యా బలం 207 గాను, వాస్తవంగా ఉన్న ఉద్యోగస్థుల సంఖ్యా బలం 125 గా ఉన్నది.

## 2.3 ఆర్థిక ఫలితాలు

విభజన ప్రణాళికకి భారత ప్రభుత్వం నుండి ఆమోదం ఇంకా రావాల్సి ఉన్నందున, నియమిత తేది నాటికి, కంపెనీ యొక్క ఆస్తులు మరియు అప్పులను, రెండు కంపెనీల మధ్య తాత్కాలిక పద్ధతి[38] పై విభజించటం జరిగినది. విభజన ప్రణాళికకు, భారత ప్రభుత్వం ఆమోదం తెలుపుటలో జరిగిన ఆలస్యానికి గల కారణాలను దస్త్రాలలో ఎక్కడా పొందు పరచలేదు. కంపెనీ దాని ఆర్థిక నివేదికలలో అవిభాజ్య ఆస్తులు మరియు అప్పుల ప్రారంభ నిల్వలను చూపించినది.

గడచిన 5 సంవత్సరాలకు సంబంధించి కంపెనీ యొక్క ఆర్థిక ఫలితాలను ఈ క్రింద చూపబడిన 2.1 పట్టికలో పొందు పరచటమైనది:

---

37 (ఆంధ్రప్రదేశ్ లో 12 యూనిట్లు) అనంతపురము, చిత్తూరు (శ్రీకాళహస్తి), తూర్పు గోదావరి (కాకినాడ), గుంటూరు, కడప, కృష్ణ (విజయవాడ), కర్నూలు, నెల్లూరు, ప్రకాశం (ఒంగోలు), విజయనగరం, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి (ఏలూరు/తణుకు), (తెలంగాణలో 8 యూనిట్లు) మహబూబ్ నగర్ (వనపర్తి), వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, నల్గొండ (నిడమనూరు), రంగారెడ్డి (జీడిమెట్ల) మరియు ఆదిలాబాద్ (నిర్మల్)

38 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం

*పట్టిక 2.1: కంపెనీ యొక్క ఆర్థిక ఫలితాలను చూపే నివేదిక:*

*(₹ లక్షలలో)*

| వివరాలు | 2012-13[39] | 2013-14 | 2014-15[40] | 2015-16 | 2016-17 |
|---|---|---|---|---|---|
| ఆదాయం | 54,590.22 | 48,875.33 | 46,725.94 | 44,448.11 | 55,948.66 |
| వ్యయం | 54,061.12 | 48,646.09 | 46,492.80 | 44,279.36 | 55,810.43 |
| స్థూల లాభం | 529.10 | 229.24 | 233.14 | 168.75 | 138.23 |
| నికర లాభం | 521.25 | 135.82 | 158.26 | 115.71 | 92.53 |

*మూలం: కంపెనీ యొక్క వార్షిక నివేదికలు*

## 2.4 తనిఖీ లక్ష్యాలు

ఈ క్రింది విషయాలను తెలుసుకునే ఉద్దేశ్యంతో తనిఖీ నిర్వహించబడినది:

- సర్టిఫైడ్ విత్తనాల ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు సరిపడినన్ని బ్రీడర్ మరియు ఫౌండేషన్ విత్తనాల లభ్యతకు తగినన్ని ఏర్పాట్లు చేయబడినాయా;
- విత్తన సేకరణకు అనుసరించిన పద్ధతి పొదుపుగా, సమర్థవంతంగా మరియు ప్రభావవంతంగా ఉన్నదా;
- ప్రాసెస్సింగ్ యూనిట్లు మరియు నిల్వ గోడౌన్ లు ఏర్పాటు చేయబడినాయా మరియు అవి పొదుపుగా సమర్థవంతం గా మరియు ప్రభావవంతంగా ఉపయోగించబడినవా; మరియు
- విత్తనాలను అమ్ముటకు కంపనీకి సమర్థవంతమైన మరియు ప్రభావంతమైన విధానం ఉన్నదా.

## 2.5 తనిఖీ నిర్ణయ ప్రమాణాలు

తనిఖీ లక్ష్యాలను సాధించుటకు గాను ఈ క్రింది ప్రమాణాలను స్వీకరించటమైనది:

- విత్తన చట్టం (సీడ్ యాక్ట్) 1966, విత్తన నియమాలు (సీడ్ రూల్స్) 1968 మరియు విత్తన కంట్రోల్ ఆర్డర్ (సీడ్ కంట్రోల్ ఆర్డర్) 1983;
- కంపెనీకి చెందిన మెమొరాండం మరియు ఆర్టికల్స్ అఫ్ అసోసియేషన్;
- భారత ప్రభుత్వం/ రాష్ట్ర ప్రభుత్వం/కంపెనీ/ ఏదైనా పథకాలకు సంబంధించి జారీ చేసిన సూచనలు/ మార్గదర్శకాలు/ ఉత్తర్వులు;
- కంపెనీకి సంబంధించిన బోర్డు డైరెక్టర్ల (బిఒడి) సమావేశాలు అజెండా, మినిట్స్ మరియు మానువల్స్;

39 2012-13 మరియు 2013-14 సంవత్సరాల (14 నెలలకు సంబంధించినవి అనగా 1 జూన్ 2014 వరకు) లెక్కలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించినవి

40 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ మరియు తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస (విభజన ప్రణాళిక క్రింద క్రొత్త కంపెనీగా 5 ఫిబ్రవరి 2015న స్థాపించబడినది) యొక్క సంకీర్ణ లెక్కలు 2014-15కు అనగా 2 జూన్ 2014 నుండి 31 మార్చి 2015 వరకు, 10 నెలల కాలవ్యవధి కలవి

- వార్షిక బడ్జెట్ లు/విత్తన ఉత్పత్తి, విత్తన సేకరణ, శుద్ధి మరియు విత్తన అమ్మకాల యొక్క లక్ష్యాలు; మరియు
- వ్యక్తిగత విత్తన ఉత్పత్తిదారులు/ సహకార విత్తన ఉత్పత్తి దారులు/విత్తన నిర్వాహకులతో కుదిరిన ఒప్పందాలలోని షరతులు మరియు నిబంధనలు మరియు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాలు.

## 2.6 తనిఖీ పరిధి మరియు అనుసరించిన విధానము

పర్ఫార్మెన్స్ తనిఖీలో 2012-17 మధ్యకాలం నకు సంబంధించిన కంపెనీ కార్యకలాపాలను, అందులో భాగంగా కార్పొరేట్ ఆఫీసు మరియు ఎంపిక చేసిన ఐదు[41] యూనిట్లలో నిర్వహించిన రికార్డులను పరిశీలించటం జరిగినది. కంపెనీ కార్యకలాపాలలో అధికభాగం తనిఖీ చేసే ఉద్దేశ్యంతో ఈ ఐదు యూనిట్‌లు విస్తృత అధ్యయనం కోసం ఎంపిక చేయబడినవి.

ఎంట్రీ సమావేశంలో (ఫిబ్రవరి 2017) పర్ఫార్మెన్స్ తనిఖీ పరిధి, అనుసరించిన విధానం, మరియు లక్ష్యాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులకు మరియు కంపెనీకి తెలియపరచబడినది. తనిఖీలో బహిర్గతమైన విషయాలను ప్రభుత్వానికి ఆగష్టు 2017 లో తెలియజేయబడినవి మరియు నవంబరు 2017లో జరిగిన ఎగ్జిట్ సమావేశంలో చర్చించడం జరిగినది. ఎగ్జిట్ సమావేశానికి స్పెషల్ చీఫ్ సెక్రటరీ (వ్యయసాయ మరియు సహకరం), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు కంపెనీ తరపున సీనియర్ అధికారులు హాజరైనారు. ప్రభుత్వం ఇచ్చిన సమాధానాలను పర్ఫార్మెన్స్ తనిఖీ నివేదికలో పొందుపరచడమైనది.

## 2.7 తనిఖీలో బహిర్గతమైన విషయాలు

***విత్తన ఉత్పాదన సరళి***

ఫౌండేషన్ విత్తనం[42] ను దాని మూల విత్తనమైన బ్రీడర్ సీడ్[43] నుండి ఉత్పత్తి చేయబడుచున్నది. కంపెనీ, ప్రొసీజర్ మాన్యువల్[44] (ప్రొడక్షన్ & క్వాలిటీ కంట్రోల్) నిర్దేశించిన ప్రకారం, భారత ప్రభుత్వం చేసిన కేటాయింపులు[45] ఆధారంగా, బ్రీడర్ విత్తనాలను వ్యవసాయ పరిశోధనా సంస్థల/విశ్వవిద్యాలయాల (సరఫరా సంస్థలు) నుండి కొనుగోలు చేస్తున్నది. ఫౌండేషన్ విత్తనాలుగా మరియు సర్టిఫైడ్ విత్తనాలుగా వృద్ధి చేయుటకుగాను, బ్రీడర్ విత్తనాలను, కంపెనీ, గుర్తింపబడిన విత్తన ఉత్పత్తిదారులకు పంపిణీ చేయుచున్నది.

---

41 శ్రీకాకుళం, విజయనగరం, విజయవాడ, ఏలూరు (పశ్చిమ గోదావరి), శ్రీకాళహస్తి (చిత్తూరు)

42 బ్రీడర్ నుంచి పునరుత్పత్తి చేయగా వాటి గుణములను పోలియుండిన విత్తనాలను ఫౌండేషన్ సీడ్స్ గా వ్యవహరిస్తారు

43 వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఉన్న పరిశోధన సంస్థలో పనిచేయుచున్న అర్హతగల ప్లాంట్ బ్రీడర్ పర్యవేక్షణలో మూలవిత్తనం నుండి బ్రీడర్ విత్తనాన్ని ఉత్పత్తి చేస్తారు

44 బ్రీడర్ విత్తనాలను సిద్ధంచేసుకొనుటకు మరియు ఫౌండేషన్ మరియు సర్టిఫైడ్ విత్తనాలను ఉత్పత్తి చేయుటకు నిర్దేశించే విధానము

45 కంపెనీ అవసరాల మేరకు బ్రీడర్ విత్తనాల కోసం, ఇండెట్లను భారత ప్రభుత్వానికి సమర్పిస్తుంది. తదనుగుణంగా, భారత ప్రభుత్వం వివిధ రకాల పంటలకు సంబంధించిన విత్తనాలను ఏ ఏ వ్యవసాయ పరిశోధనా సంస్థలు/ విశ్వవిద్యాయాల నుంచి సమకూర్చుకోవయునో తెలుపుతూ, కంపెనీకి కేటాయింపులు చేస్తుంది

ముడి విత్తనాలు శుద్ధి చేయబడిన తర్వాత, ప్రభుత్వ ధృవీకరణ సంస్థ[46] చేత సర్టిఫైచేయబడతాయి. కంపెనీ, సర్టిఫైడ్ విత్తనాలను[47] తమ సొంత విక్రయశాలలు, డీలర్స్, సహకార సంస్థలు[48] మరియు వ్యవసాయ శాఖ (డి.ఓ.ఎ) నియమించిన ఉద్యోగస్థులతో[49] కూడిన పంపిణీ వ్యవస్థ ద్వారా రైతులకు అమ్మకం చేయుచున్నది. వ్యవసాయ కమీషనర్ మరియు నిర్దేశకుడు (సి&డిఎ) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుండి ప్రతి సంవత్సరం వచ్చు ఇండెంట్ల ఆధారంగా, కంపెనీ, ధ్రువీకరించిన విత్తనాలను, విక్రయ నిమిత్తం, పేర్కొనబడిన విక్రయ స్థానాలకు సమకూర్చుచున్నది. ఎంత పరిమాణంలో బ్రీడర్ విత్తనాలు అవసరం అవుతాయో, వాటి కొనుగోలుకు ముందుగా ప్రణాళికను సిద్దం చేసుకొనుటకు ఈ వార్షిక ఇండెంట్ లు దోహద పడుతున్నాయి.

విత్తన ఉత్పాదనా సరళిలో, కంపెనీ అనుసరించిన దశలను ఈ క్రింది పటంలో చూపటమైనది:




## 2.7.1 విత్తన ఉత్పత్తి

### 2.7.1.1 *ఫౌండేషన్ మరియు సర్టిఫైడ్ విత్తనాల ఉత్పత్తి లక్ష్య సాధన కోసం తగినన్ని బ్రీడర్ విత్తనాలను అందుబాటులో ఉంచటం*

కంపెనీ ప్రధానంగా వరి, వేరుశనగ, శనగలు, మినుములు, పెసలు మరియు కంది విత్తనాలను ఉత్పత్తి చేయుట మరియు వాటిని రైతులకు అమ్మటంపై నిమగ్నమై ఉన్నది. 2012-13 నుండి 2016-17 మధ్య కాలంలో, బ్రీడర్ విత్తనాలను సమకూర్చుటకు సంబంధించిన

46 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన ధృవీకరణ సంస్థ

47 ఫౌండేషన్ విత్తనం అనేది సర్టిఫైడ్ విత్తనం యొక్క మూల విత్తనం. ఈ సర్టిఫైడ్ విత్తనం, భారత కనీస విత్తనాల ధృవీకరణ ప్రమాణాలు, 1988లో నిర్దేశించిన విత్తన ధృవీకరణ ప్రమాణాన్ని కలిగి ఉండాలి

48 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, వ్యవసాయ మార్కెటింగ్ సంఘాలు, వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు, గిరిజన సహకార సంఘాలు

49 మండల వ్యవసాయ అధికారులు

వివరాలను పరిశీలించగా, వెల్లడి అయిన విషయాలు ఏమనగా, భారత ప్రభుత్వం 2012-13 నుండి 2016-17 మధ్య కాలంలో బ్రీడర్ విత్తనాలను కేటాయించినప్పటికీ, విత్తన సరఫరా సంస్థలు మాత్రం 2013-14 మినహా ఏ సంవత్సరంలోను, పూర్తి స్థాయిలో కంపెనీకి సరఫరా చేయలేదు. కేటాయించిన పరిమాణం కంటే తక్కువ సరఫరా చేసిన విషయాన్ని కంపెనీ రాష్ట్ర ప్రభుత్వం లేదా భారత ప్రభుత్వం దృష్టికి తీసుకుని రాలేదని, తనిఖీలో గమనించటమైనది. బ్రీడర్ విత్తనాల సరఫరాలోని లోటు 608.50 క్వింటాళ్ళ (29 శాతం) నుండి 2,117.68 క్వింటాళ్ళ (77 శాతం) మధ్య ఉన్నది. ఈ బ్రీడర్ విత్తనాల సరఫరా లోని లోటు, ఫౌండేషన్ మరియు సర్టిఫైడ్ విత్తనాల ఉత్పత్తి పై ప్రభావం చూపినది.

ప్రభుత్వం, పై విషయాన్ని ఎగ్జిట్ సమావేశం (నవంబర్ 2017)లో అంగీకరిస్తూ, సరఫరా సంస్థలు సరిపడినంత బ్రీడర్ విత్తనాలను సరఫరా చేసేలా, కంపెనీ ప్రస్తుతం ప్రయత్నిస్తున్నట్లు తెలియజేసినది.

### 2.7.1.2 *సర్టిఫైడ్ విత్తనాల ఉత్పత్తి*

ప్రొసీజర్ మాన్యువల్[50] (ప్రొడక్షన్ & క్వాలిటీ కంట్రోల్) ప్రకారం, ఫౌండేషన్ మరియు సర్టిఫైడ్ విత్తనాల ఉత్పత్తి చేయుటకు గాను కంపెనీ, బ్రీడర్ మరియు ఫౌండేషన్ విత్తనాలను క్రమంగా విత్తన ఉత్పత్తిదారులకు తప్పని సరిగా అందజేయవలయును. దీనికి సంబంధించి, కంపెనీ విత్తన ఉత్పత్తిదారులతో ఒప్పందం కుదుర్చుకొంటుంది.

బ్రీడర్ విత్తనాల నుంచి ఫౌండేషన్ విత్తనాలను మరియు ఫౌండేషన్ విత్తనాల నుంచి సర్టిఫైడ్ విత్తనాలను పునరుత్పత్తి చేయుటకు, భారత ప్రభుత్వం ప్రతి రకం పంటకు[51] విత్తన ఉత్పాదన నిష్పత్తులను (ఎస్.ఎం.ఆర్[52]) నిర్దేశించింది.

2012-13 నుంచి 2016-17 మధ్యకాలంలో సర్టిఫైడ్ విత్తనాల ఉత్పత్తికి నిర్దేశించిన లక్ష్యాలు మరియు వాటి లక్ష్య సాధనను పట్టిక 2.2 లో వివరించడమైనది:

*పట్టిక 2.2: సర్టిఫైడ్ విత్తనాల ఉత్పత్తికి లక్ష్యాలను చూపు నివేదిక*

*(పరిమాణం క్వింటాళ్లలో)*

| సంవత్సరం | ఉత్పత్తి లక్ష్యాలు | వాస్తవ ఉత్పత్తి | లోటు ఉత్పత్తి | లోటు ఉత్పత్తి శాతం |
|---|---|---|---|---|
| **2012-13*** | 14,35,030 | 8,95,261 | 5,39,769 | 37.61 |
| **2013-14*** | 10,07,520 | 5,70,784 | 4,36,736 | 43.35 |
| **2014-15** | 5,30,225 | 2,34,356 | 2,95,869 | 55.80 |
| **2015-16** | 8,35,650 | 6,63,571 | 1,72,079 | 20.59 |
| **2016-17** | 8,69,165 | 6,74,103 | 1,95,062 | 22.44 |
| **మొత్తము** | **46,77,590** | **30,38,075** | **16,39,515** | **35.05** |

*మూలం: కంపెనీ సమర్పించిన సమాచారం*

[50] విత్తన ఉత్పత్తి విధానం

[51] విత్తన ఉత్పాదన నిష్పత్తి (ఎస్.ఎమ్.ఆర్) అనేది విత్తన పునరుత్పత్తి సామర్థ్యాన్ని తెలియజేస్తుంది

[52] వరి (1 : 80), కందులు (1 : 100), మినుములు (1 : 40), పెసలు (1 : 40) మరియు వేరుశనగ (1 : 8)

* చూపబడిన గణాంకాలు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించినవి;

పై పట్టికను గమనించినట్లయితే, సర్టిఫైడ్ విత్తనాల ఉత్పత్తి లక్ష్యాలను ఏ సంవత్సరాలలోను కంపెనీ సాధించలేదు. లక్ష్య సాధనలో లోటు శాతం 20.59 నుంచి 55.80 మధ్యలో ఉన్నది.

సర్టిఫైడ్ విత్తనాల ఉత్పత్తి లక్ష్య సాధనలో లోటుకు ఆపాదించిన ముఖ్య కారణాలను తనిఖీలో గమనించినవి ఏమనగా:

(i) కంపెనీ విత్తన ఉత్పత్తిదారుల డేటాబేస్[53] ను నిర్వహించని కారణంగా, తగినన్ని బ్రీడర్ మరియు ఫౌండేషన్ విత్తనాలు విత్తన ఉత్పత్తిదారులకు పంపిణి చేయబడలేదు. డేటాబేస్ లేని కారణంగా, విత్తనాల పంపిణీని తగిన ప్రణాళికతో చేయుటకు వీలుపడలేదు. 3,024.74 క్వింటాళ్ల బ్రీడర్ విత్తనాలను మరియు 39,684.38 క్వింటాళ్ల ఫౌండేషన్ విత్తనాలను కంపెనీ ఉపయోగ పడవని నిర్ధారించినట్లు గమనించడమైనది. బ్రీడర్ విత్తనాల ఉత్పత్తి అనేది శ్రమతో కూడినది మరియు ప్లాంట్ బ్రీడర్ యొక్క పర్యవేక్షణ అవసరం కాబట్టి అటువంటి బ్రీడర్ విత్తనాలను ఈ విధంగా వృధాచేయడం మరియు అనర్హం చేయడం అనేది తీవ్రమైన విషయంగా పరిగణించవలెను. బ్రీడర్ మరియు ఫౌండేషన్ విత్తనాల అనర్హత ఫౌండేషన్ మరియు సర్టిఫైడ్ విత్తనాల ఉత్పత్తిపైనేగాక తుదకు వివిధ రకాల పంటల ఉత్పత్తిపై కూడా చూపుతుంది;

(ii) ఉత్పత్తి లక్ష్యాలను నిర్ణయించేటప్పుడు, భారత ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలతో పోల్చినట్లయితే, కంపెనీ పరిగణలోకి తీసుకున్న ఎస్.ఎం.ఆర్, వరి విత్తనాలకు (1:50) తక్కువగాను, మినుములు (1:100), పెసలు (1:50) మరియు వేరుశెనగ (1:9) విత్తనాలకు ఎక్కువగా ఉన్నవి;

(iii) కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం, ఫౌండేషన్ విత్తనాలను (0.91 లక్షల క్వింటాళ్లు) మరియు సర్టిఫైడ్ విత్తనాలను (3.99 లక్షల క్వింటాళ్లు) విత్తన ఉత్పత్తిదారులు సరఫరా చేయలేదు. విత్తన ఉత్పత్తిదారులు తాము ఉత్పత్తిచేసిన మొత్తం విత్తనాలన్నింటిని స్వీకరించినట్లు కంపెనీ పర్యవేక్షణ చేయలేదు మరియు నిశ్చయించుకొనలేదు. లోటు సరఫరాకు సంబంధించి ఒప్పందంలో జరిమానా నిబంధన ఉన్నప్పటికినీ కంపెనీ, లోటు సరఫరాకు గల కారణాలను మదింపు చేయుటగాని లేక వైఫల్యం చెందిన విత్తన ఉత్పత్తిదారుల విషయంలో జరిమానా నిబంధనను అమలు చేయుటగాని జరగలేదు. దీని వలన ₹565.48[54] కోట్లను (ఫౌండేషన్ మరియు సర్టిఫైడ్ విత్తనాల రెండింతల సేకరణ వ్యయం) వైఫల్యం చెందిన విత్తన ఉత్పత్తిదారుల నుంచి రాబట్టుకొనలేకపోయింది.

**2012-13 నుంచి 2016-17 మధ్య కాలంలో విత్తన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటలో వైఫల్యం, 16.40 లక్షల క్వింటాళ్ల సర్టిఫైడ్ విత్తనాల లోటు ఉత్పత్తికి దారితీసింది.**

53 లభ్యతలో ఉన్న స్థలం, నేల రకం, నీటి పారుదల సౌకర్యాలు మొదలగునవి

54 ఫౌండేషన్ విత్తనాలు (2012-13: ₹ 1.33 కోట్లు; 2013-14: ₹ 2.33 కోట్లు; 2014-15: ₹ 1.84 కోట్లు; 2015-16: ₹7.96 కోట్లు; 2016-17: ₹ 48.31 కోట్లు = ₹ 61.77 కోట్లు) మరియు సర్టిఫైడ్ విత్తనాలు (2012-13: ₹ 30.69 కోట్లు; 2013-14: ₹45.35 కోట్లు; 2014-15: ₹ 18.14 కోట్లు; 2015-16: ₹ 47.56 కోట్లు; 2016-17: ₹ 79.23 కోట్లు = ₹220.97 కోట్లు)

ప్రస్తుతం కంపెనీ బ్రీడర్ మరియు ఫౌండేషన్ విత్తనాలను పూర్తిగా పంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఎగ్జిట్ సమావేశంలో (నవంబరు 2017) తెలియజేసింది. ఎస్.ఎం.ఆర్ ప్రమాణాలు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐ.సి.ఏ.ఆర్) చేత శాస్త్రీయ పద్ధతిలో తయారు చేయబడి మరియు భారత ప్రభుత్వం ప్రకటించినందువలన వాటిని కంపెనీ అనుసరించమని చెప్పినట్లు ప్రభుత్వం తెలియజేసినది. రైతులు ఒప్పందాన్ని సంతకం చేసినందున, విత్తన ఉత్పత్తిదారులు చేసిన విత్తన సరఫరాలోని లోటుకు సంబంధించి ఒప్పందంలోని నిబంధనలను తప్పనిసరిగా పాటించవలెననే విషయాన్ని వారికి తెలియజేయమని, కంపెనీకి ఆదేశించినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. ఒకవేళ తక్కువ సరఫరా లేదా సరఫరా చేయక పోయిన యెడల ఒప్పందం ప్రకారం జరిమానా విధించబడుతుందనే విషయాన్ని రైతులకు తెలియజేయమని కంపెనీకి చెప్పినట్లు ప్రభుత్వం తెలియజేసినది.

### 2.7.1.3 *అవసరమైన విత్తనాల పరిమాణాన్ని అంచనా వేయుటలోను మరియు సరియైన ఉత్పత్తి ప్రణాళిక తయారు చేయుటలో వైఫల్యం*

అవసరమైన రకరకాల విత్తనాల కోసం సి&డి.ఏ సమర్పించిన ఇండెంట్లను కంపెనీ స్వీకరించును. సర్టిఫైడ్ విత్తనాలను పునరుత్పత్తి చేయుటకు ఎంత పరిమాణంలో బ్రీడర్ విత్తనాలను కొనుగోలుచేయవలసి వస్తుందో ముందుగా అంచనా వేయుటకు, ఈ ఇండెంట్లు ఆదర్శమైన ప్రాతిపదికగా దోహదపడును. ప్రోసీజర్ మాన్యువల్[55] (ప్రొడక్షన్ మరియు క్వాలిటీ కంట్రోల్) ప్రకారం ప్రధాన కార్యాలయంలో ఉన్న మార్కెటింగ్ విభాగం, వార్షిక గిరాకీని మదింపు చేయవలసి ఉంటుంది. మదింపు అనేది యూనిట్లు సమర్పించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని జరపాలి. ఈ విధంగా మదింపు చేసుకున్న మార్కెటింగ్ గిరాకీని, వివిధ రకాల విత్తన ఉత్పత్తి ప్రణాళికలు ఖరారు చేయటానికిగాను ప్రొడక్షన్ విభాగానికి తెలియజేయాలి. ప్రోసీజర్ మాన్యువల్ లో నిర్దేశించిన విధానాన్ని కంపెనీ అమలు చేయుటకు ఎటువంటి ప్రయత్నం చేయలేదని తనిఖీలో గమనించడమైనది. నిర్దేశించిన విధానాన్ని అమలు చేయుటకు ప్రయత్నం చేయనందువలన అవసరమైన విత్తన ఉత్పత్తి పరిమాణాన్ని అంచనా వేయుటలో కంపెనీ విఫలమైంది.

అంచనాలు మరియు ఉత్పత్తి ప్రణాళికలు చేయమని కంపెనీకి సలహా ఇచ్చినట్లు ప్రభుత్వం తన సమాధానంలో (అక్టోబరు 2017) తెలిపినది.

## 2.7.2 విత్తన సేకరణలో అనుసరించిన విధానము

### 2.7.2.1 *విత్తన ఉత్పత్తి కొరకు వ్యక్తిగత ఉత్పత్తిదారులతో చేసుకున్న లోపభూయిష్టమైన ఒప్పందాలు*

ఫౌండేషన్/సర్టిఫైడ్ విత్తనాలను ఉత్పత్తి చేయుటకు వ్యక్తిగత ఉత్పత్తిదారులతో ఒప్పందం కుదుర్చుకొనటానికి సంబంధించి ప్రోసీజర్ మాన్యువల్ లో (ప్రొడక్షన్ మరియు క్వాలిటీ కంట్రోల్) పొందుపరిచిన ఒప్పంద[56] స్వరూపం (అగ్రిమెంట్ ఫార్మాట్) లోని కొన్ని ముఖ్యమైన

---

55 ఉత్పత్తి మరియు మార్కెటింగ్ లక్ష్యాలను ఖరారు చేయుటకు మరియు పర్యవేక్షన చేయుటకు అవలంభించు విధానం

56 డిసెంబరు 2010 నుండి అమలులో ఉన్న డిటిసి నెం. ఎఫ్/ప్రొడక్షన్/03/01

నిబంధనలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

- ఉత్పత్తి చేయవలసిన విత్తన రకానికి సంబంధించిన వివరాలు, విత్తన వర్గం (ఫౌండేషన్/ సర్టిఫైడ్), కంపెనీ నుంచి కొనుగోలు చేసిన బ్రీడర్/ఫౌండేషన్ విత్తనాల పరిమాణం మరియు ఉత్పత్తి అయిన తరువాత కంపెనీకి సరఫరా చేయవలసిన ఫౌండేషన్/సర్టిఫైడ్ విత్తనాల పరిమాణం;
- కనీస విత్తన ధ్రువీకరణ ప్రమాణాల ప్రకారం, కంపెనీకి సంబంధించిన విత్తన అధికారి/ జిల్లా మేనేజరు (విత్తనాలు) సాగుచేయు కాలంలో తప్పని సరిగా క్షేత్ర తనిఖీను నిర్వహించి మరియు క్షేత్ర తనిఖీ నివేదికను జారీ చేయవలెను;
- ఒప్పందం యొక్క షెడ్యూలు-1 లోని నిబంధన 4(సి) ప్రకారం, తుది క్షేత్ర తనిఖీ ఆధారంగా అంచనా వేసిన ఉత్పత్తి పరిమాణం లేక ఒప్పందంలోని షెడ్యూలు 2 నిర్దేశించిన ఉత్పత్తి పరిమాణం, ఈ రెండింటిలో ఏది తక్కువైతే ఆ తక్కువ పరిమాణాన్ని తప్పనిసరిగా ఉత్పత్తిదారుడు కంపెనీకి సరఫరా చేయ వలయును. ఒకవేళ ఉత్పత్తిదారుడు విఫలమైతే అతడు రెండింతలకు సమానమైన సేకరణ ధరను ఆ లోటు సరఫరాకు లెక్కగట్టి నష్టపరిహారం క్రింద కంపెనీకి చెల్లించవలసి ఉంటుంది.

ఎంపిక చేసిన ఐదు యూనిట్లకు సంబంధించి తనిఖీలో గమనించినది ఏమనగా:

(i) రెండు యూనిట్లలో[57] విత్తన ఉత్పత్తిదారులతో కుదుర్చుకున్న ఒప్పందాలలో ఒప్పంద స్వరూపంలో నిర్దేశించిన వివరాలను[58] నమోదు చేయలేదు. ఇంకనూ ఒప్పందం చేసుకున్న తేదీని కూడ పేర్కొనబడలేదు. విజయవాడ యూనిట్, 2016-17లో విత్తన ఉత్పత్తిదారులతో ఏమాత్రం ఒప్పందాలను కుదుర్చుకొనలేదు.

(ii) రెండు యూనిట్లలో[59] క్షేత్ర తనిఖీ నివేదికలు విత్తన ఉత్పత్తిదారులచే సంతకం చేయబడలేదు మరియు ఒక యూనిట్లో (విజయవాడ) క్షేత్ర తనిఖీ నివేదికలు విత్తన అధికారిచే సంతకం చేయబడలేదు. రెండు యూనిట్లలో[60], మాన్యువల్ లో నిర్దేశించిన విధంగా క్షేత్ర తనిఖీలు నిర్వహించబడలేదు. మినుములకు (రబీ సీజన్ 2016-17) సంబంధించి ప్రథమ మరియు ద్వితీయ క్షేత్ర తనిఖీల మధ్య వ్యవధి, మాన్యువల్ లో నిర్దేశించినట్లు 20 నుంచి 30 రోజులు పాటించవలసి ఉండగా, విజయవాడ యూనిట్లో ఒక రోజు వ్యవధిలో నిర్వహించబడినాయి. క్షేత్ర తనిఖీలు లేనందువలన, సర్టిఫైడ్ విత్తనాల నాణ్యత, నిర్దేశించిన ప్రమాణాలకు తగినట్లు ఉంటుందని చెప్పలేము.

మాన్యువల్లో నిర్దేశించిన విధానమును అనుసరించపోవటానికి గల కారణాలను ఎక్కడ నమోదు చేయలేదు.

---

57 శ్రీకాళహస్తి మరియు తణుకు

58 పంట రకం, ఉత్పత్తి తరువాత సరఫరా చేయవల్సిన విత్తన పరిమాణం మరియు విత్తన ఉత్పత్తిదారు సంతకం మరియు కంపెనీ ప్రతినిధి సంతకం

59 తణుకు మరియు విజయవాడ

60 తణుకు మరియు విజయవాడ

తనిఖీలో గమనించిన అంశాలకు అనుగుణంగా విత్తన ఉత్పత్తిదారులతో చేసుకున్న ఒప్పందాలను మరియొకసారి పరిశీలించి, లోపాలు ఏమైనా ఉన్నట్లైతే కంపెనీ, నష్టానికి తావివ్వకుండా సరిదిద్దుతుందని ప్రభుత్వం తన సమాధానంలో తెలియజేసింది (అక్టోబరు 2017).

### 2.7.2.2 *విత్తనాలను విత్తన ఉత్పత్తిదారుల ద్వారా సేకరించుటలో అసమర్థత*

కంపెనీ విత్తనాలను వ్యక్తిగత ఉత్పత్తిదారుల ద్వారా ఉత్పత్తి చేయుచున్నది. వారిలో కొంతమంది కంపెనీలో వాటాకలిగిన ఉత్పత్తిదారులు. ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు వ్యక్తిగత ఉత్పత్తిదారులతో సంబంధాలను మెరుగుపరచుటకు ప్రయత్నాలు చేయవలెనని కంపెనీకి బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సలహా ఇచ్చినది (జూన్ 2012).

కంపెనీ, బోర్డు డైరెక్టర్ల ఆమోదంతో (నవంబరు 2013) విత్తన ఉత్పత్తి (వేరుశెనగ మరియు పప్పు ధాన్యాలు) నిర్వాహకుల[61] ద్వారా చేపట్టినది. విత్తన ఉత్పత్తిలో 50 శాతం వ్యక్తిగత ఉత్పత్తిదారుల ద్వారా మరియు మిగిలిన 50 శాతం నిర్వాహకుల ద్వారా చేపట్టాలని బోర్డు ప్రతిపాదించింది. ఇంకను, 50 శాతం కంటే ఎక్కువ విత్తన ఉత్పత్తిని వ్యక్తిగత ఉత్పత్తిదారులకు అప్పగించే ప్రాధాన్యతను కూడా తెలియజేసింది. విత్తన ఉత్పత్తిదారులు మరియు నిర్వాహకుల ద్వారా చేపట్టిన ఉత్పత్తి వివరాలను పట్టిక 2.3లో ఇవ్వబడినవి:

*పట్టిక 2.3: విత్తన ఉత్పత్తిదారులు మరియు నిర్వాహకుల ద్వారా చేపట్టిన విత్తన ఉత్పత్తి వివరాలను చూపే నివేదిక*

*(పరిమాణం లక్షల క్వింటాళ్లలో)*

| సంవత్సరం | సర్టిఫైడ్ విత్తనాల ఉత్పత్తి | | సర్టిఫైడ్ విత్తనాల మొత్తం ఉత్పత్తి | ఉత్పత్తి శాతం | |
|---|---|---|---|---|---|
| | వ్యక్తిగత విత్తన ఉత్పత్తిదారుల ద్వారా | విత్తన నిర్వాహకుల ద్వారా | | వ్యక్తిగత విత్తన ఉత్పత్తిదారుల ద్వారా | విత్తన నిర్వాహకుల ద్వారా |
| **2012-13*** | 7.68 | 1.27 | 8.95 | 85.81 | 14.19 |
| **2013-14*** | 5.30 | 0.41 | 5.71 | 92.82 | 7.18 |
| **2014-15** | 2.29 | 0.06 | 2.35 | 97.45 | 2.55 |
| **2015-16** | 2.89 | 3.74 | 6.63 | 43.59 | 56.41 |
| **2016-17** | 2.57 | 4.17 | 6.74 | 38.13 | 61.87 |
| **మొత్తము** | **20.73** | **9.65** | **30.38** | **68.24** | **31.76** |

*మూలం: కంపెనీ సమర్పించిన సమాచార*

* గణాంకాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవి

పై వివరాలను గమనించినట్లైతే, వ్యక్తిగత విత్తన ఉత్పత్తిదారులతో పోల్చగా, మొత్తం ఉత్పత్తిలో విత్తన నిర్వాహకుల ద్వారా ఉత్పత్తి చేసిన విత్తనాలు 2.55 శాతం (2014-15) నుండి 61.87 శాతంకు *(2016-17)* పెరిగినది. విత్తన నిర్వాహకుల ద్వారా ఉత్పత్తి చేపట్టి వ్యక్తిగత విత్తన ఉత్పత్తిదారులను నష్టపరచడం బోర్డు యొక్క ఆదేశాలకు విరుద్ధం.

61 నిర్వాహకులు, ప్రైవేట్ విత్తన ఉత్పత్తి కంపెనీలు

ఇంకను గమనించినది ఏమనగా, 2015-16 మరియు 2016-17 సంవత్సరాలలో శనగ విత్తనాల మొత్తం ఉత్పత్తిలో క్రమంగా 90 మరియు 84 *శాతం*, వేరుశెనగ విత్తనాల మొత్తం ఉత్పత్తిలో క్రమంగా 96 మరియు 88 *శాతం* నిర్వాహకుల ద్వారా జరిగినది. ఇది బోర్డు ఆమోదించిన ప్రమాణాలకు (50 శాతం) విరుద్ధంగా ఉన్నది.

అందువలన, వ్యక్తిగత విత్తన ఉత్పత్తిదారులను ప్రోత్సహించుటనే ఉద్దేశాన్ని నిర్ధారించలేకపోయింది.

వేరుశెనగ మరియు శనగ విత్తనాల ఉత్పత్తికి మరియు ఉత్పత్తి కార్యక్రమం ద్వారా విత్తనాలను ఎక్కువగా సేకరించుటకు తగిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం తన సమాధానం లో తెలిపినది. నిర్వాహకుల ద్వారా ఉత్పత్తిని నిర్మూలించుటకు కమ్యూనిటీ మేనేజెడ్ సీడ్ సిస్టమ్ ను ఇప్పుడు అమలు చేయుచున్నామని, ప్రభుత్వం ఎగ్జిట్ సమావేశంలో (నవంబరు 2017) తెలిపినది.

### 2.7.2.3 *విత్తన ఉత్పత్తికి నిర్వాహకులతో చేసుకున్న లోపభూయిష్టమైన ఒప్పందాలు*

(ఎ) ప్రొసీజర్ మాన్యువల్ (ప్రొడక్షన్ మరియు క్వాలిటీ కంట్రోల్) ప్రకారం, విత్తన ఉత్పత్తి నిర్వాహకులతో చేసుకొనే ఒప్పందాలు, తప్పని సరిగా ఈ క్లాజులు[62] కల్గిఉండి కేటాయించిన ఉత్పత్తికి, సేకరణ ఉత్పత్తి వ్యయంలో 5 *శాతం*నకు సమానంగా విత్తన నిర్వాహకుడు తప్పని సరిగా చెల్లించేటట్లు నిర్దేశించవలెను. (i) విత్తన ఉత్పత్తిని కేటాయించు సమయంలో, ధరావత్తు సొమ్మును (ఇ.ఎం.డి), గత సంవత్సరపు సేకరణ ధర ఆధారంగా కంపెనీకి, నిర్వాహకుడు చెల్లించవలెను. (ii) ఉత్పత్తి కేంద్రంలో పొందిన సగటు దిగుబడి ఆధారంగా, ఆశించిన ఉత్పత్తిలో కనీసం 90 *శాతం*ను నిర్వాహకుడు అందజేసే హామీ, అలా జరగని పక్షంలో, స్వీకరించిన ఇ.ఎం.డిని, కంపెనీ జప్తుచేస్తుంది.

2014-15 నుండి 2016-17 మధ్య కాలంలో, విత్తన సేకరణకోసం, విత్తన నిర్వాహకులతో చేసుకొన్న ఒప్పందాలను, మచ్చు తనిఖీలో పరిశీలించగ, ఈ విషయాలు వెల్లడి అయినాయి: (i) వేరుశనగ విత్తనాల ఉత్పత్తి కోసం, 2014-15లో నిర్వహకులతో కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం, ఇఎండిని, గత సంవత్సరం/సీజన్ లో ఉన్న సేకరణ ధరలో 2 *శాతం*గాను లేక ₹ 5.00 లక్షలు, ఈ రెండింటిలో ఏది ఎక్కువైతే, ఆ మొత్తాన్ని అడ్వాన్సు చెల్లింపుల నుండి తగ్గించవలెను. మాన్యువల్ నిబంధనల ప్రకారం, నిర్దేశించిన ఇఎండి ని ఒప్పందాన్ని కుదుర్చుకునే సమయంలో స్వీకరించవలసి ఉండగా, దానికి విరుద్ధంగా ఇఎండి ని, నిర్వాహకులకు చేయు అడ్వాన్సు చెల్లింపుల నుండి తక్కువ రేటులో తగ్గించుటకు సంబంధించిన క్లాజును అగ్రిమెంట్ లో పొందుపరచటం మాన్యువల్ నిబంధనల ఉల్లంఘనకు దారితీసింది. విత్తనాల సరఫరాకు సమ్మతించి, కంపెనీకి సరఫరా చేయని విత్తన నిర్వాహకుల నుండి కంపెనీ, ఇఎండి క్రింద ₹ 1.66 కోట్ల[63] మొత్తాన్ని వసూలు/స్వీకరించవలసి ఉన్నది. **కంపెనీ, ₹ 1.66 కోట్లను వసూలు చేయకపోవటం వలన ఆ మేరకు నిర్వాహకులకు అనుచిత ప్రయోజనం చేకూర్చినట్లయినది.**

[62] నిర్వాహకులతో చేసుకొనే ఒప్పంద స్వరూపంలోని క్లాజు నెం.13 మరియు 14

[63] 76,052 క్వింటాళ్ళకు x ₹ 4,378.50 ప్రతి క్వింటాళ్ళకు x 5 *శాతం* =₹ 1.66 కోట్లు

(ii) 1.97 లక్షల క్వింటాళ్ల సర్టిఫైడ్ శనగ విత్తనాల ఉత్పత్తి కొరకు, కంపెనీ విత్తన నిర్వాహకులతో ఒప్పందాలను కుదుర్చుకొన్నది (అక్టోబర్ 2015 నుంచి ఆగష్టు 2016). ఇఎండి ని వసూలు చేయుటకు సంబంధించిన క్లాజు ఒప్పందంలో లేక పోవటం, ఒప్పంద స్వరూపానికి విరుద్ధం. విత్తన నిర్వాహకులు 1.08 లక్షల క్వింటాళ్లు సర్టిఫైడ్ విత్తనాలను మాత్రమే సరఫరా చేసినారు. ఒప్పందంలో క్లాజు లేనందు వలన, 5 శాతంనకు సమానంగా, గతసంవత్సరంలో ఉన్న సేకరణ ధరపై లోటు విత్తన సరఫరాకు విలువకట్టి, కంపెనీ ₹ 3.50 కోట్ల ఇఎండి ని వసూలు చేయలేదు. ఈ విధంగా లోపభూయిష్టమైన ఒప్పందాలు కుదుర్చుకోవటం వలన, విత్తన నిర్వాహకులకు అనుచిత ప్రయోజనం ఇవ్వటానికి దారితీసింది.

(బి) వేరుశనగ సర్టిఫైడ్ విత్తనాల ఉత్పత్తి (2015-16 రబీ సీజన్) కోసం, నిర్వాహకులతో కుదుర్చుకున్న ఒప్పందాల[64] ప్రకారం, సరఫరా చేసిన విత్తనాల విలువలో 75 శాతంను, గూడ్సు రిసీట్ నోటు/ఇన్వాయిస్ రిసీట్ వచ్చినట్లు ధ్రువీకరణ పత్రం/డెలివరీ చలాన మొదలగునవి, విత్తన స్టాకును స్వీకరించిన కంపెనీ యూనిట్ల నుంచి వచ్చిన 15 రోజుల లోపు విడుదల చేయవలసి/చెల్లించవలసి ఉంటుంది. సరఫరా చేసిన విత్తనాలపై ఎటువంటి ఫిర్యాదులు, పంపిణీ చేసిన యూనిట్ల నుండి రానప్పుడు మరియు స్టాండర్డ్ లాట్స్ విషయంలో క్వాలిటీ కంట్రోల్ లాబరేటరీ ఫలితాలు వచ్చిన తర్వాత నిర్ధారణ చేసుకున్న 60 రోజుల లోపల మిగిలిన 25 శాతం మొత్తాన్ని విడుదల చేయవలసి/చెల్లించవలసి ఉంటుంది.

కంపెనీ, 2.49 లక్షల క్వింటాళ్ల వేరుశనగ సర్టిఫైడ్ విత్తనాలను స్వీకరించినట్లు (ఏప్రిల్ 2016 నుండి జూన్ 2016) తనిఖీలో గమనించటమైనది. కంపెనీ నిర్ణయించిన (మే 2016) కొనుగోలు ధర ప్రతి క్వింటాలుకు ₹ 6,850. ఒప్పందం ప్రకారం, కంపెనీ ₹ 128.12 కోట్లు[65] విడుదల చేయాల్సి/చెల్లించవలసి ఉన్నది. అయినప్పటికీ, కంపెనీ ₹ 161.18 కోట్లు[66] చెల్లించనందువలన, ఒప్పందంలో పొందుపరిచిన నియమనిబంధనలకు విరుద్ధంగా, ₹ 33.06 కోట్ల మేరకు అధిక చెల్లింపులు జరిగినట్లయినది. అధిక చెల్లింపులు చేయుటవలన, కంపెనీకి ₹ 0.75 కోట్ల[67] నివారించగల వడ్డీ నష్టం జరిగినది. అధిక మొత్తాలను విడుదల చేసి, ప్రైవేటు విత్తన నిర్వాహకులకు అనుచిత ప్రయోజనాన్ని చేకూర్చింది.

డిఒఎ ఇచ్చిన ఇండెంట్ల ప్రకారం, వేరుశనగ విత్తనాలను తక్షణం సమకూర్చుటకు మరియు ఉన్న గిరాకీని అందుకోవటానికి గాను ఉత్పత్తి ప్రక్రియను వేగవంతం చేయటానికి, నిర్వాహకులపై వత్తిడి తెచ్చి, వెనువెంటనే విత్తనాలను సమకూర్చటానికి, నిధులను విడుదల చేసినట్లు ప్రభుత్వం తమ సమాధానంలో తెలియజేసింది (అక్టోబర్ 2017). ప్రస్తుతం, కంపెనీ అధిక అడ్వాన్సులను చెల్లించుట లేదని, ప్రభుత్వం, ఎగ్జిట్ సమావేశంలో తెలియజేసింది (నవంబర్ 2017). ఇఎండి ని వసూలు చేయమని మరియు ఒప్పందాన్ని, ప్రక్కదారి పట్టకుండా, అమలు చేయమని కూడా, ప్రభుత్వం కంపెనీకి సలహా ఇచ్చింది.

---

64 ఒప్పందలోని షెరతు నెం.13

65 ప్రతి క్వింటాలుకు కొనుగోలు ధర ₹ 6,850పై 75 *శాతం*

66 ఏప్రిల్ నుండి జూలై 2016

67 7.25 శాతం చొప్పున, అడ్వాన్సు విడుదల చేసిన తేది నుంచి మిగిలిన మొత్తాన్ని తుది పరిష్కారం చేసిన తేది వరకు

అధిక అడ్వాన్సు చెల్లింపులకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన సమాధానం ఆమోదయోగ్యం కాదు. ఎందువలన అంటే, అడ్వాన్సు చెల్లింపులు ఒప్పందంలో పేర్కొన్న నియమ నిబంధనలకు అనుగుణంగా లేవు.

### 2.7.2.4 *సేకరణలో జాప్యం కారణంగా నివారించగల వ్యయం*

2015-16 రబీ సీజన్లో జెజి-11 రకానికి చెందిన శనగ సర్టిఫైడ్ విత్తనాల ఉత్పత్తిని, నిర్వాహకుల ద్వారా, కంపెనీ చేపట్టినది. కంపెనీ, సేకరణ ధరను ప్రతి క్వింటాలుకు ₹ 5,485 గా, మార్చి 2016లో నిర్ణయించింది. ఒప్పందం[68] ప్రకారం, నిర్వాహకులు విత్తనాలను మే 2016 లోపల అందజేయవల్సి ఉన్నది.

కంపెనీ, విత్తన సేకరణను, మే 2016 లోపల పూర్తి చేయుటకు బదులుగా, జులై 2016 లో ప్రారంభించి, ఆగష్టు 2016 వరకు కొనసాగించినట్లు తనిఖీలో గమనించటమైనది. సేకరణలో జాప్యం వలన, కంపెనీ మరల ఖరారు చేసిన అధిక సేకరణ ధరలను ఈ క్రింది పట్టిక 2.4 లో చూపటమైనది:

*పట్టిక 2.4. 2015-16 రబీ సీజన్లో శనగ విత్తనాల సేకరణకు నిర్ణయించిన ధర*

| ధరల నిర్ణయం కమిటీ సమావేశపు తేదీలు | నిర్ణయించిన ధర ప్రతి క్వింటాలుకు (₹) | సేకరించిన పరిమాణం (క్వింటాళ్లలో) | మార్చి 2016 తో పోల్చినట్లయితే ధరల వ్యత్యాసం (₹) | అదనపు వ్యయం (₹ కోట్లలో) |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5(కాలమ్.3x కాలమ్.4) |
| 03-03-2016 | 5,485 | లేదు | లేదు | లేదు |
| 25-07-2016 | 9,357 | 28,411.75 | 3,872 | 11.00 |
| 19-08-2016 | 8,930 | 76,989.25 | 3,445 | 26.52 |
| 14-09-2016 | 8,486 | 2,392.50 | 3,001 | 0.72 |
| మొత్తము | | | | **38.24** |

విత్తన సేకరణలో జాప్యం కారణంగా, ₹38.24 కోట్ల అదనపు వ్యయానికి దారితీసింది. విత్తన సేకరణలో జాప్యానికి గల కారణాలను దస్త్రాలలో నమోదు చేయలేదు.

శనగ విత్తనాల సేకరణ ధరను, పంట అధికంగా లభించు నూర్పిడి సమయంలో అనగా మార్చి 2016లో నిర్ణయించినట్లు ప్రభుత్వం తమ సమాధానంలో తెలియజేసినది (అక్టోబర్ 2017). శనగ విత్తనాల మార్కెట్ ధరలు విపరీతంగా పెరగటం వలన మరియు బఫర్ సీడ్ స్టాకింగ్ ఆపరేషన్స్ మార్గదర్శకాల ప్రకారం, సేకరణ ధరలను కాలానుసారంగా, జులై 2016 నుండి ఆగష్టు 2016 మధ్య కాలం లో నిర్ణయించినట్లు కూడా ప్రభుత్వం తెలియజేసింది.

ప్రభుత్వం సమర్పించిన సమాధానం ఆమోదయోగ్యం కాదు, ఎందువలన అంటే, నిర్వాహకుల నుండి అంగీకరింపబడిన విత్తన పరిమాణాన్ని మే 2016 లోపల సేకరించుటలో కంపెనీ విఫలమైనందు వలన అధిక సేకరణ ధరలను చెల్లించటం జరిగినది. విత్తన సేకరణలో జాప్యమునకు సంబంధించి ఎటువంటి సమాధానం రాలేదు.

68 నిర్వాహకులతో కుదుర్చుకొన్న ఒప్పందంలోని క్లాజు నెం.4

### 2.7.2.5 *సప్లై ఆర్డర్ ల జారీ లో జాప్యం ఫలితంగా సంభవించిన నివారించగల అధిక వ్యయం*

ప్రోసీజరల్ మాన్యువల్[69] (మార్కెటింగ్ డివిజన్) ప్రకారం, కంపెనీ, సరఫరాదారులతో తప్పనిసరిగా ఒప్పందం కుదుర్చుకొనవలెను మరియు వి.సి.&ఎం.డి ఆమోదం లభించిన తర్వాత, సప్లై ఆర్డర్లను జారీ చేయవలెను. కంపెనీ, వాడుకలో మాత్రం, సంప్రదింపుల ద్వారా నిర్ణయించిన ధరలను ప్రభుత్వ ఆమోదం కోసం నివేదిస్తుంది.

ఇండెంట్ల ఆధారంగా రెండు రకాల సర్టిఫైడ్ విత్తనాల సేకరణ కోసం బహిరంగ మార్కెట్ నుండి కంపెనీ, టెండర్లను ఆహ్వానించింది. అవి ఏమనగా, పెసర విత్తనాలు, శనగ విత్తనాలు. సరఫరాదారుల నుంచి వచ్చిన ఆఫర్ లు ఆరు నెలల పాటు చెల్లుబాటులో ఉన్నవి.

(i) పెసర మరియు శనగ విత్తనాలకు సంబంధించి, ధరల పెరిగిన దృష్ట్యా, సరఫరాదారులు విత్తనాలను సంప్రదింపుల ద్వారా నిర్ణయించిన ధరలకు సరఫరా చేయలేమని, తమ అశక్తతను కంపెనీకి, క్రమంగా అక్టోబరు 2015 మరియు అక్టోబరు 2016 తెలియజేసినారు. పెసల విత్తనాల విషయంలో కంపనీ మరల కొత్త టెండర్ లను ఆహ్వానించింది (నవంబర్ 2015) మరియు శనగల విషయంలో సరఫరాదారులతో మరల సంప్రదింపులు చేసింది (అక్టోబర్ 2016). ప్రారంభ టెండర్లో ఖరారు చేసిన ధరలు, మరియు రిటెండర్/మరల సంప్రదింపుల ద్వారా పొందిన ధరల వివరాలను ఈ క్రింది పట్టిక నంబరు 2.5 లో పొందు పరచటం జరిగింది:

*పట్టిక 2.5: అధిక ధరలకు సేకరించిన విత్తనాల వివరాలు చూపే నివేదిక*

| క్రమ సంఖ్య | విత్తనం పేరు | టెండరు తేది | ఖరారు చేసిన ధర ప్రతి క్వింటాలుకు (₹) | సవరించిన సంప్రదింపుల/ రిటెండర్ ధర (₹) | అధిక ధరలకు సేకరించిన పరిమాణం (క్వింటాళ్ళలో) | అదనపు వ్యయం (₹ కోట్లలో ) |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7=(5-4)*6 |
| 1 | పెసర | జూలై 2015 | 8,500 | 10,500 | 6,869.60 | 1.37 |
| 2 | శనగ | ఆగస్టు 2016 | 9,800 | 11,000 | 8,889.75 | 1.07 |
| మొత్తము | | | | | | 2.44 |

దీనికి సంబంధించి, తనిఖీలో గమనించినది ఏమనగా:

- పెసల సర్టిఫైడ్ విత్తనాల ధరలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆగస్టు 2015లో ఆమోదించింది. కంపెనీ సప్లై ఆర్డర్ లను జారీ చేయలేదు, కాని, నవంబరు 2015లో రిటెండర్ ను చేపట్టినది. సప్లై ఆర్డర్ లను జారీ చేయక పోవటానికి గల కారణాలను దస్త్రాలలో నమోదు చేయలేదు.
- శనగ విత్తనాలకు, టెండర్ ఆహ్వానించే రోజున మార్కెట్లో ఉన్న ధర క్వింటాలుకు ₹ 7,800 అని మరియు మార్కెట్ ధరలు తగ్గు ముఖం పట్టుటకు అవకాశం ఉందని చెప్తూ, డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్, కంపెనీని రీటెండర్ కు పొమ్మని సలహా ఇచ్చినారు (ఆగస్టు 2016). అయినప్పటికీ, కంపెనీ రీటెండర్ కు ఉపక్రమించక, ఇంకొకసారి

69 ప్రోసీజర్ మాన్యువల్ (మార్కెటింగ్ విభాగం)లోని పేరా 4.9

సరఫరాదారులతో సంప్రదింపులు చేపట్టి, ప్రారంభపు సంప్రదింపుల ధరకంటే, అధిక ధరలకు, శనగ విత్తనాలను సేకరించింది. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించక పోవటానికి గల కారణాలను, దస్త్రాలలో నమోదు చేయలేదు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలను పాటించక పోవడం వలన మరియు అధిక ధరలకు విత్తనాలను సేకరించటం వలన ₹ 2.44 కోట్ల అదనపు వ్యయానికి దారితీసింది.

టెండర్ లోని నియమనిబంధనలను అమలు చేస్తామని ప్రభుత్వం ఎగ్జిట్ సమావేశం (నవంబరు 2017) లో తెలియజేసినది. ధరల పెంపుదలకు సంబంధించి టెండర్ దారుల అభ్యర్థనలను ప్రస్తుత సంవత్సరంలో అనుమతించబోమని కూడా తెలియజేసినది.

### 2.7.2.6 *నివారించగల అధిక సేకరణ*

అనంతపురం జిల్లాలోని రైతులకు గవార్ గమ్ విత్తనాలను ఖరీఫ్ సీజన్ 2016లో పంపిణీ చేయుటకు గాను, సి&డిఎ, కంపెనీని 400 క్వింటాళ్ళ గమ్ జిగురు విత్తనాలను సమకూర్చమని ఆదేశించారు. అయిననూ కంపెనీ, క్వింటాళ్ళ ధర ₹ 9,500 చొప్పున ₹ 56.39 లక్షల విలువగల 593.60 క్వింటాళ్ళ గవార్ గమ్ విత్తనాలను ఎన్.ఎస్.సి.ఎల్ నుండి సేకరించింది. ఈ విత్తనాలను అనంతపురము యూనిట్ కు బట్వాడా చేయబడినవి మరియు కంపెనీ, ₹ 1.78 లక్షలను నిర్వహణ ఖర్చుల క్రింద వ్యయం చేసినది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, అమ్మకపు ధరను ₹9,800గా ఆమోదించింది మరియు 50 *శాతం* సబ్సిడీని అనుమతించింది. కంపెనీ, 24.32 క్వింటాళ్ళను మాత్రమే అమ్మగా మిగిలిన ₹ 55.79 లక్షల విలువగల 569.28 క్వింటాళ్ళ విత్తనాలు స్టోరేజీ గోడౌన్ లో ఉండిపోయినవి (అక్టోబరు 2017).

కంపెనీ, ప్రప్రథమంగా, గవార్ గమ్ విత్తనాల సేకరణ చేపట్టినప్పటికీ, మార్కెట్ గిరాకీని, మదింపు చేయలేదని మరియు రైతులు ఉత్పత్తి చేసిన విత్తనాలను తిరిగి కొనుగోలు చేయు ఏర్పాటును గురించి సి&డిఎ నుంచి ఎటువంటి సమాచారాన్ని తెలుసుకొనలేదు. ప్రయోగాత్మకంగా మరియు కన్సైన్మెంట్ ఆధారంగా, కనిష్ట స్థాయిలో విత్తన సేకరణ మరియు సమకూర్చు ఏర్పాట్లు చేయుటకు గల అవకాశాలను కంపెనీ అన్వేషించ లేదు. ఆ విధంగా, కంపెనీ మాన్యువల్ లో నిర్దేశించిన విధానాన్ని అనుసరించనందువలన మరియు ఇండెంట్లలో పేర్కొన్న పరిమాణం కంటె ఎక్కువ పరిమాణాన్ని సేకరించినందువలన కంపెనీ నిధులు ₹ 55.79 లక్షలు స్తంభించబడినట్లు మరియు అనవసరంగా నిల్వ స్థలాన్ని ఆక్రమించినట్లు గమనించటమైనద.

కంపెనీ, గవార్ గమ్ విత్తనాలను, సి&డిఎ ఆదేశాల మేరకు సేకరించినట్లు ప్రభుత్వం తమ సమాధానంలో తెలియజేసినది (అక్టోబర్ 2017). క్రొత్త పంట కావడంచేత మరియు ఈ పంటకు ఆచరించవలసిన వ్యవసాయ పద్ధతులు తెలియక పోవటం వలన, అనంతపురము లోని రైతులు, వీటిపై మొగ్గు చూపలేదని కూడా ప్రభుత్వం తమ సమాధానంలో తెలియజేసినది.

ప్రభుత్వ సమాధానం ఆమోద యోగ్యం కాదు. ఎందువలనంటే కంపెనీ గవార్ గమ్ విత్తనాల నిర్వహణ ప్రప్రథమంగా చేపట్టింది. ఈ కొత్త విత్తనాలను అధిక పరిమాణంలో సేకరించేముందు, మార్కెట్ గిరాకీని ముందుగా మదింపు చేయవలసి వున్నది. విత్తనాలను

కోరిన పరిమాణం కంటే అధికంగా సేకరించుట వలన కాలక్రమేణ వాటి యొక్క శక్తి మరియు అంకురోత్పత్తి సామర్థ్యాన్ని కోల్పోవటం వలన, ₹ 55.79 లక్షల నష్టానికి దారితీస్తుంది.

### 2.7.2.7 *సేకరణ ధర నిర్ణయం*

ప్రొసీజర్ మాన్యువల్[70] (ప్రొడక్షన్ మరియు క్వాలిటీ కంట్రోల్) ప్రకారం, గుర్తిపబడిన విత్తన ఉత్పత్తిదారుల నుండి సేకరించవలసిన విత్తనాల సేకరణ ధరలను, ధర నిర్ణయ ఉప కమిటి[71] చేత నిర్ణయించబడుతుంది. ప్రముఖ అగ్రికల్చరల్ మార్కెటింగ్ కంపెనీలలో (ఎ.ఎం.సి.లు) ఆ విత్తన రకానికి ప్రస్తుతం ఉన్న[72] వేటేడ్ యావరేజ్ అధిక ధరను లేక ఆ రకం విత్తనానికి, భారత ప్రభుత్వం ప్రకటించిన కనీసపు మద్దతు ధర (ఎం.ఎస్.పి), ఈ రెండింటిలో ఎక్కువగా ఉన్న ధరను, వాడుకలో క్లీన్ సీడ్ సేకరణ ధరగా, కంపెనీ పరిగణిస్తుంది. ఆ ధరకు, కంపెనీ ఇన్సెంటివ్ ను[73] కూడా జోడించి, తుది సేకరణ ధరను నిర్ణయిస్తుంది.

ధర నిర్ణయ వివరాలను తనిఖీ పరిశీలన చేయగా వెల్లడి అయిన విషయాలు ఏమనగా, కంపెనీ, ఇన్సెంటివ్ ను వరి విత్తన రకాలకు 20 నుండి 25 *శాతంనకు* (డిసెంబర్ 2012) మరియు పెసర విత్తన రకాలకు 16 నుండి 20 *శాతంనకు* ఖరీఫ్ సీజన్ 2012 నుండి సవరించింది. ఇంకను, వరి రకాలకు 30 *శాతంనకు* మరియు పప్పు ధాన్యాలకు 20 *శాతంనకు* సవరించింది (నవంబర్ 2013).

విత్తన ఉత్పత్తి దారులు చేసిన అదనపు వ్యయాన్ని ఎటువంటి విశ్లేషణ చేయకుండ, మరియు ఈ అదనపు వ్యయం ఇన్సెంటివ్ పెంపుదలకు అవసరం అవుతుందో లేదో బేరీజు వేసుకొనకుండ, విత్తన ఉత్పత్తి దారుల డైరెక్టర్ ల విజ్ఞాపన మేరకు, ఒక సంవత్సరం లోపల, కంపెనీ, ఇన్సెంటివ్ పెంపుదల కోసం సవరణ చేసినట్లు తనిఖీలో గమనించట మైనది. మచ్చు తనిఖీ లో వెల్లడి అయినది ఏమనగా, 2013-14 మరియు 2014-15 సంవత్సరాలలో, కంపెనీ, 6.74 లక్షల క్వింటాళ్ళ సర్టిఫైడ్ విత్తనాలను సేకరించింది మరియు 25 *శాతం* ఇన్సెంటివ్ ను జోడించగా, మొత్తం సేకరణ విలువ ₹ 118.98 కోట్లు గా మరియు 30 *శాతం* ఇన్సెంటివ్ తో, దాని సేకరణ విలువ ₹ 123.74 కోట్లు గా ఉండినది. ఇన్సెంటివ్ పెంపుదల కారణంగా, కంపెనీ పై ₹ 4.76 కోట్ల అదనపు ఆర్థిక భారం పడింది. ఇన్సెంటివ్ లో పెంపుదల సవరణ చేయుటవలన, అధిక అమ్మకపు ధరను ఖరారు చేయుటకు కూడా దారి తీయటమే కాకుండా, ఈ అధిక ధర పోటీకి వీలుపడలేదు. తెలంగాణా రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ లిమిటెడ్ అయినను, పోటీకి అనుకూలమైన అమ్మకం ధరను నిర్ణయించే ఉద్దేశ్యంతో మరియు

---

70 సేకరణ మరియు అమ్మకపు ధరలను ఖరారు చేయుటకు నిర్దేశించిన విధానం

71 ధరల నిర్ణయ ఉప కమిటిలో విసి&ఎమ్.డి ఛైర్మెన్ గాను, ఎడిషనల్ సెక్రెటరీ (ఆర్థిక విభాగం), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సి&డిఏ నామిని, రీజినల్ మేనేజర్ (ఎన్.ఎస్.సి.ఎల్) మరియు విత్తన ఉత్పత్తిదారుల డైరెక్టర్లు సభ్యులుగా కలరు

72 ధరల నిర్ణయ ఉప కమిటి సమావేశానికి 30 రోజుల ముందుగా ఉన్న కాలంలో విత్తన ఉత్పత్తి యూనిట్లు కేంద్రాలలో ఉన్న మార్కెట్ ధరలను డైరెక్టరేట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ మార్కెటింగ్ ద్వారా

73 విత్తన ఉత్పత్తిదారులు ఫౌండేషన్ విత్తనాలపై చేసిన అదనపు వ్యయం, విత్తన ధృవీకరణ సంస్థకు చెల్లించిన రిజిస్ట్రేషన్ మరియు తనిఖీ ఖర్చులు, రఫింగ్ ఛార్జీలు, ప్రొసెస్ తిరస్కరణ & నష్టాలు మరియు రవాణా ఛార్జీల వంటి (వ్యవసాయ క్షేత్రం నుండి కంపెనీ ప్రొసెసింగ్ ప్లాంట్ వరకు) మొత్తం ఖర్చులపై శాతంగా లెక్కించబడును

రైతులకు విత్తనాలను సహేతుక/సరసమైన ధరలకు లభింపచేయాలని, వరి విత్తన రకాలపై ఇచ్చే ఇన్సెంటివ్ ను 30 శాతం నుండి 25 శాతంనకు, జూన్ 2016లో తగ్గించింది.

ధరల నిర్ణయము శాస్త్రీయ పద్ధతిలో ఖరారు చేస్తామని, కంపెనీ, ఎగ్జిట్ సమావేశంలో (నవంబర్ 2017) హామీ ఇచ్చింది.

## 2.7.3 నిల్వ మరియు విత్తన శుద్ధి

### *2.7.3.1 నిల్వ సౌకర్యాలు*

ఏప్రిల్ 1, 2012 నాటికి, కంపెనీ 2.11 లక్షల చదరపు అడుగుల సామర్థ్యం గల సొంత గోడౌన్లను, 5 జిల్లాలలో[74] విత్తన నిల్వ చేయుటకు కలిగి ఉన్నది. కంపెనీ యొక్క వార్షిక నివేదిక[75] ప్రకారం అవసరమైన నిల్వ సామర్థ్యం 7.00 లక్షల చదరపు అడుగులుగా ఉన్నది.

2012-13 నుండి 2016-17 మధ్య కాలంలో అవసరమైన నిల్వ సామర్థ్యము, వాస్తవముగా కలిగి ఉన్న నిల్వ సామర్థ్యం,పెంచిన సామర్థ్యంను పట్టిక 2.6 తెలుపుతున్నది;

*పట్టిక 2.6: అవసరమైన మరియు పెంచిన నిల్వ సామర్థ్యం ను చూపు పట్టిక*

***(లక్షల చదరపు అడుగులలో)***

| వివరాలు | 2012-13 | 2013-14 | 2014-15 | 2015-16 | 2016-17 |
|---|---|---|---|---|---|
| అవసరమైన సామర్థ్యం | లభించలేదు | లభించలేదు | 7.00 | 7.00 | 7.00 |
| ప్రారంభపు సామర్థ్యం | 2.11 | 2.11 | 2.11 | 2.63 | 3.23 |
| పెంచిన సామర్థ్యం | 0.00 | 0.00 | 0.52 | 0.60 | 0.00 |
| ముగింపు సామర్థ్యం | 2.11 | 2.11 | 2.63 | 3.23 | 3.23 |
| కొరత | లభించలేదు | లభించలేదు | 4.37 | 3.77 | 3.77 |
| కొరత శాతం | లభించలేదు | లభించలేదు | 62 | 54 | 54 |

*మూలం: కంపెనీ ఇచ్చిన సమాచారం.*

పై పట్టిక నుండి గమనించినది ఏమనగా, ఐదు సంవత్సరాల కాలపరిమితిలో కేవలం 1.12 లక్షల చదరపు అడుగుల (0.52 ల.చ.అ. (2014-15) ప్లస్ 0.60 ల.చ.అ. (2015-16)) నిల్వ సామర్థ్యము మాత్రమే పెరిగినది. అందువలన 31 మార్చి 2017 నాటికి అవసరమైన నిల్వ సామర్థ్యంలో ఇంకనూ 3.77 లక్షల చదరపు అడుగుల (54 శాతం) కొరత ఉన్నది. అక్టోబర్ 2017 నాటికి ఐదు జిల్లాలలో[76] కంపెనీ తన సొంత గోడౌన్లను కలిగి ఉండలేదు. తనిఖీలో గమనించినది ఏమనగా, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా నిల్వ సామర్థ్యాన్ని పెంచుటకు కంపెనీకి పటిష్టమైన ప్రణాళిక లేదు.

భూముల కేటాయింపు జరిగిన తర్వాత, అవసరమునకు తగిన గోడౌన్లను కంపెనీ నిర్మిస్తుందని ప్రభుత్వం తెలియజేసినది (అక్టోబర్ 2017).

---

74 పశ్చిమ గోదావరి, కృష్ణ, చిత్తూరు, అనంతపురము మరియు కర్నూలు

75 2014-15 వార్షిక నివేదిక

76 విశాఖపట్నం, తూర్పు గోదావరి, గుంటూరు, ప్రకాశం మరియు కడప

### *2.7.3.2 గోడౌన్ల నిర్మాణము*

2009 నుండి 2011 మధ్య కాలంలో కంపెనీ ఆంధ్రప్రదేశ్ లో 6.49 లక్షల[77] చదరపు అడుగుల నిల్వ సామర్థ్యం పెంపుదలకుగాను వివిధ కేంద్ర పథకాల క్రింద ప్రతిపాదనలు చేసింది. అవి ఏమనగా, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్.కె.వి.వై), సెంట్రల్ సెక్టార్ స్కీమ్ (సి.ఎస్.ఎస్.), సీడ్ బ్యాంక్ స్కీమ్ (ఎస్.బి.ఎస్) మరియు అడిషనల్ సెంట్రల్ అసిస్టెన్స్ (ఎ.సి.ఎ). ఈ నాలుగు స్కీమ్ ల గ్రాంట్ల[78] ఆధారంగా వాస్తవంగా ప్రతిపాదించిన మొత్తం గోడౌన్ల నిర్మాణ సామర్థ్యం 3.78 లక్షల చదరపు అడుగులుగా ఉన్నది. పొందిన గ్రాంట్లలో కంపెనీ కొంత నిర్దేశిత మొత్తాన్ని గోడౌన్ల నిర్మాణానికి కేటాయించినది. ఈ పథకాల క్రింద ప్రతిపాదించిన గోడౌన్ల నిర్మాణం మరియు నిర్మించిన గోడౌన్ల వివరాలను ఈ క్రింది పట్టిక 2.7లో ఇవ్వబడింది:

*పట్టిక 2.7: వివిధ పథకాల క్రింద గోడౌన్ల నిర్మాణమును చూపు పట్టిక*

| పథకం పేరు | గోడౌన్ల నిర్మాణాన్ని ప్రతిపాదించిన జిల్లాల సంఖ్య | ప్రతిపాదించిన గోడౌన్ల సంఖ్య | ప్రతిపాదించిన గోడౌన్ల సామర్థ్యం (లక్షల చ.అ లలో) | గ్రాంట్ల నుండి కేటాయించిన మొత్తం (₹ కోట్లలో) | పూర్తిచేసిన గోడౌన్ల సంఖ్య | పూర్తిచేసిన గోడౌన్ల సామర్థ్యం (లక్షల చ.అ లలో) | పూర్తి చేసిన గోడౌన్ల కొరకు ఖర్చు చేసిన మొత్తం (₹ కోట్లలో) |
|---|---|---|---|---|---|---|---|
| ఆర్.కె.వి.వై | 5 | 5[79] | 0.80 | 9.10 | 4 | 0.77 | 6.93 |
| సి.ఎస్.ఎస్ | 2 | 2[80] | 0.33 | 4.00 | 2 | 0.33 | 3.11 |
| ఎస్.బి.ఎస్ | 10 | 15[81] | 2.21 | 26.56 | 1 | 0.20 | 2.17 |
| ఎ.సి.ఎ | 3 | 3[82] | 0.44 | 4.62 | 1 | 0.10 | 0.75 |
| మొత్తము | | 25 | 3.78 | 44.28 | 8 | 1.40 | 12.96 |

*మూలం: కంపెనీ ఇచ్చిన సమాచారం.*

---

[77] 0.80 లక్షల చదరపు అడుగులు (ఆర్.కె.వి.వై), 2.74 లక్షల చదరపు అడుగులు (సి.ఎస్.ఎస్), 2.51 లక్షల చదరపు అడుగులు (ఎస్.బి.ఎస్) మరియు 0.44 లక్షల చదరపు అడుగులు (ఎ.సి.ఎ)

[78] ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు అందిన ₹ 40.42 కోట్లు (ఫిబ్రవరి 2009లో ఆర్.కె.వి.వై క్రింద), ₹ 4.00 కోట్లు (అక్టోబర్ 2009లో సి.ఎస్.ఎస్ క్రింద), ₹ 91.26 కోట్లు (జూలై 2012 నుండి జనవరి 2015 మధ్య ఎస్.బి.ఎస్ క్రింద) మరియు ₹ 11.09 కోట్లు (మే 2012లో ఎ.సి.ఎ క్రింద) నుండి, ప్రాంతాల వారిగా గోడౌన్ల నిర్మాణం కొరకు, కంపెనీ కేటాయింపులను, పట్టిక 2.9లో ఇచ్చిన విధంగా చేసినది

[79] శ్రీకాకుళం (20,000 చ.అ.), విజయనగరం (20,000 చ.అ.), కదిరి (అనంతపురము) (10,000 చ.అ), ప్రొద్దుటూరు (కడప) (10,000 చ.అ.), శ్రీకాళహస్తి (చిత్తూరు) (20,000 చ.అ)

[80] కర్నూలు (31,500 చ.అ) మరియు శ్రీకాళహస్తి (1500 చ.అ).

[81] యాక్షన్ ప్లాను ప్రకారం 2011-12 నుండి 2014-15 కాల వ్యవధికి గాను గోడౌన్ల నిర్మాణాన్ని కంపెనీ ప్రణాళిక చేసింది. అవి నెల్లూరు (20,000 చ.అ.), మార్టేరు, పశ్చిమ గోదావరి (5,000 చ.అ.), విజయవాడ (20,000 చ.అ మరియు 8,000 చ.అ.), అనంతపురము (2 x 10,000 చ.అ.), కడప (15,000 చ.అ. మరియు 28,000 చ.అ.), విజయనగరం (20,000 చ.అ.), గుంటూరు (10,666 చ.అ. మరియు 15,000 చ.అ.), తూర్పు గోదావరి (20,000 చ.అ.) మరియు ప్రకాశం (14,800 చ.అ.), కర్నూలు (1000 చ.అ. మరియు 20,000 చ.అ.)

[82] కర్నూలు (8,000 చ.అ.), ఒంగోలు (26,000 చ.అ.) మరియు గుంటూరు (10,000 చ.అ.)

ఆడిట్ తనిఖీలో వెల్లడైనది ఏమనగా:

- కంపెనీ నాలుగు పథకాలలో, మార్చి 2016 వరకు, కేవలం ఎనిమిది గోడౌన్ల నిర్మాణమును మాత్రమే పూర్తి చేసింది. నాలుగు గోడౌన్లను[83] ఇంకను పూర్తి చేయవలసి ఉన్నది (జూన్ 2017). దీని నిర్మాణములో అసాధారణమైన జాప్యమును తెలియజేయుచున్నది.
- గోడౌన్ల నిర్మాణం కొరకు ₹ 28.39 కోట్లు[84] కంపెనీ వద్ద (జూన్ 2017) ఉన్నప్పటికీ, 13 గోడౌన్ల నిర్మాణమునకు, అనగా ఆర్.కె.వి.వై క్రింద ఒకటి, ఎ.సి.ఎ క్రింద రెండు, ఎస్.బి.ఎస్ క్రింద పదింటికి, కంపెనీ ఎటువంటి చర్యలు చేపట్టలేదు.
- కర్నూలు, అనంతపురము మరియు కడపలో ప్రతిపాదించిన మూడు గోడౌన్లను కలిపి 60,000 చ.అ. సామర్థ్యంగల ఒకే గోడౌన్ గా శ్రీకాళహస్తిలో ఎస్.బి.ఎస్ క్రింద నిర్మాణము చేయడమయినది. ఇది కర్నూలు, అనంతపురములో, 1.15 లక్షల చ.అ. నిల్వ సామర్థ్యం ఉన్నప్పటికీ, చాలినంత నిల్వ సామర్థ్యం లేని పరిస్థితిని మరియు కడపలో నిల్వ సౌకర్యం పూర్తిగా లేని పరిస్థితిని కలిగించినది. కంపెనీ శ్రీకాళహస్తి గోడౌన్ ను థర్డ్ పార్టీ ఇన్స్పెక్షన్ కానందు వలన ఇంకనూ పూర్తి చేయలేదు (అక్టోబర్ 2017).

ఆడిట్ గమనించింది ఏమనగా, నాలుగు ప్రదేశాలలో కంపెనీ అవసరమైన భూములను సేకరించుటలో జాప్యం జరిగింది. ఇంకనూ, రెండు లేదా ఎక్కువ గోడౌన్లను కలిపి వాటి సామర్థ్యంను మరియు స్థానమును మార్చుట వలన గోడౌన్ల నిర్మాణాన్ని ప్రారంభించుటలో జాప్యమునకు దారితీసినది. గోడౌన్ల నిర్మాణాన్ని ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీలకు అప్పగించినప్పటికి వారితో కుదుర్చుకొన్న ఎంఓయులలో నిర్మాణమును పూర్తి చేయడానికి కావలసిన గడవును పేర్కొనబడలేదని గమనించడమైనది.

సరైన ప్రణాళిక లేనందువలన, గోడౌన్ల నిర్మాణంలో జాప్యానికి మరియు పర్యవసానంగా నిల్వ సామర్థ్యంలో కొరతకు దారితీసింది. సకాలంలో గోడౌన్లను నిర్మించకపోవడం వలన కంపెనీ 2014-15 నుండి 2016-17 మధ్య కాలంలో, ప్రైవేటు గోడౌన్ల అద్దె క్రింద ₹ 5.24 కోట్ల నివారించగల వ్యయానికి దారితీసింది.

సరిపడు మరియు అందుబాటులో ప్రభుత్వ స్థలాన్ని బదిలీ చేయకపోవటంవలన జాప్యానికి ప్రధాన కారణంగా ప్రభుత్వం తమ సమాధానంలో తెలియజేసింది (అక్టోబరు 2017). కంపెనీ యొక్క కార్యకలాపాలను మరియు నిధుల సక్రమ వినియోగంను దృష్టిలో పెట్టుకొని స్థాన మార్పులను చేయటం జరిగిందని కూడా తెలియజేసింది. ప్రభుత్వం గోడౌన్ల నిర్మాణమును ఎపిఐఐసి ద్వారా చేయుటకు ప్రతిపాదించినది. ప్రభుత్వం ఇంకనూ అవసరమైన జరిమానాతోపాటు కాలపరిమితికి సంబంధించిన క్లాజులను నిర్వహణ ఏజెన్సీలతో కుదుర్చుకోనున్న ఎంఓయులో పొందుపరుస్తామని కూడా ప్రభుత్వం తెలియజేసినది.

---

[83] మార్టేరు (6,000 చ.అ), సాలూరు & నెల్లివాడ (52,000 చ.అ) మరియు శ్రీకాళహస్తి (60,000 చ.అ.)

[84] ₹ 2.28 కోట్లు (ఆర్.కె.వి.వై), ₹ 21.14 కోట్లు (ఎస్.బి.ఎస్) మరియు ₹ 4.96 కోట్లు (ఎ.సి.ఎ)

### 2.7.3.3 *విత్తన శుద్ధి*

పొలం నుండి పొందిన విత్తనాలలో కలుపు విత్తనాలు, చిన్న పరిమాణములో ఉన్న విత్తనాలు, చెడిపోయిన విత్తనాలు, విరిగిన విత్తనాలు గడ్డి, పొట్టు ఆకులతో, పీలికలతో, రాళ్ళతో మరియు మట్టి పదార్థాలతో కలిగి వుంటాయి. వివిధ రకాల వ్యర్థ పదార్థాలను తొలగించుటకు లేక వీలైనంత వరకు తగ్గించి నాణ్యత గల విత్తనాలను పొందుటకు విత్తన శుద్ధి ఎంతో అవసరం. ఈ విత్తన శుద్ధి చేయుటకు ప్రాసెసింగ్ ప్లాంట్లను ఉపయోగిస్తున్నారు.

#### *(i) విత్తన శుద్ధి సౌకర్యాలు*

అవశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, కంపెనీకి 2.28 లక్షల క్వింటాళ్ళ సామర్థ్యంగల ఏడు[85] విత్తన శుద్ధి ప్లాంట్లను కలిగి వున్నది (ఏప్రిల్ 2012). విత్తన ఉత్పత్తి (ఫౌండేషన్ మరియు సర్టిఫైడ్ విత్తనాలు) లక్ష్యాలు, విత్తన శుద్ధి సామర్థ్యము మరియు లోటు సామర్థ్యానికి సంబంధించిన వివరాలను పట్టిక 2.8లో ఇవ్వబడినవి:

*పట్టిక 2.8: ఉత్పత్తి లక్ష్యాలు మరియు అందుబాటులో ఉన్న శుద్ధి సామర్థ్యంను చూపు పట్టిక*

(లక్షల క్వింటాళ్ళలో)

| వివరాలు | 2012-13 | 2013-14 | 2014-15 | 2015-16 | 2016-17 |
|---|---|---|---|---|---|
| ఉత్పత్తి లక్ష్యం# | 7.43 | 5.57 | 5.71 | 8.87 | 9.76 |
| శుద్ధి సామర్థ్యం | 2.82 | 3.88 | 3.88 | 3.88 | 4.40 |
| లక్ష్యంతో పోల్చినపుడు లోటు | 4.61 | 1.69 | 1.83 | 4.49 | 5.36 |
| లక్ష్యంతో పోల్చినపుడు లోటు శాతం | 62 | 30 | 32 | 56 | 55 |

*మూలం: కంపెనీ ఇచ్చిన సమాచారము మరియు వార్షిక నివేదికలు.*

*#ఫౌండేషన్ మరియు సర్టిఫైడ్ విత్తనాల ఉత్పత్తి లక్ష్యాలతో కూడిన.*

పై పట్టికను గమనించినట్లైతే, ఉత్పత్తి లక్ష్యంతో పోల్చగా, శుద్ధి సామర్థ్యంలో చాలా ఎక్కువ లోటు ఉన్నది. ఈ లోటు శాతం 30 నుంచి 62 మధ్య ఉన్నది.

తనిఖీలో గమనించినది ఏమనగా:

- తదుపరి కాలంలో ఉన్న ఉత్పత్తి లక్ష్యాలను పరిగణలోనికి తీసుకొని కంపెనీ దానికి అనుగుణంగా శుద్ధి సామర్థ్యాన్ని పెంచకపోవటం వలన 2012-13లో 4.61 లక్షల క్వింటాళ్ళ లోటు, 2016-17లో 5.36 లక్షల క్వింటాళ్ళకు చేరుకున్నది.

అందువలన తగినంత విత్తనశుద్ధి సౌకర్యాలు లేని కారణంగా, విత్తన శుద్ధి ప్రైవేటు కస్టమ్ ప్లాంట్ల ద్వారా జరిగినది. కంపెనీ, 2014-15 నుండి 2016-17 మధ్యకాలంలో ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా విత్తన శుద్ధికై ₹ 91.39 లక్షలు ఖర్చు చేసింది.

కంపెనీ అవసరమైన ప్రదేశాలలో నూతన విత్తన శుద్ధిప్లాంట్ల ఏర్పాటుకై ప్రణాళిక తయారు చేస్తున్నట్లు ప్రభుత్వం (అక్టోబర్ 2017) తెలియజేసినది.

---

[85] శ్రీకాకుళం (0.18 లక్షల క్వింటాళ్ళు), విజయనగరం (0.36 లక్షల క్వింటాళ్ళు), పశ్చిమ గోదావరి (1.03 లక్షల క్వింటాళ్ళు), కృష్ణ (0.32 లక్షల క్వింటాళ్ళు), ప్రకాశం (0.09 లక్షల క్వింటాళ్ళు), చిత్తూరు (0.67 లక్షల క్వింటాళ్ళు), కర్నూలు (0.18 లక్షల క్వింటాళ్ళు)

### *(ii) విత్తన శుద్ధి మరియు అనుబంధ పరికరాల స్థాపనలో జాప్యం*

కంపెనీ 2009 సంవత్సరంలో ఆర్.కె.వి.వై క్రింద విత్తన శుద్ధి ప్లాంట్ల మరియు అనుబంధ పరికరాల కొనుగోలు కోసం గ్రాంట్లు పొందినది. వీటి నిమిత్తం ₹ 9.72 కోట్ల మొత్తాన్ని కేటాయించడం జరిగింది. కంపెనీ విత్తన శుద్ధి లైన్ పరికరాలను[86] మరియు అనుబంధ[87] పరికరాలను వివిధ సంస్థల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ ద్వారా కొనుగోలు చేసింది. ఈ పరికరాలను ఈ పథకం క్రింద నిర్మాణం చేపట్టిన గోడౌన్లలో స్థాపించవలసి ఉన్నది. గోడౌన్ల నిర్మాణం లో జాప్యం వలన ఈ పరికరాలను స్థాపించటం/ఉపయోగించటంలో జాప్యం జరిగింది. ఈ పరికరాలను స్థాపించటం/ఉపయోగించటంలో జాప్యం 3 నెలల నుండి 83 నెలల మధ్య ఉన్నది. వివరాలు ***అనుబంధం 2.1***లో ఉన్నవి.

తనిఖీ లో గమనించినది ఏమనగా;

1. ఫీడింగ్ వర్టికల్ బిన్ ఎలివేటర్ మరియు హోల్డింగ్ బిన్ తో కూడిన 4 టిపిహెచ్ సామర్థ్యం గల గ్రావిటీ సేపరేటర్‌ను[88] ₹ 9.86 లక్షలకు కొనుగోలు చేసినప్పటికి (మే 2015), ఈ రోజు వరకు (అక్టోబర్ 2017) ఉపయోగించలేదు. ఈ పరికరాలను ప్రత్యేకంగా శ్రీకాళహస్తి యూనిట్ వారి అభ్యర్థన (8 నవంబర్ 2010 & 27 డిసెంబర్ 2012) మేరకు కొనుగోలు చేయడమైనది. ఆ విధంగా ఈ పరికరాన్ని ఏ ఉద్దేశ్యమునకై కొనుగోలు చేయబడినదో ఆ ఉద్దేశ్యము నెరవేరలేదు.
2. గ్రౌండ్ నట్ పోడ్ క్లీనర్‌ను ₹ 4.92 లక్షలతో (నవంబర్ 2011) కొనుగోలు చేసినప్పటికీ నేటి (అక్టోబర్ 2017) వరకు ఏలూరులో నిరుపయోగంగా ఉంచబడినది. ఏలూరు ఆఫీసులో విత్తన శుద్ధి జరపబడటం లేదు కాబట్టి గ్రౌండ్ నట్ పోడ్ క్లీనర్ ను స్థాపించడం నిరుపయోగమని తనిఖీలో గమనించడమైనది.

పైన పేర్కొన్న రెండు పరికరాలను ఉపయోగించక పోవటం వలన ₹ 14.78 లక్షల[89] నిధులు మరియు నిల్వ స్థలం కూడా స్తంభించడానికి కారణమయింది.

గోడౌన్ల నిర్మాణం పూర్తి కాకపోవటం మరియు తగినంత విద్యుత్ శక్తి లేక పోవటం వలన కొన్ని ప్రదేశాలలో విత్తన శుద్ధి పరికరాల స్థాపనలో జాప్యం జరిగిందని ప్రభుత్వం తన సమాధానంలో (అక్టోబర్ 2017) తెలిపినది. శ్రీకాళహస్తి లో నిర్వాహక ఏజెన్సీ నుండి కొత్త గోడౌను

[86] గ్రావిటీ సేపరేటర్, డీస్టోనర్, ట్రీటర్ మరియు ఎయిర్ పొల్యూషన్ కంట్రోల్ సిస్టంతో కూడిన 4 టిపిహెచ్ సీడ్ ప్రాసెస్ లైను పరికరం

[87] 4 టిపిహెచ్ ఆటోమేటిక్ సీడ్ ప్యాకింగ్, వేయింగ్ మరియు సీలింగ్ మెషిన్ లు: 1 నుండి 5 కేజీల కెపాసిటీ మరియు 10 నుండి 50 కేజీల కెపాసిటీ, కన్వేయర్ తో కూడిన హెవీ డ్యూటీ బ్యాగు క్లోసింగ్ మెషిన్ లు మరియు గ్రౌండ్ నట్ పోడ్ క్లీనర్లు

[88] ఈ పరికరము ఒకే పరిమాణం కలిగిన వివిధ సాంద్రతలు గల విత్తనాలను, ఒకే సాంద్రత గల వివిధ పరిమాణాలలో ఉన్న విత్తనాలను వేరుచేయును. ఈ పద్ధతిలో విత్తనం యొక్క భారం మరియు ఉపరితల లక్షణాలను బట్టి విత్తనము వేరుచేయబడును

[89] ₹ 9.86 లక్షల (గ్రావిటీ సేపరేటర్) + ₹ 4.92 లక్షల (గ్రౌండ్ నట్ పోడ్ క్లీనర్)

తీసుకున్న వెంటనే అచట అందుబాటులో ఉన్న గ్రావిటీ సేపరేటర్ అందులో స్థాపించబడుతుందని ప్రభుత్వం తన సమాధానంలో తెలియజేసింది.

### 2.7.4 విత్తనాల అమ్మకం

కంపెనీ రైతులకు విత్తనాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క వివిధ పథకాల క్రింద సబ్సిడీకి మరియు సంపూర్ణ ధరకు అమ్ముచున్నది. సర్టిఫైడ్ విత్తనాల అమ్మకం తమ సొంత కేంద్రాలు, డీలర్లు[90] మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క డిఒఎ అధికారులతో[91] కూడిన పంపిణీ వ్యవస్థ ద్వారా జరుగుచున్నది. కంపెనీ యొక్క ప్రధాన కార్యాలయం ఎప్పటికప్పుడు నిర్ణయించే ధరల ఆధారం గా విత్తన పంపిణీ ఏజెన్సీలకు సర్వీస్ చార్జీలను చెల్లించడం జరుగుతున్నది. సంబంధిత యూనిట్, అమ్మకాల పాయింట్ల వద్ద విత్తనాల సరఫరాను నిర్వహిస్తుంది మరియు అమ్మకాల ఆధారంగా, జిల్లా మేనేజర్ అమ్మకాలకు సంబంధించిన నాన్ సబ్సిడీ మొత్తాన్ని వసూలు చేసి కంపెనీ అకౌంట్ లో జమ చేయును.

#### 2.7.4.1 *అమ్మకాల పనితీరు*

31 మార్చి 2017 తో ముగిసిన ఐదు సంవత్సరాల కాలమునకు సంబంధించిన అమ్మకాల లక్ష్యాలు, సి&డిఏ నుండి వచ్చిన ఇండెంట్‌లు, అమ్మకం కొరకు కంపెనీ అందుబాటులో ఉంచిన విత్తనాలు మరియు వాస్తవ అమ్మకాల వివరాలను పట్టిక 2.9 లో ఇవ్వబడినవి:

*పట్టిక 2.9: విత్తనాల అమ్మకాలను చూపించు పట్టిక*

(పరిమాణం లక్షల క్వింటాళ్ళలో)

| సంవత్సరం | అమ్మకాల లక్ష్యాలు (బడ్జెట్ ప్రకారం) (పరిమాణం) | సి&డిఏ ఇండెంట్ (పరిమాణం) | అందుబాటు లో ఉంచిన విత్తనాలు (పరిమాణం) | వాస్తవ అమ్మకాలు (పరిమాణం) | లక్ష్యాలతో పోల్చగా అందుబాటు లో ఉంచిన విత్తనాల శాతం | లక్ష్యాలతో పోల్చగా వాస్తవ అమ్మకాల శాతం | అందుబాటు లో ఉంచిన విత్తనాల తో పోల్చగా వాస్తవ అమ్మకాల శాతం | సి&డిఏ ఇండెంట్ తో పోల్చగా అందుబాటులో ఉంచిన విత్తనాల శాతం | సి&డిఏ ఇండెంట్ తో పోల్చగా వాస్తవ అమ్మకాల శాతం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 2012-13* | 14.21 | 17.20 | 12.49 | 11.67 | 87.90 | 82.13 | 93.43 | 72.62 | 67.85 |
| 2013-14* | 15.28 | 14.88 | 11.97 | 10.48 | 78.34 | 68.59 | 87.55 | 80.44 | 70.43 |
| 2014-15 | 7.71** | 7.46 | 4.45 | 4.24 | 57.72 | 54.99 | 95.28 | 59.65 | 56.84 |
| 2015-16 | 8.11 | 10.78 | 6.79 | 6.61 | 83.72 | 81.50 | 97.35 | 62.99 | 61.32 |
| 2016-17 | 9.99 | 11.74 | 9.51 | 7.50 | 95.20 | 75.08 | 78.86 | 81.01 | 63.88 |
| Total | 55.30 | 62.06 | 45.21 | 40.50 | 81.75 | 73.24 | 89.58 | 72.85 | 65.26 |

మూలము: కంపెనీ ఇచ్చిన సమాచారం.

* గణాంకాలు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందినవి.

** బడ్జెట్ లక్ష్యాలను ఉమ్మడి రాష్ట్రం కొరకు తయారు చేయడమైనది. అందువలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లక్ష్యాలను విభజన ప్రణాళిక ప్రకారం 58.32 : 41.68 నిష్పత్తిలో 58.32 శాతంగా తీసుకోవటం జరిగింది.

[90] వ్యక్తులు, మన గ్రోమోర్ కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, వ్యవసాయ మార్కెటింగ్ సంఘాలు, వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు, గిరిజన సహకార సంఘాలు

[91] మండల వ్యవసాయ అధికారులు

పై పట్టికను గమనించినట్లైతే, కంపెనీ అమ్మకాల లక్ష్యాలను 55.30 లక్షల క్వింటాళ్ళను నిర్ణయించగా 45.21 లక్షల క్వింటాళ్ళను అందుబాటులో ఉంచినది మరియు 40.50 లక్షల క్వింటాళ్ళను అమ్మినది. సి&డిఏ ఇండెంట్ తో పోల్చగా కంపెనీ 72.84 శాతం మాత్రమే అమ్మకానికి అందుబాటులో ఉంచినది. ఇంకనూ కంపెనీ అమ్మకాల లక్ష్యాలకు అనుగుణంగా విత్తనాలను అందుబాటులో ఉంచలేదు మరియు అందుబాటులో ఉంచిన విత్తనాలను పూర్తిగా అమ్మలేదు. అమ్మకాల లక్ష్యాలతో పోల్చగా, అందుబాటులో ఉంచిన విత్తనాల శాతం 57.72 (2014-15) నుండి 95.20 (2016-17) మధ్య ఉన్నది మరియు లక్ష్యాలతో పోల్చగా, వాస్తవ అమ్మకాల శాతం 54.99 (2014-15) నుండి 82.13 (2012-13) మధ్య ఉన్నది.

తనిఖీలో గమనించినది ఏమనగా, కంపెనీ యొక్క ప్రొసీజర్ మాన్యువల్ లో నిర్దేశించిన విధంగా యూనిట్ల నుండి సమాచారాన్ని పొంది మార్కెట్ డిమాండ్ ను మదింపు చేయలేదు.

ప్రభుత్వం ఎగ్జిట్ సమావేశం (నవంబర్ 2017) లో ఈ పరిశీలనను అంగీకరించినది మరియు నిర్ణయించిన లక్ష్యాల మేరకు గరిష్ట అమ్మకాలను జరుపుతామని తెలిపినది.

### 2.7.4.2 *వసూలు చేయని అమ్మకాల సొమ్ము*

సబ్సిడీకి అమ్మిన విత్తనాలు, మొత్తం అమ్మకాలలో 89 శాతం గాను మరియు పూర్తి ధరకు అమ్మిన విత్తనాలు 11 శాతం గాను ఉన్నవి. సబ్సిడీ కి అమ్మిన విత్తనాలలో సబ్సిడీ భాగంను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని మరియు నాన్ సబ్సిడీ భాగాన్ని రైతులను చెల్లించమని కోరడం జరిగింది. ప్రొసీజర్ మాన్యువల్ (మార్కెటింగ్ డివిజన్) ప్రకారం నాన్ సబ్సిడీ మొత్తంను వసూలు చేసి మరియు ఆ మొత్తం సొమ్మును అమ్మకం జరిగిన వారం రోజులలోపు జమ చేయవలెను.

వివరాల పరిశీలన ద్వారా వెల్లడైనది ఏమనగా, 31 మార్చి 2017 నాటికి విత్తనాల అమ్మకం ద్వారా పంపిణీ ఏజెన్సీల నుండి రావలసిన నాన్ సబ్సిడీ మొత్తం ₹ 12.26 కోట్లగా ఉన్నది. రావలసిన నాన్ సబ్సిడీ మొత్తం లో ₹ 6.42 కోట్లు గత మూడు సంవత్సరాల నుంచి మరియు మిగిలిన ₹ 5.84 కోట్లు మూడు సంవత్సరాలకు పైబడి రావల్సి ఉన్నది. పంపిణీ ఏజెన్సీల నుంచి రావల్సిన అమ్మకాల సొమ్మును రాబట్టుటకు కంపెనీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

ఆవిధంగా సబ్సిడీ విత్తనాలను అమ్మగా రావల్సిన సొమ్మును వసూలు చేయడానికి ఉన్న వ్యవస్థ లోపభూయిష్టమై వుండటం వలన, పంపిణీ ఏజెన్సీల నుండి రావాల్సి బకాయిలు ₹ 12.26 కోట్లకు పేరుకుపోవటానికి దారితీసినది.

రావాల్సిన బకాయిలు పేరుకుపోకుండా నివారించడానికి విత్తనాల ధర/అమ్మకాల సొమ్మును డీలర్లు/పంపిణీదారుల/ఇతరుల నుండి రాబట్టుకొనటానికి గాను, వాటి ఆర్థిక భద్రతకు అవసరమైన ఏర్పాట్లు కంపెనీ చేస్తుందని ప్రభుత్వం తమ సమాధానం (అక్టోబర్ 2017) లో తెలిపినది. రావలసిన సబ్సిడీకి సంభందించినంతవరకు వాటిని ఆంధ్ప్రదేశ్ ప్రభుత్వం నుండి కంపెనీ రాబట్టుటకు ప్రయత్నాలు చేస్తుందని ఎగ్జిట్ సమావేశంలో (నవంబర్ 2017) ప్రభుత్వం తెలియజేసినది.

కంపెనీ, తన ఆర్థిక పరిస్థితి సంరక్షించుటకు అమ్మకాల సొమ్మును వసూలు చేయు వ్యవస్థను మెరుగు పరచవలసిన అవసరం ఉన్నది.

### 2.7.4.3 *సర్వీసు చార్జీలు తప్పుగా చెల్లించుట*

శ్రీకాళహస్తి యూనిట్, చిత్తూరు డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (సిడిసిఎంఎస్)తో, నాన్ సబ్సిడీ మొత్తం పై 1.5 *శాతం* సర్వీసు చార్జీలతో, సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేయుటకు ఒప్పందం కుదుర్చుకుంది (ఏప్రిల్ 2011). కంపెనీ యొక్క ప్రధాన కార్యాలయం సర్వీసు ఛార్జీలను ప్రతి క్వింటాలుకు ₹ 33.00 గా నిర్ణయించినది (మే 2011). నిర్దేశించిన రేటు క్వింటాలుకు ₹ 33 రూపాయలుకాగా, యూనిట్ అంగీకరించిన సర్వీసు ఛార్జీలు, ప్రతి క్వింటాలుకు ₹ 53.38[92] లెక్కించబడినది. అందువల్ల, సర్వీసు ఛార్జీలను ప్రధాన కార్యాలయం నిర్ణయించక ముందే యూనిట్ ఒప్పందం కుదుర్చుకోవడం వలన ₹ 16.00 లక్షల సర్వీసు చార్జీల అధిక చెల్లింపుకు దారితీసింది. అధికంగా చెల్లించిన సర్వీసు ఛార్జీలను ఇంకా రాబట్టవలసి వున్నది (మార్చి 2017).

ఈ మొత్తాన్ని వసూలు చేయటానికి కంపెనీ నిరంతరాయంగా సిడిసిఎంఎస్ తో ప్రయత్నాలు కొనసాగిస్తున్నాదని ప్రభుత్వం తన సమాధానం లో పేర్కొన్నది (అక్టోబర్ 2017).

### 2.7.4.4 *నాణ్యత లేని విత్తనాల అమ్మకం*

రైతులకు సర్టిఫైడ్ మరియు ఇతర నాణ్యత గల విత్తనాలను పంపిణీ చేయడం కంపెనీ లక్ష్యాలలో ఒకటి.

2012-13 నుండి 2016-17 మధ్య కాలంలో, ₹ 1.40 కోట్ల విలువైన, 4,945.60 క్వింటాళ్ళ నాణ్యత లేని విత్తనాల సరఫరాకిగాను, కంపెనీ 31 ఫిర్యాదులను అందుకుంది. ఫిర్యాదులు, ప్రధానంగా పేలవమైన అంకురోత్పత్తి, 'ఇతర విత్తన రకాల' (ఓ.డి.వీల) సమ్మేళనం, మట్టి రేణువులు, శిలీంధ్ర పెరుగుదల మరియు పేలవమైన నిగారింపు గల విత్తనాలకు సంబంధించినవిగా ఉన్నాయి. కంపెనీ చెల్లించిన నష్టపరిహారానికి సంబంధించిన వివరాలతో పాటు ఫిర్యాదుల పరిశీలనలో వెల్లడైనది ఏమనగా, కంపెనీ ₹ 33.24 లక్షల విలువగల 1,277.80 క్వింటాళ్ళ విత్తనాలను ఉచితముగా మార్పిడి చేసింది. కంపెనీ 675.80 క్వింటాళ్ళ విత్తనాల నిమిత్తం ₹ 15.06 లక్షల మేరకు నష్టపరిహారాన్ని చెల్లించింది.

పేలవమైన నాణ్యత గల విత్తనాల సరఫరాకు ఆపాదించగల కారణాలు, అశాస్త్రీయమైన నిల్వ పద్ధతి మరియు క్రిమినాశక రసాయనాలను క్రమానుగుణంగా చల్లక పోవడమని తనిఖీలో గమనించడమైనది. దీని వలన నష్టపరిహారం/ఉచిత మార్పిడి/రద్దు చేయడం వలన, ₹ 48.30[93] లక్షల నష్టం కలిగింది.

పైన పేర్కొన్న 31 కేసులలో రెండు కేసులకు సంబంధించి, క్రింద చర్చించిన విధంగా, పేలవమైన నాణ్యత గల విత్తనాల సరఫరా కారణంగా రైతులకు పరిహారం చెల్లించవలసిన అవసరం ఉన్నది:

---

[92] 78,867.30 క్వింటాళ్ళ విలువ ₹ 42.09 లక్షలపై, 1.5 *శాతంగా* లెక్కించగా వచ్చిన సర్వీస్ చార్జీలు ప్రతి క్వింటాలుకు ₹ 53.38

[93] ₹ 33.24 లక్షలు (విత్తనాల మార్పిడి) + ₹ 15.06 లక్షలు (పరిహారము)

- తణుకు యూనిట్ లో , 2013-14లో, ఇతర రకాల విత్తనాల కలయిక కారణంగా, వరి పంటకు సంబంధించి బిపిటి 5204 విత్తన సరఫరాపై కంపెనీ ఫిర్యాదును స్వీకరించింది. దీనికై రైతులు పంట నష్టం కారణంగా ₹ 24.00 లక్షల నష్టపరిహారం కోరటం జరిగింది. శాస్త్రవేత్తలతో కలిసి క్షేత్ర పర్యటన తర్వాత వివరణాత్మక నివేదికను సమర్పించాలని కంపెనీ, యూనిట్ ను కోరినది. అయినప్పటికీ, నివేదిక వివరాలు రికార్డులలో పొందుపరచలేదు. విజయవాడలోని స్టేట్ కౌన్సిల్ ఫోరం యందు ఈ కేసు పెండింగ్ లో ఉన్నది;
- తూర్పుగోదావరి జిల్లాలో 2016 ఖరీఫ్ సీజన్లో, కంపెనీ ఎన్.ఎస్.సి.ఎల్ నుండి పొందిన 1,044.90 క్వింటాళ్ళ వరి పంటకు సంబంధించి ఆర్.పి-బయో 226 సర్టిఫైడ్ విత్తనాలను పంపిణీ చేసింది. రైతులు పేలవమైన నాణ్యత[94] గల విత్తనాల సరఫరాపై ఫిర్యాదు చేయగా, దీనిని సాంకేతిక నిపుణుల బృందం ధృవీకరించినారు. ప్రతి ఎకరాకు ₹ 10,000 చొప్పున 2,500 ఎకరాల భూమికి గాను ₹ 2.50 కోట్లు నష్టపరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఎప్పుడైనా ఫిర్యాదులు వచ్చినట్లైతే, అప్పుడు రైతులకు కలిగిన నష్టాన్ని పూరించుటకు విత్తనాలు మార్పిడి చేయబడ్డాయని లేదా విత్తన ధర చెల్లించబడినదని ప్రభుత్వం తన సమాధానంలో తెలియజేసింది (అక్టోబర్ 2017). పేలవమైన నాణ్యతగల వరి పంట రకానికి సంబంధించి ఆర్.పి-బయో226 సర్టిఫైడ్ విత్తనాల పంపిణీకి చెల్లించవలసిన నష్టపరిహారానికి గాను, తాము సరఫరా చేసిన విత్తనాలకు బాధ్యత వహిస్తామని ఎన్.ఎస్.సి.ఎల్ అంగీకరించిందని ప్రభుత్వం తెలియజేసింది.

ప్రభుత్వం ఈ పరిశీలనను అంగీకరించింది. కాగా, పేలవమైన నాణ్యత గల వరి పంటకు సంబంధించి ఆర్.పి-బయో226 సర్టిఫైడ్ విత్తనాల పంపిణీ విషయంలో సంబంధించిన సమాధానం ఆమోదయోగ్యంగా లేదు, ఎందుకనగా కంపెనీయే రైతులకు విత్తనాలు పంపిణీ చేసింది కనుక పరిహారాన్ని పరిష్కరించవలసిన బాధ్యత కంపెనీపై ఉన్నది.

### 2.7.4.5 *ఉత్పాదనకు అనర్హమని ప్రకటించబడిన విత్తనాలు*

అంకురోత్పత్తి రేటులో తగ్గుదల, జీవ శక్తి మరియు మనుగడకు సాధ్యపడని కారణాలచేత వీటిని తిరిగి వృద్ధి చేయటానికి పనికిరాని విత్తనాలుగా ప్రకటించి మరియు వాటిని మార్కెట్ లో ధాన్యాలుగా విక్రయించబడతాయి.

2012-13 నుంచి 2016-17 మధ్య కాలంలో 3.69 లక్షల క్వింటాళ్ళ వివిధ రకాల విత్తనాలను అమ్మడంలో కంపెనీ విఫలమైంది. ఈ ఆలస్యం, విత్తనాలు జీవ శక్తిని కోల్పోవడానికి మరియు అంకురోత్పత్తి రేటు కోల్పోవడానికి దారితీసింది. ఉత్పాదనకు అనర్హమని ప్రకటించిన విత్తనాల పరిమాణం యొక్క సంవత్సరాలవారి వివరాలను పట్టిక 2.10లో ఇవ్వడమైనది:

[94] విత్తనాలలో ఒడివిలు 0.10 శాతంకు గాను 17 శాతం నుండి 24 శాతం వరకు విస్తరించి ఉన్నాయి

పట్టిక 2.10: ఉత్పాదనకు అనర్హమైన బ్రీడర్, ఫౌండేషన్ మరియు సర్టిఫైడ్ విత్తనాల పరిమాణాన్ని చూపు పట్టిక

**(పరిమాణం క్వింటాళ్ళలో)**

| సంవత్సరం | ఉత్పాదనకు అనర్హమైన విత్తనాల తరగతి | | | |
|---|---|---|---|---|
| | బ్రీడర్ (పరిమాణం) | ఫౌండేషన్ (పరిమాణం) | సర్టిఫైడ్ (పరిమాణం) | ఉత్పాదనకు అనర్హమైన పరిమాణం మొత్తం |
| **2012-13** | 1,006.37 | 4,206.63 | 73,575.00 | 78,788.00 |
| **2013-14** | 111.78 | 4,878.12 | 16,489.06 | 21,478.96 |
| **2014-15** | 1,872.63 | 21,876.73 | 11,193.85 | 34,943.21 |
| **2015-16** | 32.46 | 7,371.55 | 1,40,616.25 | 1,48,020.26 |
| **2016-17** | 1.50 | 1,351.35 | 84,274.15 | 85,627.00 |
| **మొత్తము** | **3,024.74** | **39,684.38** | **3,26,148.31** | **3,68,857.43** |

*మూలం: కంపెనీ ఇచ్చిన సమాచారము.*

పై పట్టికను గమనించినట్లైతే, కంపెనీ పెద్ద మొత్తంలో విత్తనాలను ఉత్పాదనకు అనర్హంగా ప్రకటించినది. ఇవి ప్రత్యేకంగా ఫౌండేషన్ విత్తనాలుగా పునరుత్పత్తి చేయటానికి మరియు విత్తన ఉత్పాదన సరళిని సాధించుటకు, సరఫరా చేసే ఏజెన్సీలు నుండి సేకరించబడ్డాయి. అరుదుగా లభించే బ్రీడర్ విత్తనాలను ఉత్పాదనకు అనర్హం అగుట వలన మొత్తం ప్రక్రియను, అనగా భారత ప్రభుత్వమునకు ఇండెంట్లు పెట్టుట, విత్తనాల ఉత్పత్తిదారులకు పంపిణీ చేయుట మరియు సర్టిఫైడ్ విత్తనాల యొక్క మార్కెట్ డిమాండును కంపెనీ శాస్త్రీయమైన పద్ధతిలో మదింపు వేయలేదని సూచిస్తున్నది. ఇంకనూ, కంపెనీ పెద్ద మొత్తంలో ఫౌండేషన్ మరియు సర్టిఫైడ్ విత్తనాలను కూడా ఉత్పాదనకు అనర్హంగా ప్రకటించినది.

ఎంత మేరకు విత్తనాలను ఉత్పాదనకు అనర్హంగా ప్రకటించ వచ్చునో అనే దానికి ప్రమాణాలు ఏమీ లేవని తనిఖీలో గమనించడమైనది.

3.69 లక్షల క్వింటాళ్ళ (బ్రీడర్, ఫౌండేషన్ మరియు సర్టిఫైడ్ విత్తనాలు) విత్తనాలు ఉత్పాదనకు అనర్హం అయినందుకు 1,350.21 లక్షల క్వింటాళ్ళ [95] ధాన్యాన్ని ఉత్పత్తి చేయు అవకాశాన్ని కోల్పోవడానికి దారి తీసినది. 3.69 లక్షల క్వింటాళ్ళ ఉత్పాదనకు అనర్హమన విత్తనాల సేకరణ ఖరీదు ₹ 139.66 కోట్లు. కంపెనీ వీటిని ₹ 114.41 కోట్లకు ధాన్యముగా అమ్మి ₹25.25 కోట్ల[96] నష్టాన్ని చవిచూసినది.

ఎగ్జిట్ సమావేశంలో (నవంబర్ 2017) ప్రభుత్వం తనిఖీ పరిశీలనను అంగీకరించింది మరియు ఈ విషయాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చింది.

[95] ప్రతి విత్తన రకం యొక్క విత్తన ఉత్పాదన నిష్పత్తి ఆధారంగా గణన చేయబడింది

[96] ₹ 139.66 కోట్లు (విత్తనాల ఖరీదు) మైనస్ ₹ 114.41 కోట్లు (వసూలైన మొత్తం)

## 2.7.5 అంతర్గత నియంత్రణ వ్యవస్థ

### 2.7.5.1 *అంతర్గత తనిఖీ*

అంతర్గత తనిఖీ కార్యకలాపాలను కంపెనీ 2007 వ సంవత్సరం నుండి ప్రాక్టీసింగ్ ఛార్టర్డ్ అకౌంటెంట్ కు అప్పగించినది. అంతర్గత తనిఖీదారుల నియామకం లోని నియమ నిబంధనల ప్రకారం ట్రయల్ బాలన్స్, జనరల్ లెడ్జర్లు మరియు షెడ్యూల్ లు, స్థిరాస్తులు, ఉత్పత్తి, మార్కెటింగ్, ఇంజనీరింగ్ విభాగాలు, కాస్టింగ్, ఎ జి పేరాలకు ఇచ్చే సమాధానాలను, ప్రొప్రైటీ ఆడిట్ (యాజమాన్య తనిఖీ) సి.ఏ.జి నివేదికలను కార్పొరేట్ ఆఫీస్ వద్ద సమీక్ష చేయటం తనిఖీ యొక్క పరిధిలో పొందుపరచబడి ఉన్నది.

అంతర్గత తనిఖీదారులు పైన పేర్కొన్న అంశాలను  నిర్వహణలో పరిగణించలేదని, అంతర్గత తనిఖీ నివేదికలు  పరిశీలన చేయగా వెల్లడైనది. ఈ విధంగా అంతర్గత తనిఖీ పరిధికి సంబంధించిన విధులను నిర్వహించుటలో అంతర్గత తనిఖీ ప్రభావవంతంగా పనిచేయలేదు.

అంతర్గత తనిఖీదారులు తనిఖీ పరిధిని అనుసరించేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం  తమ సమాధానంలో తెలియజేసినది (అక్టోబర్ 2017).

### 2.7.5.2 *అంతర్గత నియంత్రణలు*

(ఎ) కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 177 ప్రకారం కంపెనీ ఒక ఆడిట్ కమిటీని[97] ఏర్పాటు చేయవలసి ఉన్నది. ఆడిట్ కమిటీని ఇప్పటివరకూ (అక్టోబర్ 2017) కంపెనీ ఏర్పాటు చేయలేదు;

(బి) కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 178 ప్రకారం కంపెనీ ఒక స్టేక్ హోల్డర్స్ రిలేషన్స్ కమిటీ (ఎస్.ఆర్.సి)ని  ఏర్పాటు చేయవలసి వున్నది. కంపెనీ యొక్క వాటాదారుల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకోవడం మరియు పరిష్కరించడం కమిటీ యొక్క ప్రధాన విధి. ఇప్పటివరకు (అక్టోబరు 2017) కంపెనీ, వాటాదారుల సమస్యలను పరిశీలించడానికి ఎస్.ఆర్.సి ని ఏర్పాటు చేయలేదు;

(సి) కంపెనీ యొక్క విత్తనాల ఉత్పత్తి కార్యక్రమంలో పాల్గొనని, రైతు వాటాదారులను గుర్తించడానికి కంపెనీ ఎటువంటి విధానాన్ని రూపొందిచలేదు.  దీనిని మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్ లో నిర్దేశించబడినది. విత్తనాల ఉత్పత్తి కార్యక్రమంలో పాల్గొని కంపెనీకి విత్తనాలను సరఫరా చేయని  రైతులను గుర్తించటానికి మరియు బహిష్కరించుటకు కూడా కంపెనీ ఎటువంటి విధానాన్ని రూపొందించలేదు.

(డి) వ్యక్తిగత విత్తన ఉత్పత్తిదారులు, నిర్వాహకులు మరియు పంపిణీదారుల రిజిస్ట్రేషన్ కొరకు మరియు వారి వివరాలను క్రమబద్ధమైన విరామాలలో అప్ డేట్ చేయుటకు కంపెనీలో

---

[97] ఆడిట్ కమిటీ యొక్క విధులు (i) కంపెనీ యొక్క తనిఖీదారుల వేతనం కొరకు సిఫార్సులు (ii)ఫైనాన్షియల్ స్టేట్మెంట్లు మరియు వాటిపై తనిఖీదారుల నివేదిక పరిశీలన (iii) ఇంటర్-కార్పొరేట్ ఋణాలు మరియు పెట్టుబడుల పరిశీలన (iv) అంతర్గత ఆర్థిక నియంత్రణలు మరియు రిస్క్ మేనేజ్మెంట్ సిస్టమ్స్ యొక్క విశ్లేషణ (v) పబ్లిక్ ఆఫర్లు మరియు సంబంధిత విషయాల ద్వారా సేకరించిన నిధుల యొక్క వినియోగ పర్యవేక్షణ

ఎటువంటి విధానం లేదు. ఎగవేతదారులను అనర్హులుగా ప్రకటించేందుకుగాను ఎటువంటి విధానం లేదు.

(ఇ) తాము అందుబాటులో ఉంచిన విత్తనాలకు గాను తగినంత ఆర్థిక భద్రత పొందుటకు మరియు విత్తన పంపిణీ సంస్థలతో ఒప్పందం చేసుకొనుటకు కంపెనీ లో సరైన వ్యవస్థ లేదు.

(ఎఫ్) 2013-14 నుండి 2016-17 సంవత్సరాలకుగాను కంపెనీ, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ డిపార్ట్మెంట్ (పీఈడీ)తో ఎం.ఓ.యు చేసుకొనలేదు.

(i) ఆడిట్ కమిటీ మరియు ఎస్.ఆర్.సి ఏర్పాటు చేయటానికి తగు చర్యలను తీసుకున్నామని, (ii) ముసాయిదా ఎం.ఓ.యు ను తయారుచేసామని, దానిని పీఈడీ కి సమర్పిస్తామని (iii) పంపిణీ ఏజెన్సీలతో ఒప్పందాలు కుదుర్చుకుంటామని, మరియు (iv) నిర్వాహకులు మరియు సరఫరాదారుల వివరాల డేటాబేసును నిర్వహిస్తామని మరియు ఎగవేతదారులను అనర్హులుగా ప్రకటిస్తామని ప్రభుత్వం తమ సమాధానంలో తెలియజేసినది (నవంబర్ 2017).

కంపెనీ చట్టబద్ధమైన నిబంధనలకు అనుగుణంగా మరియు దాని లక్ష్యాలను సాధించడానికి అంతర్గత నియంత్రణ వ్యవస్థను అభివృద్ధి చేయవలసి ఉన్నది.

### 2.7.6 *సంస్థ యొక్క పనితీరు - మునుపటి సి.ఏ.జి నివేదికలలో లేవనెత్తిన అంశాలు*

కంపెనీపై పెర్ఫార్మన్స్ తనిఖీ నివేదిక గతంలో 2001-02 మరియు 2007-08 సంవత్సరాల్లో సి.ఏ.జి నివేదికలో చేర్చబడింది. ఉత్పత్తి పనితీరు, నాణ్యత లేని విత్తనాల పంపిణీ, అమ్మకాల బకాయిలను రాబట్టుకొనుట మరియు విత్తనాలను ఉత్పాదనకు అనర్హమని ప్రకటించుట వంటివి గత నివేదికలలో లేవనేత్తబడ్డాయి. ఈ నివేదికలో పేర్కొన్న కాల పరిధిలో కూడా ఈ సమస్యలు కొనసాగాయని ఆడిట్ గమనించినది. ఉత్పాదనకు అనర్హమైన విత్తనాలు, నాణ్యమైన విత్తనాల పంపిణీ, అమ్మకాల బకాయిలను రాబట్టుకొనుట వసూలు వంటి అంశాలకు సంబంధించి కొంత మెరుగుదల ఉంది కానీ ఉత్పత్తి పనితీరు విషయంలో ఎటువంటి మెరుగుదల లేదు.

**ముగింపు**

విత్తన ఉత్పత్తిదారులకు తగినంత బ్రీడర్ మరియు ఫౌండేషన్ విత్తనాలను పంపిణీ చేయని కారణంగా మరియు భారత ప్రభుత్వం యొక్క విత్తన ఉత్పాదన నిష్పత్తి నిబంధనలను పరిగణలోనికి తీసుకొనని కారణంగా, కంపెనీ సర్టిఫైడ్ విత్తనాల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించలేదు. కంపెనీ విత్తన నిర్వాహకులతో ఒప్పందం కొరకు నిర్దేశిత ఫార్మాట్ ను అనుసరించటం లేదు. విత్తనాల లోటు సరఫరాకు విత్తనాల ఉత్పత్తిదారులతో కుదుర్చుకున్న ఒప్పంద నిబంధనలు/షరతులను కూడా అమలుచేయలేదు. విత్తన నిర్వాహకుల నుండి కంపెనీ విత్తనాలను తగిన సమయంలో సేకరించలేదు, దీని ఫలితంగా తరువాత విత్తనాలను అధిక ధరలకు సేకరించడం జరిగింది. కంపెనీ అవసరమైన నిల్వ మరియు విత్తన శుద్ధి సామర్థ్యాన్ని పెంచనూలేదు మరియు గోడౌన్ల నిర్మాణానికి మరియు విత్తన శుద్ధి ప్లాంట్లను స్థాపించుటకు కాల పరిమితిని నిర్ణయించనూలేదు. పంపిణీ సంస్థల నుండి అమ్మకాల మీద రావలసిన సొమ్మును కంపెనీ సమయానికి రాబట్టుకొనలేక పోయినందున పంపిణీ సంస్థల నుండి రావల్సిన అమ్మకాల బకాయిలు రాబడి పేరుకుపోవడానికి దారితీసినది.

సిఫార్సులు

**కంపెనీ తప్పక ఈ క్రింది విషయాలను ఆచరించుట ఎంతో అవసరము:**

- **అందుబాటులో ఉన్న బ్రీడర్ మరియు ఫౌండేషన్ విత్తనాలను పంపిణీ చేయటానికి ప్రణాళిక తయారుచేసుకొనవలెను మరియు అవసరమైన సర్టిఫైడ్ విత్తనాలను ఉత్పత్తి చేయడానికి విత్తన ఉత్పాదన నిష్పత్తుల ప్రమాణాలను పరిగణలోకి తీసుకొనవలెను;**
- **విత్తన ఉత్పత్తిదారులు మరియు నిర్వాహకులతో చేసుకున్న ఒప్పందాలలో సరియైన నిబంధన/షరతులను పొందుపరచవలెను మరియు సంస్థ యొక్క ఆర్థిక ప్రయోజనాన్ని కాపాడటకు వైఫల్యానికి సంబంధించిన కేసులలో దీనిని అమలుచేయవలెను;**
- **గోడౌన్ల నిర్మాణం పూర్తి చేయుటకు మరియు విత్తన శుద్ధి ప్లాంట్లను స్థాపించుటకు కాలవ్యవధిని నిర్ణయించి దానిని పర్యవేక్షించవలెను.**

# అధ్యాయం III

# కాంప్లియన్స్ తనిఖీ పరిశీలనలు

## అధ్యాయం III

## 3. కాంప్లియన్స్ తనిఖీ పరిశీలనలు

## ప్రభుత్వ కంపెనీలు

## ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ లిమిటెడ్

### *3.1* టెండర్ లోని నిబంధనల మరియు షరతుల ఉల్లంఘన

ఎట్టి పరిస్థితులలోనూ అదనపు దూరానికి చెల్లింపులు జరపకూడదని టెండర్ లోని షరతులు మరియు నిబంధనలలో నిర్దేశించినప్పటికి సంస్థ, కాంట్రాక్టును బహూకరించిన తరువాత దానికి అనుబంధంగా ₹ 7.10 కోట్ల అదనపు ఆర్థిక భారముతో కూడిన అదనపు దూరాన్ని కేటాయించింది

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ లిమిటెడ్ (కంపెనీ) తమ థర్మల్ విద్యుత్ కేంద్రం[98] వద్ద బూడిద చెరువు గట్టు నెం-II ను ధృఢపరిచే పనికి టెండర్లను ఆహ్వానించింది. టెండరులో ఈ క్రింది షరతులు మరియు నిబంధనలు కలవు:

- క్లాజు 29.00: ఇంజినీరు ఇన్ చార్జ్ సూచించిన విధంగా గ్రావెల్ ను సేకరించుట, సరఫరా చేయుట మరియు దానిని కుప్పగా వేయుట వంటి పనులను పూర్తి చేయాలి. ఇందులో అన్ని పదార్థాల యొక్క ధరలు, రవాణా, పన్నులు, దూరం మరియు వాటిని ఎత్తి వేయడం లాంటివి కలిసి వుంటాయి;
- క్లాజు 29.01: పూర్తైన పనికి క్యూబిక్ మీటర్ల ఆధారంగా చెల్లింపులు జరపబుడను;
- దోనబండ నుండి తీసుకువచ్చే గ్రావెల్‌కు 16 కి.మీ దూరం వరకు మాత్రమే చెల్లింపులు చేయబడతాయని మరియు ఎట్టి పరిస్థితులలో అదనపు దూరానికి చెల్లింపులు చేయబడవని టెండర్లోని షెడ్యూలు సి (లీడ్ స్టేట్ మెంట్)లో నిర్దేశించబడింది.

సంస్థ, తమకి అందిన బిడ్ల ఆధారంగా ఈ పనిని ₹30.21 కోట్లకు[99] ఎమ్/ఎస్. ఎవిఎమ్ఆర్-కెసిఎల్-ఆర్ విఆర్ జాయింట్ వెంచర్ (గుత్తేదారుడు)కు అప్పగించింది (ఫిబ్రవరి 2015). సంస్థ, గుత్తేదారుడుకి లెటర్ ఆఫ్ ఇంటెట్ ను జారీ చేసింది (ఫిబ్రవరి 2015). మే 2015లో గుత్తేదారుడు సంస్థతో ఒప్పందాన్ని చేసుకున్నాడు. ఒప్పందంలో ఈ క్రింది షరతులు మరియు నిబంధనలు ఉన్నవి:

- క్లాజు 3: గుత్తేదారుడు 16కి.మీ దూరంలో ఉన్న దోనబండ నుండి గ్రావెల్‌ను తీసుకురావాలి;

---

[98] డా. నార్ల తాతారావ్ థర్మల్ పవర్ స్టేషన్ (డా.ఎన్.టి.టి.పి.ఎస్), ఇబ్రహింపట్నం, క్రిష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్

[99] బిడ్ లో కోట్ చేసిన మొత్తం, అంచనా ధర ₹ 29.02 కోట్ల కంటే 4.09 శాతం అధికం

- క్లాజు 16: గుత్తేదారుడు 10 శాతం పనిని ఒక నెలలోపు, 40 శాతం పనిని ఆరు నెలలలోపు, 75 శాతం పనిని 12 నెలలలోపు మరియు మొత్తం పనిని 18 నెలలలోపు పూర్తి చేయాలి;

అయితే, గుత్తేదారుడు 42 కి.మీ దూరంలోవున్న పోలవరం కుడి కాలువ (పోలవరం) నుండి గ్రావెల్ ను తీసుకువచ్చేందుకు సంస్థను అభ్యర్ధించాడు (డిసెంబరు 2015). ఈ అదనపు 26 కి.మీల[100] దూరాన్ని గుత్తేదారుడు అభ్యర్ధించుటకు గల కారణాలు (i) రాష్ట్ర విభజన తరువాత గ్రావెల్‌ను సరఫరా చేసే దోనబండలోని భూముల ధర పెరగడం (ii) గొట్టి ముక్కల పంచాయితీ (దోనబండలోని) నుండి తెచ్చిన మట్టి నమూనాలు సంబంధిత పరీక్షలలో విఫలం కావడం. సంస్థ, గుత్తేదారుని అభ్యర్ధనను అంగీకరించింది మరియు అదనపు దూరానికిగాను గుత్తేదారునితో ఒక అనుబంధ ఒప్పందం (జూన్ 2016) చేసుకుంది.

తనిఖీలో గమనించినది ఏమనగా, ఎట్టి పరిస్థితులలో అదనపు దూరానికి చెల్లింపులు జరపకూడదని టెండర్ మరియు ఒప్పందంలోని షరతులు మరియు నిబంధనలలో నిర్దేశించినప్పటికి సంస్థ, అదనపు ఖర్చుతో కూడిన అదనపు దూరానికి చెందిన అనుబంధ పనికి అంగీకరించినది. గుత్తేదారుని వలన పని ప్రగతిలో జరిగిన మందగమనాన్ని మరియు జాప్యాన్ని సంస్థ నిర్లక్ష్యం చేసి అనుబంధ పనిని బహూకరించడం సమర్ధనీయమైనది కాదు.

తనిఖీలో ఇంకనూ గమనించినది ఏమనగా, గట్టు యొక్క భద్రత దృష్ట్యా పనిని 2016 వర్షాకాలంలోపు పూర్తిచేయాలి. బూడిద మలినాలు చుట్టుప్రక్కల పొలాలలోకి మరియు గ్రామాలలోకి ప్రవహించే ముప్పు ఉన్నందున గట్టుని నిర్మించడం అవసరమని గమనించడమైనది. ఒప్పందం ప్రకారం గుత్తేదారుడు అక్టోబరు 2016 లోపు పనిని పూర్తిచేయాలి. గుత్తేదారుడు ఒప్పందం చేసుకోవడంలో జాప్యం చేయడమే కాక పట్టిక 3.1లో చూపిన విధంగా ఒప్పందం ప్రకారం సాధించాల్సిన మైలురాళ్ళను కూడా సాధించలేదు:

*పట్టిక 3.1: మైలురాళ్ళు మరియు వాస్తవ సాధనల వివరాలను చూపే పట్టిక*

| క్రమ సంఖ్య | ప్రారంభ తేది అనగా మే 2015 తరువాతి కాలం | ఒప్పందం ప్రకారం పూర్తి కావలసిన సంచిత పని శాతం | వాస్తవంగా సాధించిన పని శాతం (జూలై 2016) |
|---|---|---|---|
| 1 | ఒకటవ నెల చివరి నాటికి | 10 | 0.58 (మే/జూన్ 2015) |
| 2 | ఆరవ నెల చివరి నాటికి | 40 | 4.18 (అక్టోబరు 2015) |
| 3 | పన్నెండవ నెల చివరి నాటికి | 75 | 12.68 (ఏప్రిల్ 2016) |
| 4 | పద్దెనిమిదవ నెల చివరి నాటికి | 100 | 22.46 (జూలై 2016) |

*మూలం: గుత్తేదారునితో చేసుకున్న ఒప్పందం మరియు పని ప్రగతి యొక్క నివేదిక*

డిసెంబరు 2015లో గుత్తేదారుడు పోలవరం నుండి గ్రావెల్‌ను తీసుకువచ్చుటకు సంస్థను అభ్యర్ధించిన సమయానికి కేవలం 5.05 శాతం పని మాత్రమే పూర్తిచేయగలిగాడు.

**గుత్తేదారుడి వలన పనిలో జాప్యం జరిగినప్పటికి టెండరు నిబంధనలకు విరుద్ధంగా సంస్థ, గుత్తేదారునికి ₹7.10 కోట్ల విలువగల అనుబంధ పనిని బహుకరించింది. ఈ అనుబంధ పనిని**

100 పోలవరం యొక్క 42 కి.మీ దూరంలో నుండి దోనబండ యొక్క 16 కి.మీల దూరాన్ని తీసివేయగా వచ్చినది

**గుత్తేదారునికి అప్పగించడం వలన సంస్థపై ₹ 5.09 కోట్ల[101] (జూలై 2017 వరకు) అదనపు ఆర్థిక భారం పడింది.**

ప్రభుత్వం తమ సమాధానంలో (అక్టోబరు 2017) తెలిపనది ఏమనగా, పనిని పూర్తి చేసే సమయంలో, దోనబండ వద్ద గ్రావెల్ లభ్యం కాలేదని చీఫ్ ఇంజనీరు/ ఓ&ఎమ్ తెలియజేసారు. రెవెన్యూ శాఖ ద్వారా మనవి చేసుకున్నప్పటికీ భూ యజమానులు/రైతులు తమ పొలాల నుండి గ్రావెల్ ను ఇచ్చుటకు అంగీకరించలేదు. తన పొలం నుండి గ్రావెల్ ను ఇచ్చుటకు అంగీకరించిన ఏకైక భూయజమాని యొక్క పొలం మట్టి పరీక్షలలో విఫలమైంది. ప్రభుత్వం ఇంకనూ తెలిపినది ఏమనగా, దోనబండలో గ్రావెల్ లభ్యం కాకపోవడానికి గల కారణాలు ఏపిజెన్ కో/గుత్తేదారుడి పరిధిలోనివి కావు. గట్టును ధృడపరచకపోతే స్లిప్స్/ డామేజ్ జరిగే అవకాశం ఉంటుంది మరియు బూడిద చెరువు లేని కారణంగా అన్ని యూనిట్లను బలవంతంగా మూసివేయాల్సి ఉంటుంది. అందువలన టెండరులోని క్లాజు 24 ప్రకారం అనుబంధ పనిని పరిగణించాల్సి వచ్చింది.

ప్రభుత్వ సమధానం ఆమోదయోగ్యమైనది కాదు ఎందుకనగా గుత్తేదారుడు టెండరులోని నిబంధలన్నింటినీ పరిగణించిన తరువాతే బిడ్ ను సమర్పించాడు. గుత్తేదారుడు ఒప్పందం చేసుకోవడంలో జాప్యం చేయడమే కాక, అనేక సందర్భాలలో కంపెనీ గుర్తు చేసినప్పటికీ మైలు రాళ్ళలో నెర్దేశించిన విధంగా పనిని పూర్తి చేయలేదు కావున పనిని పూర్తి చేయడంలో జరిగిన జాప్యం, పనిలోని ప్రాముఖ్యతను గుర్తించి అనుబంధ పనిని అప్పగించుటకు దారితీసిందని స్పష్టమౌతున్నది. ఇంకనూ, బహూకరించబడిన అదనపు దూరం కాంట్రాక్టులోని షరతులు మరియు నిబంధనలకు విరుద్ధం. సంస్థ గుత్తేదారునిపై దండనాత్మక చర్య తీసుకొనుటను పరిగణించాలి

**శాసన బద్ధ సంస్థలు**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ**

## 3.2 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో నిర్వహణేతర ఆదాయం

### 3.2.1 ఉపోద్ఘాతం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (సంస్థ) అనేది ఒక చట్ట బద్ధ సంస్థ, ఇదిరోడ్డురవాణా సంస్థల చట్టం, 1950 క్రింద స్థాపించబడింది[102]. రాష్ట్ర విభజన తరువాత 3 జూన్ 2015 నుండి సంస్థ దస్త్రాలను ప్రత్యేకంగా నిర్వహించడం మొదలుపెట్టింది. ఈ సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు రవాణా, రోడ్డు మరియు భవనాల శాఖ యొక్క పరిపాలనా నియంత్రణలో ఉన్నది.

---

[101] తీసుకువచ్చిన గ్రావెల్ మరియు గట్టు కొరకు వినియోగించిన గ్రావెల్ ఆధారంగా అనుబంధ పని యొక్క విలువ లెక్కించడమైనది.

[102] రోడ్డు రవాణా సంస్థల చట్టం 1950 లోని సెక్షను 3 క్రింద రాష్ట్ర ప్రభుత్వం చేత పూర్తిగా తమకే చెందే సంస్థలాగా 11 జనవరి 1958న స్థాపించబడినది

31 మార్చి 2017 నాటికి సంస్థ వద్ద ఉన్న 11,799 బస్సుల[103] ద్వారా ప్రయాణికులకు రాష్ట్రం లోపల మరియు వెలుపల రవాణా సదుపాయాలను అందిస్తుంది. సంస్థకు నిర్వహణేతర ఆదాయం కూడా ఉంది, అది ప్రధానంగా ఈ క్రింది విధంగా ఉంది:

- ***అద్దె***: బస్ స్టేషన్లలోని స్టాల్స్, దుకాణాలు, క్యాంటీనులు మరియు ఖాళీ స్థలాలను లీజుకివ్వడం ద్వారా వచ్చె అద్దె;
- ***ప్రకటనలు***: బస్ స్టేషన్ల ప్రాంగణాల్లో, బస్సుల లోపల/వెలుపల ప్రకటనల కొరకు ప్రకటనల హక్కులను విక్రయించడం ద్వారా వచ్చె ఆదాయం;
- ***ఇతరములు:*** రద్దు అమ్మకం (వాహనాలు మరియు ఇతర సామాగ్రి), బ్యాంకు డిపాజిట్లపై వడ్డీ, డివిడెండ్లు మరియు ఉద్యోగులకు ఇచ్చిన అడ్వాన్సులపై వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం.

2016-17 సంవత్సరం యొక్క మొత్తం ఆదాయంలో నిర్వహణేతర ఆదాయం 3.28 శాతంగా ఉంది మరియు గత మూడు సంవత్సరాలకి సంబంధించి మొత్తం ఆదాయంలో, నిర్వహణేతర ఆదాయం సగటున 2.84 శాతంగా ఉంది. నిర్వహణేతర ఆదాయం 2014-17 మూడు సంవత్సరాల కాలంలో 64.76 శాతం వృద్ధి చెందింది.

### 3.2.2 సంస్థాగత నిర్మాణం

సంస్థ యొక్క నిర్వహణను వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టరు అధ్యక్షత వహించే నిర్దేశక మండలి (బోర్డు ఆఫ్ డైరెక్టర్లు) ఆధీనంలో ఉంది.

### 3.2.3 ప్రక్రియ మరియు నమూనా సేకరణ

31 మార్చి 2017 నుండి 31 మే 2017 వరకు తనిఖీ నిర్వహించడం జరిగింది. తనిఖీయొక్క ముఖ్య ఉద్దేశ్యమేమనగా ప్రకటనలు మరియు అద్దె ద్వారా వచ్చె నిర్వహణేతర ఆదాయాన్ని అత్యతధికంగా పెంచేందుకు సంస్థ పాటిస్తున్న పాలసీలు మరియు పద్ధతులు సమర్థవంతమైనవని ధృవీకరించుట. సంస్థకి మొత్తం 12 ప్రాంతీయ కార్యాలయాలు కలవు, ఇందులోని అయిదు[104] ప్రాంతీయ కార్యాలయాలలో మరియు సంస్థ ప్రధాన కార్యాలయంలోని దస్త్రాలను తనిఖీలో పరిశీలించడం జరిగింది.

### 3.2.4 తనిఖీలో బహిర్గతమైన విషయాలు

**తనిఖీలోఈ క్రింది లోపాలు గమనించడమైనది:**

#### 3.2.4.1 కృష్ణా రీజియన్ లో స్టాల్ ని అక్రమంగా కేటాయించుట

సంస్థచే జారీ చేయబడిన (జూలై 2012) సూచనల ప్రకారం టెండర్లను ఆహ్వానించే ముందే ప్రస్తుత మార్కెట్ ధరలను టెండర్ కమిటీ అంచనావేయాలి.

పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ (పి.ఎన్.బి.ఎస్), విజయవాడలో రెండు చిన్న డిజిటల్ థియేటర్లను స్థాపించుటకు 4,356 చ.అడుగుల ఖాళీ స్థలాన్ని[105] సంస్థ ఒక వ్యాపారవేత్తకు[106] నామినేషన్

[103] 2,707 అద్దెకు తీసుకున్న బస్సులతో కలిపి.

[104] అనంతపురము, చిత్తూరు, క్రిష్ణ, కర్నూలు మరియు విశాఖపట్నం

[105] పి.ఎన్.బి.ఎస్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్

పద్ధతిపై కేటాయించింది (ఆగష్టు 2015). ఈ స్థలాన్ని ₹ 3,53,185 (@ ₹ 81.08 చ. అ) వార్షిక లైసెన్సు రుసుము చొప్పున పదిహేను సంవత్సరాల[107] కాలానికిగాను సంస్థ కేటాయించింది. భోజనశాల మరియు జనరేటర్, బోరు లాంటివి ఏర్పాటు చేయుట కొరకు, ముందు కేటాయించిన ఖాళీ స్థలం యొక్క ప్రాంగణములోనే 3,773[108] చ.అ. అదనపు స్థలాన్ని కేటాయించాలని వ్యాపారవేత్త అభ్యర్థించాడు (డిసెంబరు 2015). ఈ అదనపు స్థలాన్ని పైన తెలిపిన అదే లైసెన్సు ధరకి పదిహేను సంవత్సరాల[109] కాలానికి సంస్థ కేటాయించింది.

సంస్థ (మార్చి మరియు జులై 2014) బేకరి నడుపుట కొరకు అదే ప్రాంగణములో రెండు ఖాళీ స్థలాలను[110] బహిరంగ టెండర్ల ద్వారా@ ₹246 మరియు @ ₹253/చ.అ. చొప్పున కేటాయించింది, ఈ ధర నామినేషన్ పద్ధతిపై కేటాయించిన దానికన్నా చాలా అధికం.

కావున, భోజనశాల కొరకు కేటాయించిన 2,640 చ.అ అదనపు స్థలాన్ని నామినేషన్ పద్ధతిపై కేటాయించడం వలన సంస్థకు ₹0.91 కోట్ల[111] (సెప్టెంబరు 2017 వరకు) ఆదాయ నష్టం వాటిల్లింది. ఒప్పందంలో మిగిలి వున్న కాలానికి కూడా సంస్థ ఆదాయ నష్టాన్ని భరించాల్సి ఉంటుంది.

ప్రభుత్వం సమాధానంలో తెలిపిందేమనగా (అక్టోబరు 2017) తక్కువ వైశాల్యం గల స్థలాలకు లైసెన్సు రుసుము అధింకంగాను మరియు ఎక్కువ వైశాల్యం గల స్థలాలకు లైసెన్సు రుసుము తక్కువగా ఉంటుంది.

ప్రభుత్వ సమాధానం ఆమోదయోగ్యమైనది కాదు, ఎందుకనగా జులై 2012లో జారీచేసిన సూచనలను అనుసరించి ప్రస్తుత మార్కెట్ ధరలను సంస్థ పరిశీలించలేదు. అయినప్పటికీ, టెండర్లను ఆహ్వానించకుండా నామినేషన్ పద్ధతిపైనే స్టాల్ ను కేటాయించింది.

### 3.2.4.2 *తిరుపతి బస్ డిపోలోని స్టాల్స్ ను రద్దుచేయుట*

తిరుపతి బస్ డిపోలో ఒక "సుందరమైన కార్పొరేట్ భవనాన్ని" అభివృద్ధి పరచుట కొరకు, డిపోలోని 8 స్టాల్స్[112] యొక్క లైసెన్సుదారులలో ఉన్న ఒప్పందాలను సంస్థ రద్దు చేసింది (నవంబరు/డిసెంబరు 2016). అనంతరం, ఈ 8 స్టాల్స్ ఉన్న స్థలంతో కలిపి మొత్తం

---

106 ఎమ్/ఎస్ ఆదిత్య ప్రణవ ఇన్ ఫ్రా& మేనేజ్ మెంట్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ

107 12 సెప్టెంబరు 2015 నుండి 11 సెప్టెంబరు 2020 వరకు

108 2,640 చ.అ (భోజన శాల) + 1,133 చ.అ (జనరేటర్, బోర్, మొదలగునవి)

109 11 సెప్టెంబరు 2030 వరకు

110 స్టాల్ నెం. ఎ-47 మరియు ఎ-52

111 2,640 చ.అ X (₹ 246 - ₹ 81.08) X 21 నెలలు (జనవరి 2016 నుండి సెప్టెంబరు 2017) = ₹ 0.91 కోట్లు

112 మార్చి 2016 నుండి మార్చి 2020 (స్టాల్ నెం.ఎస్.హెచ్.సి-2), మార్చి 2014 నుండి మార్చి 2019 (స్టాల్ నెం.ఎస్.హెచ్.ఒ-41), అక్టోబరు 2012 నుండి అక్టోబరు 2017 (స్టాల్ నెం.ఎస్.హెచ్.ఒ-42), జూలై 2012 నుండి జూలై 2017 (స్టాల్ నెం.ఎస్.హెచ్.ఒ-44 & 45), మార్చి 2016 నుండి మార్చి 2021 (స్టాల్ నెం.ఎస్.హెచ్.ఒ-62), మార్చి 2014 నుండి మార్చి 2019 (స్టాల్ నెం.ఎస్.హెచ్.ఒ-64), జనవరి 2016 నుండి జనవరి 2021 (స్టాల్ నెం.ఎస్.హెచ్.ఒ-65). ఈ మొత్తం స్థల వైశాల్యం 4,424 చ.అ

32,280 చ.అ స్థలాన్ని సంస్థ, నామినేషన్ పద్ధతిపై ఒక కొత్త లైసెన్సు దారుడికి[113] 25 సంవత్సరాల కాలానికి కేటాయించింది (అక్టోబరు 2016). లైసెన్స్ రుసుము నెలకి ₹ 8.15 లక్షలుగా నిర్ణయించబడింది. కానీ ఒప్పందం జరిగిన 5 నెలలలోనే సంస్థ, ఈ కేటాయింపును రద్దు చేసింది (మార్చి 2017).

తనిఖీలో గమనించినది ఏమనగా, డిపోని అభివృద్ధి చేయడానికి ఎలాంటి నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండానే సంస్థ ఒప్పందాలను రద్దు చేసింది. తదుపరి చేసిన కేటాయింపుని కూడా ఎటువంటి సమర్ధన లేకుండా సంస్థ రద్దు చేసింది. ఒప్పందాల అకాల రద్దు మరియు ఎటువంటి అభివృద్ధి చర్యలు చేపట్టకపోవడం వలన అప్పటికే కేటాయించిన 8 స్టాల్స్, డిసెంబరు 2016 నుండి సెప్టెంబరు 2017 వరకు ఖాళీగా ఉన్నాయి. డిపోని అభివృద్ధి పరచుటకు నిర్దిష్టమైన ప్రణాళిక లేనందువలన సంస్థకి ₹22.65 లక్షల[114] మేర ఆదాయనష్టం వాటిల్లింది.

ప్రభుత్వం తమ సమాధానంలో (అక్టోబరు 2017) తెలిపినది ఏమనగా, అధిక వాణిజ్య ఆదాయాలను పొందుట అనే లక్ష్యంతో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో 25 సంవత్సరాలకు గాను సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. అనంతరం, 4 దుకాణాల కొరకు టెండర్లు ఆహ్వానించబడ్డాయి మరియు ఇతర 4 దుకాణాలను అవి బస్ స్టేషన్‌లోకి ప్రయాణికుల రాకను నిరోధించేలా ఉన్నందున వాటిని మినహాయించడం జరిగిందని ప్రభుత్వం తెలిపింది.

ప్రభుత్వం సమాధానం ఆమోదయోగ్యమైనది కాదు ఎందుకనగా పైన తెలిపిన ప్రదేశాలను అభివృద్ధి పరిచే ఎటువంటి నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండానే 8 స్టాల్స్‌కి చెందిన అమలులో ఉన్న లైసెన్సులను సంస్థ రద్దు చేసింది.

### 3.2.4.3 *నిర్మించు, నిర్వహించు మరియు బదిలి చేయు సంస్థల నుండి బకాయిలను వసూలు చేయకపోవుట*

సంస్థ, రెండు ప్రదేశాలలోని[115] ఖాళీ భూములను నిర్మించు, నిర్వహించు మరియు బదిలి చేయు పద్ధతిపై అభివృద్ధి చేయుటకు 33 సంవత్సరాల కాలానికి గాను రెండు ఏజెన్సీలకు[116] కాంట్రాక్టులు ఇచ్చినది. అయితే, ఈ రెండు ఏజెన్సీలకి సంబంధించిన లీజు డీడ్‌ను సంబంధిత ప్రభుత్వ అధికారి వద్ద నమోదు చేయబడలేదు. ఒప్పందంలోని షరతులు మరియు నిబంధనల ప్రకారం ఏజెన్సీలు వార్షిక ప్రీమియంను ఒప్పందం చేసుకున్న తేది నుండి మరియు అదనపు అభివృద్ధి ప్రీమియంను (ఒప్పంద తేది నుండి మూడు

---

113 ఎమ్/ఎస్. బయోస్కోప్ ఫిలిమ్స్

114 నవంబరు/ డిసెంబరు 2016 నుండి సెప్టెంబు 2017 వరకు

115 (1) విశాఖపట్నం (7,573 చదరపు గజాలు) (2) రాజమండ్రి (2,423 చదరపు గజాలు).

116 (1) ఎమ్/ఎస్ గ్రీన్ వుడ్ మాల్స్ అండ్ మల్టీ ప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ & ఎమ్/ఎస్ ప్రత్యూష రిసోర్సెస్ & ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ కు ₹ 30,29,000 వార్షిక ప్రీమియం చొప్పున 2.12.2013 నుండి 1.12.2046 వరకు (2) ఎమ్/ఎస్ ఎస్.ఎస్. పరమ్ తేజ్ ఇన్ ఫ్రాస్టక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ & ఎమ్/ఎస్ విశిష్ట కంస్ట్రక్షన్ కు ₹ 24,23,000 వార్షిక ప్రీమియం చొప్పున 8.03.2015 నుండి 7.03.2048 వరకు

సరువత్సరాల తరువాత నుండి) చెల్లించవలెను ఒకవేళ చెల్లింపులలో జాప్యం జరిగినట్లయితే, ఏజెన్సీల నుండి సంవత్సరానికి 18 శాతం చొప్పున జరిమానా వసూలు చేయబడుతుంది.

ఏజెన్సీల నుండి వసూలు చేయవలసిన మొత్తము యొక్క వివరాలు పరిశీలించగా వెల్లడైనదేమనగా, మార్చి 2017 నాటికి ఏజెన్సీల నుండి ₹ 2.67 కోట్ల బకాయిలు రావలసి ఉన్నవి. ఈ వివరాలు 3.2 పట్టికలో తెలుపబడినవి:

*పట్టిక 3.2: ఏజెన్సీల నుండి వసూలు చేసిన మొత్తాల యొక్క వివరాలను చూపే పట్టిక*

| క్రమ సంఖ్య | ఏజెన్సీ | మార్చి 2017 నాటికి చెల్లించవలసిన బకాయిలు 2017 (₹) | ఏజెన్సీ నుండి వసూలు చేసిన పూచీ ధరావతు (₹) | పూచీ ధరావతు కంటె ఎక్కువగా ఉన్న బకాయిల మొత్తం (₹) |
|---|---|---|---|---|
| 1. | ఏజెన్సీ -1 | 1,62,37,190 | 71,25,000 | 91,12,190 |
| 2. | ఏజెన్సీ-2 | 1,04,26,086 | 20,01,000 | 84,25,086 |
| మొత్తము | | **2,66,63,276** | **91,26,000** | **1,75,37,276** |

*మూలం: సంస్థలు ఇచ్చిన సమాచారం*

తనిఖీ గమనించినది ఏమనగా, ఒప్పందంలోని నిబంధనలలో ఏజెన్సీలు పూర్తి లైసెన్సు రుసుమును చెల్లించాలని ఉన్నప్పటికీ సంస్థ, ఏజెన్సీల నుండి అనేక సందర్భాలలో పాక్షిక చెల్లింపులని అంగీకరించింది. పాక్షిక చెల్లింపులని అంగీకరించడం వలన తక్కువగా చెల్లించిన మొత్తాలు పోగై మార్చి 2017 నాటికి ₹ 2.67 కోట్లు అయింది. తనిఖీలో ఇంకనూ గమనించినది ఏమనగా, లీజు డీడ్లను నమోదు చేయకపోవడం వలన సంస్థ, ఏజెన్సీలకు రద్దు నోటీసు జారీ చేసినప్పటికీ బకాయిలను వసూలు చేయుటకు ఎటువంటి చట్ట బద్ధ చర్య తీసుకొనుటకు సంస్థకు వీలుపడదు.

ప్రభుత్వం తమ సమాధానంలో (అక్టోబరు 2017) ఏజెన్సీ-II యొక్క పూచీ ధారావత్తు మరియు బ్యాంకు హామీ జప్తుచేసిన తరువాత, ఒప్పందాన్ని రద్దు చేయుటకు తగిన చర్య తీసుకుంటామని తెలిపింది. ఇంకనూ ఏజెన్సీ-Iకి సంబంధించి ₹ 71.25 లక్షల బ్యాంకు హామీ సంస్థ వద్ద వుందని ప్రభుత్వం తెలిపింది. ఏజెన్సీ-II లీజు డీడ్ ను నమోదు చేయుట కొరకు సంబంధిత అధికారికి సమర్పించడం జరిగింది.

ప్రభుత్వ సమాధానం ఆమోదయోగ్యం కాదు ఎందుకనగా సంస్థ, క్రమం తప్పకుండా బకాయిలను వసూలు చేయాలి కానీ, సంస్థ అలాచేయుటలో విఫలం అయ్యింది. ఇంకనూ ఒప్పందం అమలులోకి వచ్చిన నాలుగు నెలలలోపు సంస్థ, ఏజెన్సీలచే లీజు డీడ్ ను నమోదు చేయించాలి. కానీ ఇప్పటివరకు (అక్టోబరు 2017) కూడా లీజు డీడ్ ను నమోదు చేయించుటలో సంస్థ విఫలం అయింది. సంస్థ ఏజెన్సీల నుండి పాక్షిక చెల్లింపులని అంగీకరించడం వలన ₹ 2.67 కోట్ల మేర బకాయిలు మరియు వడ్డీ పోగుచేయబడ్డాయి.

### 3.2.4.4 *ఆక్రమించిన స్థలానికి దామాషా పద్ధతిలో లైసెన్సు రుసుము వసూలు చేయకపోవుట*

బస్ స్టేషన్ లోని స్టాల్స్/ఖాళీ స్థలాలకి సంబంధించి లైసెన్సుదారులతో కుదిరిన ఒప్పందాలలోని షరతులు మరియు నింబంధనల ప్రకారం లైసెన్సుదారుడు ఒప్పందంలోని నిబంధనలను అతిక్రమించిన యెడల అతనిపై ₹1,000 జరిమానా విధంచబడుతుంది.

దస్త్రాల పరిశీలనలో వెల్లడైనదేమనగా 74 లైసెన్సుదారులు 15,000 చ.అ వైశాల్యం గల ఖాళీ స్థలాలను ఆక్రమించారు. వారికి కేటాయించినదానికి అదనంగా ఈ ఆక్రమణ జరిగింది. ఆక్రమించిన స్థలానికి గాను మొత్తం ₹ 0.61 లక్షలను లైసెన్సుదారులనుండి సంస్థ వసూలు చేసినది. 49 లైసెన్సుదారుల విషయంలో, ఆక్రమించిన స్థలానికి ₹ 1,000 చొప్పున అదనపు లైసెన్సురుసుమును సంస్థ వసూలు చేసినది, ఇద్దరు లైసెన్సుదారుల విషయంలో దామాషా పద్ధతిలో లైసెన్సురుసుము వసూలు చేసినది మరియు మిగిలిన 23 లైసెన్సుదారుల విషయంలో ఆక్రమించిన స్థలానికి ఎటువంటి జరిమానా వసూలు చేయలేదు.

తనిఖీలో గమనించినదేమనగా, లైసెన్సుదారులతో చేసుకున్న ఒప్పందాలలో ఆక్రమించిన స్థలానికి దామాషా పద్ధతిలో లైసెన్సురుసుము వసూలుచేయడానికి బదులుగా ₹1,000 వసూలు చేయాలనే అపరాధ క్లాజు ఉంది. ఏప్రిల్ లో 2013 నుండి ఫిబ్రవరి 2015 కాలానికిగాను ఆక్రమించిన స్థలానికి దామాషా పద్ధతిపై లైసెన్సు రుసుము లెక్కించగా ₹ 2.15 కోట్లు ***(అనుబంధం 3.1)*** వచ్చింది అయితే అదే కాలానికి ₹ 0.61 లక్షలు జరిమానా వసూలు చేయబడింది. ఇది ₹ 2.15 కోట్ల ఆదాయ నష్టానికి దారితీసింది.

ప్రభుత్వం ఆడిట్ పరిశీలనలను అంగీకరించింది మరియు లైసెన్సుదారుడు ఆక్రమించిన స్థలానికి దామాషా పద్ధతిలో లైసెన్సు రుసుమును విధించేలా ఒప్పందంలో సముచిత క్లాజుని చేర్చేలా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం తెలిపినది (అక్టోబరు 2017).

### 3.2.4.5 లైసెన్సు దారుల నుండి సేవా పన్నుని వసూలు చేయకపోవుట

20 జూన్ 2012 నాటి సేవాపన్ను నోటిఫికేషన్ నెం. 30/2012 ప్రకారం, అద్దెకు ఇచ్చిన స్థిరాస్తి ద్వారా పొందే ఆదాయంపై, ఆర్థిక చట్టం 1994 లోని సెక్షను 66బి కింద, పన్ను విధించబడుతుంది. అయితే 21 నెలల జాప్యం తరువాత సంస్థ ఒక సర్క్యులర్ ని జారీచేసింది (ఏప్రిల్ 2014). దీని ప్రకారం ఏప్రిల్ 2014 తరువాత కుదిరిన ఒప్పందాల విషయంలో లైసెన్సురుసుముపై సేవా పన్నును ఖచ్చితంగా వసూలు చేయాలి.

ఇంకనూ ఏప్రిల్ 2014కి ముందు జరిగిన ఒప్పందాలకు సంబంధించి వసూలు చేసిన లైసెన్సురుసుము సేవా పన్నుతో కలిపే వసూలు చేసినట్లు సంస్థ పరిగణించింది. అయితే ఒప్పందాల ప్రకారం లైసెన్సురుసుములో పన్నులు కలపి ఉండవు మరియు లైసెన్సుదారుడు వర్తించె అన్ని పన్నులను చెల్లించాలి.

తనిఖీలో గమనించినది ఏమనగా, భారత ప్రభుత్వం నోటిఫికేషన్ (నెం.30, 20 జూన్ 2012 తారీఖు) జారీచేసిన రెండు సంవత్సరాల తరువాత సంస్థ సర్క్యులర్ ని (ఏప్రిల్ 2014) జారీ చేసింది. దీని వలన జూన్ 2012 నుండి ఏప్రిల్ 2014 మధ్య సంస్థతో ఒప్పందాలు చేసుకున్న లైసెన్సుదారుల నుండి సంస్థ సేవా పన్నుని వసూలు చేయలేకపోయింది. సర్క్యులరు జారీచేయుటలో జరిగిన జాప్యానికి గల కారణాలు లభించలేదు.

**దీని వలన సంస్థకు, ₹ 9.83[117] కోట్ల సేవాపన్నును తమ సొంత వనరుల నుండి చెల్లించే పరిస్థితి వచ్చింది. ఇప్పటివరకు (మార్చి 2017) సంస్థ, పన్ను అధికారులకు ₹ 7.46 కోట్లను చెల్లించింది**

---

117 జూలై 2012 నుండి మార్చి 2014 వరకు ₹ 7.46 కోట్లు మరియు ఏప్రిల్ 2014 నుండి మార్చి 2017 వరకు ₹ 2.37 కోట్లు

**మరియు మిగిలిన ₹ 2.37 కోట్లను ఇంకా చెల్లించాల్సి ఉంది.** కావున, తన సొంత వనరుల నుండి పన్ను చెల్లించడం వలన సంస్థకు నష్టం మరియు లైసెన్సుదారులకు అనుచిత లబ్ధి చేకూరింది.

ప్రభుత్వం తమ సమాధానంలో (అక్టోబరు 2017) తెలిపినది ఏమనగా, సర్క్యులర్ జారీ చేయకముందే జరిగిన ఒప్పందాలలో సేవాపన్నుకు సంబంధించిన క్లాజు లేనందువలన ఈ ఒప్పందాలపై సేవాపన్నుని విధించడం అనేది సంస్థకు ఏమాత్రం నైతికం కాదు. ఇంకనూ, సేవాపన్ను భారాన్ని సంస్థే భరించి, దీనికి తగినట్లుగా లైసెన్సురుసుమును తగ్గించిందని ప్రభుత్వం తెలిపింది.

ప్రభుత్వం యొక్క సమాధానం ఆమోదయోగ్యమైనది కాదు, ఎందుకనగా లైసెన్సురుసుములో పన్నులు కలిపిలేనందున మరియు ఆర్థిక చట్టం 2012 ప్రకారం సేవాపన్నును ఖచ్చితంగా చెల్లించాలి.

### 3.2.4.6 ప్రకటనల హక్కులను కేటాయించకపోవుట

సంస్థ జారీ చేసిన సూచనల ప్రకారం, ప్రస్తుత ఒప్పందాలు ముగియడానికి మూడు నెలల ముందే టెండర్లను ఆహ్వానించాలి. ఒక వేళ ఏ కారణం చేత అయినా టెండర్లను ఆహ్వానించలేకపోతే క్రొత్త కాంట్రాక్టులను ఇచ్చేవరకు ప్రస్తుత కాంట్రాక్టులనే కొనసాగించాలి.

మూడు ప్రాంతీయ కార్యాలయాలలో[118] మూడు రకాల[119] బస్సులపై ప్రకటనలను ప్రదర్శించేందుకు సంస్థ, కొన్ని ప్రకటనల ఏజెన్సీలకు కాంట్రాక్టులను ఇచ్చినది. ఈ కాంట్రాక్టుల కాలం సెప్టెంబరు 2016 తో ముగిసింది.

తనిఖీలో గమనించినది ఏమనగా, పాత కాంట్రాక్టులు ముగిసి ఆరు నెలలు గడిచినప్పటికీ సంస్థ ప్రకటనల నుండి వచ్చే ఆదాయానికి అంతరాయం ఏర్పడకుండా తాజా కాంట్రాక్టులను ఇవ్వనూ లేదు మరియు ప్రస్తుత కాంట్రాక్టులను పొడిగించనూ లేదు. దీని ఫలితంగా సంస్థకు ₹ 77.26 లక్షల (సెప్టెంబరు 2016 నుండి మార్చి 2017) ఆదాయ నష్టం వాటిల్లింది. ఈ వివరాలు క్రింద పట్టికలో చూపబడ్డాయి పట్టిక 3.3:

*పట్టిక 3.3: కాంట్రాక్టులు ముగిసినప్పటికీ తిరిగి మరల బహుకరించబడిని బస్సుల వివరాలను చూపే పట్టిక.*

| ప్రాంతీయ కార్యాలయం పేరు | బస్సుల సంఖ్య | ఒప్పందం ముగిసిన తేదీ | ఒప్పందం ముగిసినప్పటి నుండి మార్చి 2017 వరకు గడచిన కాలం | నెలకి లైసెన్సు రుసుము (₹ లలో) | ఆదాయ నష్టం (₹ లక్షలలో) |
|---|---|---|---|---|---|
| క్రిష్ణ | 763 | సెప్టెంబరు 2016 | 6 నెలలు | 916 | 41.93 |
| గుంటూరు | 730 | సెప్టెంబరు 2016 | 6 నెలలు | 503 | 22.03 |
| పశ్చిమ గోదావరి | 398 | సెప్టెంబరు 2016 | 6 నెలలు | 557 | 13.30 |
| మొత్తము | | | | | 77.26 |

118 క్రిష్ణ, గుంటూరు మరియు పశ్చిమ గోదావరి

119 ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్, పల్లెవెలుగు బస్సులు

*మూలం: సంస్థ అందించిన వివరాలు*

ప్రభుత్వం తమ సమాధానంలో (అక్టోబరు 2017) తెలిపినది ఏమనగా, ప్రభుత్వానికి సంబంధించిన ప్రకటనలను నేరుగా తమకే కేటాయించాలని సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు సమాచార మరియు పౌరసంబంధాల శాఖను (ఐ&పి.ఆర్.డి) ఆశ్రయించింది, దీని వలన ప్రస్తుత కాంట్రాక్టుల కాలం ముగిసినప్పటికీ కొత్త టెండరులను ఆహ్వానించలేదు.

ప్రభత్వం యొక్క సమాధానం ఆమోదయోగ్యం కాదు, ఎందుకనగా సంస్థ తమ ఆదాయంలో అంతరాయం ఏర్పడకుండా కొత్త టెండరులను ఆహ్వానించటం లేదా ప్రస్తుత కాంట్రాక్టులను పొడిగించే చర్యలు చేపట్టలేదు.

### 3.2.4.7 *అద్దె బస్సులపై ప్రకటనలను ప్రదర్శించే ప్రకటన కాంట్రాక్టు యొక్క లైసెన్సు రుసుము తిరిగి చెల్లించుటలో అవకతవకలు*

అద్దెకు తెచ్చిన బస్సుల[120] లోపల మరియు వెలుపల ప్రకటనలను ప్రదర్శించేందుకు ముగ్గురు లైసెన్సు దారులతో[121] సంస్థ 12 ఒప్పందాలను (ఆగష్టు 2013 నుండి జూన్ 2014 మధ్య) చేసుకుంది. ప్రకటనల ఏజెన్సీలతో మరియు అద్దె బస్సుల యజమానులతో చేసుకున్న ఒప్పందాలలోని నిబంధనల ప్రకారం అద్దె బస్సులను ప్రకటనల కొరకు వినియోగించే హక్కు సంస్థకి ఉంది.

ఏప్రిల్ 2014 వరకు సొంత మరియు అద్దె బస్సులపై ప్రకటనలకు సంబంధించిన కాంట్రాక్టుల విషయంలో లైసెన్సుదారులు ప్రతి నెలా లైసెన్సు రుసుమును చెల్లించారు. అనంతరం ఒక లైసెన్సుదారుడు[122] (మొత్తం 12 ఒప్పందాలలో 9 ఒప్పందాలు ఇతనికి చెందినవి) తనకి ప్రకటనలు ప్రదర్శించుట కొరకు కేటాయించిన అద్దె బస్సులకు లైసెన్సు రుసుమును చెల్లించలేదు. అద్దె బస్సుల యజమానులు వారి బస్సులపై ప్రకటనలను ప్రదర్శించేందుకు తమని అనుమతించలేదు కావున, ప్రకటనల కాంట్రాక్టు పరిధి నుండి అద్దె బస్సులను మినహాయించాలని లైసెన్సుదారుడు సంస్థను అభ్యర్ధించాడు (ఏప్రిల్ 2014). ఇంకనూ, అద్దె బస్సుల విషయమై తాము అప్పటికే చెల్లించిన లైసెన్సు రుసుమును వాపసు చేయాలని లైసెన్సుదారుడు సంస్థను అభ్యర్ధించాడు. తదనుగుణంగా సంస్థ, ప్రకటనల కాంట్రాక్టు పరిధి నుండి అద్దె బస్సులను, పూర్వం నుండి వర్తించే విధంగా (మార్చి 2014 నుండి) మినహాయించింది (డిసెంబరు 2015). అనంతరం మరో ఇద్దరు లైసెన్సుదారుల[123] నుండి ఇదే విధమైన అభ్యర్ధనల మేరకు అద్దె బస్సులను, పూర్వం నుండి వర్తించే విధంగా ప్రకటనల కాంట్రాక్టు నుండి మినహాయించింది. అప్పటికే అద్దె బస్సుల కొరకు ముగ్గురు లైసెన్సుదారులు చెల్లించిన ₹0.79 కోట్ల లైసెన్సు రుసుమును సంస్థ, తమ సొంత బస్సులపై మార్చి 2017 వరకు ప్రకటనలను ప్రదర్శించుటకు లైసెన్సుదారుడు చెల్లించవలసిన లైసెన్సు రుసుముతో సర్దుబాటు చేసింది.

---

120 పల్లె వెలుగు మరియు ఎక్స్ ప్రెస్

121 ఎమ్/ఎస్ కౌషిక్ గ్రూప్ (ఒక ఒప్పందం), ఎమ్/ఎస్ యూని ఆడ్స్(తొమ్మిది ఒప్పందాలు), ఎమ్/ఎస్ .వలయం క్రియేషన్స్ (రెండు ఒప్పందాలు)

122 ఎమ్/ఎస్ యూని ఆడ్స్

123 ఎమ్/ఎస్ కౌషిక్ గ్రూప్ మరియు ఎమ్/ఎస్ .వలయం క్రియేషన్స్

తనిఖీలో గమనించినది ఏమనగా, అద్దె బస్సుల యజమానలతో సంస్థ చేసుకున్న ఒప్పందాల ప్రకారం అద్దె బస్సులను ప్రకటనల కొరకు వినియోగించే హక్కు సంస్థకి ఉన్నప్పటికీ వాటిపై ప్రకటనలు ప్రదర్శించాలని ప్రకటనలు ఏజెన్సీలను సంస్థ పట్టుబట్ట లేదు మరియు ఒప్పందాలలోని నిబంధలను సంస్థ అమలు పరచలేదు. కావున, ప్రకటనల ఏజెన్సీల అభర్ధనల మేరకు అద్దె బస్సులను ప్రకటనల కాంట్రాక్టు నుండి మినహాయించడం మరియు లైసెన్సు రుసుమును తిరిగి చెల్లించడం అనేవి ప్రకటనల ఏజెన్సీలతో చేసుకున్న ఒప్పందాలలోని నిబంధనలకు విరుద్ధం. **దీని వలన సెప్టెంబరు 2017 వరకు సంస్థకి ₹ 5.27 కోట్ల (₹ 0.79 కోట్లు కలిపి) ఆదాయ నష్టం వాటిల్లింది.**

ప్రభుత్వం తమ సమాధానంలో (అక్టోబరు 2017) తెలిపినది ఏమనగా, అద్దెకు తెచ్చిన బస్సులలో ఎక్కువ శాతం కొత్త బస్సులు కావడం వలన ప్రకటనలను తొలగించిన తరువాత ఆ బస్సుల యొక్క ఆకృతి పాడవుతుందని వాటి యజమానులు ఆందోళన చెందారు. ఇరు పక్షాలని శిక్షించకుండా సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు, పూర్వం నుండి వర్తించే విధంగా అద్దె బస్సులను మినహాయించడం మరియు అప్పటికే చెల్లించిన లైసెన్సు రుసుమును వాపసు చేసామని ప్రభుత్వం తెలిపింది.

ప్రభుత్వం యొక్క సమాధానం ఆమోదయోగ్యం కాదు, ఎందుకనగా ఒప్పందాలలోని షరతులు మరియు నిబంధల ప్రకారం అద్దె బస్సుల యజమానులు తమ బస్సులపై సంస్థ, ప్రకటనలను ప్రదర్శించేందుకు అంగీకరించారు. కావున, ప్రకటనల హక్కులను ఉప సంహరించుకోవటం అనేది ఒప్పందంలోని నిబంధనలకు విరుద్ధం.

### 3.2.4.8 *ప్రకటనల ఏజెన్సీ నుండి లైసెన్సు రుసుము వసూలు చేయకపోవుట*

ఒప్పందంలోని క్లాజు 8 ప్రకారం లైసెన్సు రుసుమును వరుసగా మూడు నెలల పాటు చెల్లించడంలో ఏజెన్సీ విఫలమైతే లేదా ఒక సంవత్సరములో నెలసరి వాయిదాలను చెల్లించడంలో మూడుసార్లు విఫలమైతే, కాంట్రాక్టుని రద్దు చేసే హక్కు సంస్థకి వుంటుంది. క్రిష్ణా రీజియన్ లోని బస్సులపై[124] ప్రకటనలు ప్రదర్శించేందుకు సంస్థ ఒక లైసెన్సుదారునితో[125] ఒప్పందం చేసుకుంది (సెప్టెంబరు 2011). ఒప్పంద కాల వ్యవధి సెప్టెంబరు 2011 నుండి సెప్టెంబరు 2016 వరకు అయిదు సంవత్సరాలు.

ఒప్పందం ప్రకారం లైసెన్సుదారుడు, లెసెన్సు రుసుమును సక్రమంగా చెల్లించకపోవడం వలన సంస్థ ఒప్పందాన్ని రద్దు చేసింది (14 సెప్టెంబరు 2016). ఒప్పందం సహజంగా ముగిసే తేదీకి కేవలం ఒక్కరోజు ముందు సెప్టెంబరు 2016లో సంస్థ ఒప్పందాన్ని రద్దు చేసింది. ఒప్పందం రద్దు చేసిన తేదీ నాటికి పోగైన బకాయిలు ₹ 138.04 లక్షలుగా ఉన్నవి.

తనిఖీలో గమనించినది ఏమనగా, ఏజెన్సీ, మొత్తం నెలసరి లైసెన్సు రుసుమును చెల్లించవలసిందిగా ప్రకటన ఏజెన్సీతో చేసుకున్న ఒప్పందంలోని క్లాజు 7 తెలియజేస్తున్నప్పటికీ అనేక సందర్భాలలో సంస్థ, ఏజెన్సీ నుండి పాక్షిక చెల్లింపులను అంగీకరించింది. పాక్షిక చెల్లింపులను అంగీకరించడం వలన ఒప్పంద కాలంలో బకాయిలు

---

[124] ఎమ్/ఎస్ శుభకృతి ఆడ్స్

[125] రెండు సంవత్సరాలు పై బడిన పల్లెవెలుగు బస్సులు, ఎక్స్ ప్రెస్ బస్సులు, సిటీ బస్సులు మరియు జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ క్రింద కొనుగోలు చేసిన అన్ని బస్సులు

పోగౌతూ వచ్చాయి. తనిఖీలో ఇంకనూ గమనించినది ఏమనగా, ఈ బకాయిలను వసూలు చేయుటకు సంస్థ ఎటువంటి చర్యనూ చేపట్టలేదు. ఈ పోగైన బకాయిలు జూన్ 2015లో పూచీ ధరావత్తుని అధిగమించాయి. మొత్తం ₹138.04 లక్షల బకాయిలు ఉండగా ₹47.33 లక్షల పూచీ ధరావత్తుని సంస్థ జప్తు చేసింది. కావున, బకాయిల వసూలుకు తగిన విధానం అనుసరించకపోవుట వలన సంస్థకు ₹ 90.71 లక్షల నష్టం వాటిల్లింది.

ప్రభుత్వం తమ సమాధానంలో (అక్టోబరు 2017), చెల్లించాల్సిన బకాయిలను వసూలు చేయుటకు ఒక సివిల్ వ్యాజ్యం దాఖలు (మార్చి 2017) చేసామని తెలిపింది.

ప్రభుత్వ సమాధానం ఆమోదయోగ్యం కాదు ఎందుకనగా ఒప్పందం ప్రకారం బకాయిలను వసూలు చేయుటలో సంస్థ విఫలమైంది.

**ముగింపు**

సంస్థ, బహిరంగ టెండర్ పద్ధతిని పాటించకుండా ప్రస్తుత మార్కెట్ ధరల కంటే తక్కువ ధరలకే ఖాళీ స్థలాలను కేటాయించింది. అందుబాటులో ఉన్న పూచీ ధరావత్తు కంటే అధికంగా లైసెన్సు రుసుము మరియు లీజు ప్రీమియం బకాయిలు పోగవుటకు సంస్థ అనుమతించడం వలన సంస్థ యొక్క ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోలేని పరిస్థితి ఏర్పడింది. కేటాయించిన స్థలానికంటే అదనంగా ఆక్రమించిన స్థలం విషయంలో దామాషా లైసెన్సు రుసుమును వసూలు చేయాలనే నిబంధన, లైసెన్సుదారునితో దుకాణాలు/ ఖాళీ స్థలాలల కొరకు చేసుకున్న ఒప్పందంలో లేదు. చట్ట బద్ధమైన అన్ని బకాయిలలను వసూలు చేయాలనే నిబంధన ఒప్పందాలలో ఉన్నప్పటికీ, లైసెన్సుదారుల నుండి సంస్థ సేవా పన్నుని వసూలు చేయకపోవడం వలన ఆ భారం సంస్థపై పడింది. అద్దె బస్సులు/ ప్రకటనల ఒప్పందాలలోని షరతులు మరియు నిబంధనలను సంస్థ అమలు పరచలేదు మరియు ప్రకటనల కాంట్రాక్టు విషయంలో అద్దె బస్సులను మినహాయించట మరియు లైసెన్సు రుసమును వాపసుచేయుట వలన ఆదాయాన్ని పొందే అవకాశాన్ని సంస్థ కోల్పోయింది.

## 3.3 నివారించదగిన వడ్డీ

| |
|---|
| బస్సులను కొనుగోలు చేయుటకు ఋణాన్ని అవరానుకూలం తీసుకోవడంలో విఫలం చెందడం వలన ఆ ఋణాన్ని స్వల్పకాల డిపాజిట్లలో నిలుపుట జరిగింది. దీని వలన ₹4.52 కోట్ల మేర నివారించదగిన వడ్డీ భారం పడింది. |

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (సంస్థ) బస్సులను కొనుగోలు చేయుటకు, ₹400 కోట్ల నిర్ణీతకాల ఋణం కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాదు (అక్టోబరు 2015) మరియు హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ కంపెని లిమిటెడ్ (హడ్కో) విజయవాడ వారిని సంప్రదించింది. ఎస్.బి.ఐ ₹100 కోట్లు (సంవత్సరానికి 10.80 శాతం వడ్డీ చొప్పున) (ఫిబ్రవరి 2016) మరియు హడ్కో ₹300 కోట్లు (సంవత్సరానికి 10.65 శాతం వడ్డీ చొప్పున) (మార్చి 2016) మంజూరు చేసాయి.

హడ్కోతో చేసుకున్న ఋణ ఒప్పందంలోని నిబంధనలు మరియు షరతుల (క్లాజు 2.5) ప్రకారం, అవసరానుకూలం లేదా ప్రాజెక్టు అమలులోని ప్రగతిని ఆధారం చేసుకుని, హడ్కోచే నిర్ణయించిన విధంగా, ఏక మొత్తంలో లేదా తగినన్ని వాయిదాలలో ఋణం

చెల్లింపబడుతుంది. ఇంకనూ ఎస్.బి.ఐ/హడ్కోతో చేసుకున్న ఒప్పందంలోని నిబంధనలు మరియు షరతుల ప్రకారం/మంజూరు పత్రం ప్రకారం, ఏ ఉద్దేశ్యము కొరకు ఋణం మంజూరు చేయబడిందో దాని కొరకు మాత్రమే ఋణాన్ని ఉపయోగించవలెను.

బస్సుల కొనుగోలు కొరకు చేసే చెల్లింపుల కాల పట్టిక ప్రకారం జూన్ 2016 నుండి జూన్ 2017 మధ్య కాలంలో సంస్థ చెల్లింపులు జరపాలి. ఈ చెల్లింపుల కాలపట్టిక సరఫరాదారులు సరఫరా చేసే బస్సుల సంఖ్యపై ఆధారపడి ఉంటుంది.

నిర్ణీతకాల ఋణాన్ని సంస్థ తీసుకొనుట మరియు వాటిని వినయోగించుట లాంటి వివరాలను పరిశీలించగా, ఎస్.బి.ఐ నుండి సంస్థ ₹ 100 కోట్ల ఋణాన్ని తీసుకున్నట్లు (ఫిబ్రవరి/మార్చి 2016) వెల్లడైనది. సంస్థ, ఈ మొత్తంలో ₹57 కోట్లను బస్సుల కొనుగోలు కొరకు (ఫిబ్రవరి 2016 నుండి మే 2016) వినియోగించింది. సంస్థ, మిగిలిన ₹43 కోట్ల ఋణ మొత్తాన్ని, సంవత్సరానికి 7.30/6.75 శాతం వడ్డీ చొప్పున అక్టోబరు 2016 వరకు, ఇతర బ్యాంకుల స్వల్పకాల డిపాజిట్లలో జమచేసింది (మార్చి 2016). ఈ డిపాజిట్లపై ₹ 1.86 కోట్ల వడ్డీని సంస్థ ఆర్జించగా, ఇదే కాలానికి ₹ 2.81 కోట్లను సంస్థ వడ్డీగా చెల్లించింది. అదే విధంగా హడ్కో నుండి సంస్థ తీసుకున్న (మార్చి/మే 2016) ₹ 300 కోట్ల ఋణంలో ₹ 23 కోట్లను బస్సుల కొనుగోలు కొరకు (జూలై మరియు ఆగష్టు 2016 కాలంలో) వినియోగించింది మరియు ₹ 6 కోట్లను ఇతర కార్యకలాపాలపై ఖర్చు చేసింది. మిగిలిన ₹ 271 కోట్లను సంస్థ ఇతర బ్యాంకుల స్వల్పకాల డిపాజిట్లలో (సంవత్సరానికి 6.50 నుండి 9.03 శాతం వడ్డీ చొప్పున) జమచేసింది. ఈ డిపాజిట్లపై, మార్చి 2016 నుండి నవంబరు 2016 కాలానికిగాను, ₹ 7.47 కోట్ల వడ్డీని సంస్థ ఆర్జించగా, ఇదే కాలానికి ₹ 11.04 కోట్లను సంస్థ వడ్డీగా చెల్లించింది.

తనిఖీలో గమనించినది ఏమనగా, ఏ ఉద్దేశ్యం కొరకైతే బ్యాంకు/హడ్కో నుండి ఋణం తీసుకోబడినదో ఆ ఉద్దేశ్యం నెరవేరలేదు. ఇది బ్యాంకు/హడ్కోతో కుదిరిన ఒప్పందంలోని షరతులు మరియు నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించడమే.

ఇంకనూ, నిరుపయోగముగా ఉన్న ఋణం మొత్తంపై ₹4.52 కోట్ల నివారించగిన వడ్డీని సంస్థ భరించాల్సి వచ్చింది. అవసరానుగుణంగా ఋణాన్ని తీసుకొని వుంటే ఈ భారాన్ని సంస్థ నివారించివుండేది.

ప్రభుత్వం తమ సమాధానంలో (ఆగష్టు 2017) చెప్పినది ఏమనగా, ఎస్.బి.ఐ మరియు హడ్కో వారు నిర్ణీత కాల ఋణాన్ని వినియోగించుకోమని సంస్థను నిరంతరంగా అభ్యర్థించారు. అందువలన తక్షణమే ఋణాన్ని తీసుకోకపోతే మంజూరు చేసిన ఋణాన్ని బ్యాంకులు ఉపసంహరించుకుంటాయేమోనని భావించి, సంస్థ ఆ ఋణాన్ని బ్యాంకుల నుండి తీసుకుంది. అయితే, అవసరానుకూలం మాత్రమే ఋణాన్ని వినియోగించుకోవాలనని సంస్థను ఆదేశించామని ప్రభుత్వం తెలిపింది.

## 3.4 నివారించదగిన అదనపు వ్యయం

| |
|---|
| టెండర్ల ద్వారా ఔషధ తయారీదార్ల నుండి ఔషధాలను సేకరించే స్థాపిత పద్ధతిలో కాకుండా పంపిణీదారు వద్ద నుండి అధిక ధరలకు ఔషధాలను సేకరించడం వలన సంస్థకు ₹ 1.75 కోట్ల అదనపు వ్యయం జరిగింది. |

పూర్వపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏ.పి.ఎస్.ఆర్.టి.సి) తమ ఉద్యోగుల వైద్య అవసరాలకోసం 1978లో హైదరాబాదులో ఒక వైద్య శాలను స్థాపించింది. సంస్థకు 34 ఔషధశాలలు కలవు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ అనంతరం, అవశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తమ నిర్వహణను 3 జూన్ 2015 నుండి వేరుగా మొదలు పెట్టింది. సంస్థ, తన పరిపాలనా యంత్రాంగాన్ని 27 జూన్ 2016న విజయవాడకు తరలించింది. ఏ.పి.ఎస్.ఆర్.టి.సి విభజన తరువాత, వైద్యశాల మరియు 14 ఔషధశాలలు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టి.ఎస్.ఆర్.టి.సి) వారి నియంత్రణలోకి వెళ్ళాయి. అవశేష ఆంధ్రప్రదేశ్ లోని, తమ ఉద్యోగులకు వైద్య సదుపాయాలు సమకూర్చుటకు సంస్థ వద్ద 20 వైద్య శాలలు మిగిలాయి.

విభజనకు పూర్వం వాడుకలో ఉన్న పద్ధతి ప్రకారం తమ వద్ద నమోదుకాబడిన గుర్తించిన/ ఆమోదించిన ఔషధ తయారీదార్ల నుండి పరిమిత టెండరుల ద్వారా ఏ.పి.ఎస్.ఆర్.టి.సి (కాంట్రాక్ట్ సెల్) ఔషధాలను కొనుగోలు చేయుచుండెను. ఔషధాల కొనుగోలు ముఖ్య వైద్యాధికారి/వైద్యశాల మరియు ఔషధశాలల వైద్యుల నుండి అందిన ఇండెంట్లపై ఆధారపడి వుండెను. విభజన అనంతరం, ఏప్రిల్ 2016 వరకు సంస్థ తమ ఔషధశాలల యొక్క ఔషధ అవసరాలను వైద్యశాల (టి.ఎస్.ఆర్.టి.సి) ద్వారా సమకూర్చుకుంది. టి.ఎస్.ఆర్.టి.సి కూడా అప్పటికే ఆచరణలో ఉన్న పద్ధతి అనగా ఔషధ తయారీదారుల నుండి టెండర్ల ద్వారా సంస్థకు అవసరమైన ఔషధాలను కొనుగోలు చేసింది.

అయితే వైద్యశాల నుండి ఔషధ సరఫరా సంతృప్తి కరంగా లేకపోవడం వలన ఎమ్/ఎస్ అపోలో ఫార్మసీ లిమిటెడ్ (పంపిణీదారుడు) నుండి ఔషధాలను కొనుగోలు చేయుటకు సంస్థ నిర్ణయించింది (ఏప్రిల్ 2016). కొనుగోలు ఉత్తర్వు ప్రకారం, పంపిణీదారుడు ఔషధాలు/ సర్జికల్ వస్తువులు/ఐ.వి ఫ్లూయిడ్స్/కన్ స్యూమబుల్స్[126] ను ఔషధ శాలలకు సరఫరా చేయాలి. ఇంకనూ మే 2016 నుండి పంపిణీదారుడు స్వీకారయోగ్యమైన బ్రాండెడ్ జీవరక్షక ఔషధాలను సంస్థ యొక్క లబ్ధిదారులకు[127] దాని దుకాణాల ద్వారా సరఫరా చేయవలెను. మే 2016 నుండి మార్చి 2017 కాలంలో ₹ 2.30 కోట్ల (17.50 *శాతం* డిస్కౌంట్ తో) విలువ గల ఔషధాలను పంపిణీదారుడి నుండి సంస్థ కొనుగోలు చేసింది.

తనిఖీలో గమనించినది ఏమనగా, విభజనకు ముందు ఏ.పి.ఎస్.ఆర్.టి.సి ఆచరించిన పద్ధతి అనగా ఔషధ తయారీదార్ల నుండి పరిమిత టెండర్ల ద్వారా ఔషధాలను కొనుగోలు చేసే పద్ధతిని సంస్థ ఆచరించలేదు. టి.ఎస్.ఆర్.టి.సి ఈ పూర్వ పద్ధతిని విభజన తరువాత కూడా

126 ఔషధ శాలల యొక్క వేరు వేరు నెల వారి ఇండెంట్ల ఆధారంగా ఔషధ శాలలకు కావలసిన వాటి ప్రకారం

127 ఔషధ శాలలలోని వైద్యులు జారీ చేసిన వేరు వేరు ప్రిస్క్రిప్షన్ల ఆధారంగా ఉద్యోగులకు, పంపిణీదారుడు తమ దుకాణాల నుండి ఇచ్చుట

పాటించింది. అయినప్పటికీ సంస్థ పంపిణీదారుడి నుండి అధిక ధరలకు ఔషధాలను కొనుగోలు చేసింది. తనిఖీలో ఇంకనూ గమనించినది ఏమనగా, ఔషధ తయారీదారులు ఎమ్.ఆర్.పిపై 50 నుండి 90 శాతం మేర డిస్కొంట్లు అందించు చుండేవారు. మే 2016 నుండి మార్చి 2017 కాలంలో సంస్థ పంపిణీదారుడి నుండి ₹ 2.30 కోట్ల విలువ గల ఔషధాలను కొనుగోలు చేసింది. తయారీదారుడి నుండి నేరుగా కొనుగోలుచేసినట్లైతే ఈ ఔషధాల విలువ ₹0.55 కోట్లుగా ***(అనుబంధం 3.2)*** లెక్కించబడింది. అందువలన తయారీదారుడి నుండి కొనుగోలు చేసిన ఔషధాల ధర కంటే అధిక ధరలకు పంపిణీదారుడి నుండి కొనుగోలు చేయడంతో సంస్థకు ₹1.75 కోట్ల అదనపు వ్యయం జరిగింది.

ప్రభుత్వం తన సమాధానంలో (ఆగష్టు 2017) చెప్పినది ఏమనగా, కావలసిన మానవ వనరులను మరియు మౌలిక సదుపాయాలను సమకూర్చుతున్నామని మరియు పూర్వ పద్ధతిని పునరుద్ధరించి ఔషధాల కొనుగోలును చేపడతామని తెలిపింది.

హైదరాబాద్
తేది

**(ఎల్. తౌచ్ఛాంగ్)**
ప్రధాన మహాగణకులు (ఆడిట్)
ఆంధ్రప్రదేశ్

*ధృవీకరించడమైనది*

కొత్త ఢిల్లీ
తేది

**(రాజీవ్ మహర్షి)**
భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్

# అనుబంధాలు

## అనుబంధం 1.1(ఎ)

## వార్షిక లెక్కలు బకాయిలో ఉన్న పి.ఎస్.యులలో రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన పెట్టుబడులను చూపే పట్టిక (ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు మాత్రమే చెందినవి).

(పేరా 1.11లో తెలిపినవి)

(వరుస 4 & 6 నుండి 8 వరకు అంకెలు ₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | రంగం మరియు కంపెనీ పేరు | వార్షిక లెక్కలు ఖరారు కాబడిన సంవత్సరం | చెల్లించిన మూలధనం | ఖరారుకాని లెక్కలకు చెందిన కాలం | వార్షిక లెక్కలు బకాయిపడిన సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన పెట్టుబడులు | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | ఈక్విటీ | ఋణాలు | గ్రాంట్లు |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| ఎ. | పనిచేయుచున్న ప్రభుత్వ కంపెనీలు | | | | | | |
| | వ్యవసాయం మరియు అనుబంధము | | | | | | |
| 1 | ఆంధ్రప్రదేశ్ సెంటర్ ఫర్ అడ్వాన్సడ్ రీసర్చ్ ఆన్ లైవ్ స్టాక్ ప్రైవేట్ లిమిటెడ్ | 2014-15 | 0.01 | 2015-16 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| 2 | ఆంధ్రప్రదేశ్ మాంస అభివృద్ధి సంస్థ లిమిటెడ్ | 2013-14 | 6.87 | 2014-15 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2015-16 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| | మొత్తము | | 6.88 | | 0.00 | 0.00 | 0.00 |
| | ఆర్థిక | | | | | | |
| 3 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ లిమిటెడ్ | మొదటి లెక్కలు సమర్పించలేదు | 4.00 | 2015-16 | 0.00 | 0.00 | 100.00 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 1000.00 |
| 4 | ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ లిమిటెడ్ | 2015-16 | 25.00 | 2016-17 | 0.00 | 0.00 | 75.00 |
| | మొత్తము | | 29.00 | | 0.00 | 0.00 | 1175.00 |
| | మౌలిక సదుపాయాలు | | | | | | |
| 5 | అమరావతి అభివృద్ధి సంస్థ లిమిటెడ్ | మొదటి లెక్కలు సమర్పించలేదు | 100.00 | 2015-16 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2016-17 | 100.00 | 0.00 | 0.00 |
| 6 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్ నెట్ లిమిటెడ్ | 2015-16 | 7.00 | 2016-17 | 0.00 | 135.00 | 53.46 |
| 7 | ఆంధ్రప్రదేశ్ గ్యాస్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ప్రై) లిమిటెడ్ | 2015-16 | 55.44 | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| 8 | ఆంధ్రప్రదేశ్ టౌన్ షిప్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ | మొదటి లెక్కలు సమర్పించలేదు | 0.25 | 2016-17 | 0.25 | 20.00 | 0.00 |

| క్రమ సంఖ్య | రంగం మరియు కంపెనీ పేరు | వార్షిక లెక్కలు ఖరారు కాబడిన సంవత్సరం | చెల్లించిన మూలధనం | ఖరారుకాని లెక్కలకు చెందిన కాలం | వార్షిక లెక్కలు బకాయిపడిన సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన పెట్టుబడులు | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | ఈక్విటీ | ఋణాలు | గ్రాంట్లు |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | ఏ.పి టవర్స్ లిమిటెడ్ | మొదటి లెక్కలు సమర్పించలేదు | 5.00 | 2016-17 | 5.00 | 0.00 | 1.00 |
| 10 | భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ సంస్థ లిమిటెడ్ | 2015-16 | 4.00 | 2016-17 | 3.00 | 50.00 | 0.00 |
| 11 | గ్రేటర్ విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ | మొదటి లెక్కలు సమర్పించలేదు | 0.05 | 2015-16 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2016-17 | 0.03 | 0.00 | 200.00 |
| 12 | కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ | మొదటి లెక్కలు సమర్పించలేదు | 200.00 | 2016-17 | 99.98 | 0.00 | 1.88 |
| | మొత్తము | | 371.74 | 0 | 208.26 | 205.00 | 256.34 |
| | తయారీ | | | | | | |
| 13 | ఆంధ్రప్రదేశ్ మెడ్ టెక్ జోన్ లిమిటెడ్ | మొదటి లెక్కలు సమర్పించలేదు | 0.01 | 2016-17 | 0.01 | 0.00 | 2.96 |
| 14 | ఒంగోలు ఐరన్ ఓర్ మైనింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ | 2015-16 | 0.11 | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| | మొత్తము | | 0.12 | 0.00 | 0.01 | 0.00 | 2.96 |
| | సేవలు | | | | | | |
| 15 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ | 2015-16 | 0.05 | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| 16 | విజయవాడ అర్బన్ ట్రాన్స్ పోర్ట్ కంపెనీ లిమిటెడ్ | మొదటి లెక్కలు సమర్పించలేదు | 0.50 | 2012-13 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2013-14 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2014-15 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2015-16 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| 17 | వైజాగ్ అపారెల్ పార్క్ ఫర్ ఎక్స్ పోర్ట్ లిమిటెడ్ | 2015-16 | 0.05 | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| | మొత్తము | | 0.60 | | 0.00 | 0.00 | 0.00 |
| | ఇతరములు | | | | | | |
| 18 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ లిమిటెడ్ | 2015-16 | 7.36 | 2016-17 | 0.00 | 0.00 | 301.94 |
| 19 | ఆంధ్రప్రదేశ్ మహిళ సాధికార సంస్థ లిమిటెడ్ | మొదటి లెక్కలు సమర్పించలేదు | 10.00 | 2014-15 | 0.00 | 0.00 | 0.00 |

| క్రమ సంఖ్య | రంగం మరియు కంపెనీ పేరు | వార్షిక లెక్కలు ఖరారు కాబడిన సంవత్సరం | చెల్లించిన మూలధనం | ఖరారుకాని లెక్కలకు చెందిన కాలం | వార్షిక లెక్కలు బకాయిపడిన సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన పెట్టుబడులు | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | ఈక్విటి | ఋణాలు | గ్రాంట్లు |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| | | | | 2015-16 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 2405.62 |
| 20 | ఆంధ్రప్రదేశ్ అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ | 2015-16 | 0.25 | 2016-17 | 0.25 | 0.00 | 15.72 |
| 21 | కృష్ణపట్నం ఇంటర్నేషనల్ లెదర్ కాంప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ | 2014-15 | 0.10 | 2015-16 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| 22 | రైతు సాధికార సంస్థ లిమిటెడ్ | మొదటి లెక్కలు సమర్పించలేదు | | 2014-15 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2015-16 | 0.00 | 0.00 | 0.00 |
| | | | 1.00 | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| | మొత్తము | | 18.71 | | 0.25 | 0.00 | 2723.28 |
| | స్థూల మొత్తము | | 427.05 | | 208.52 | 205.00 | 4157.58 |

## అనుబంధం 1.1(బి)

### వార్షిక లెక్కలు బకాయిలో ఉన్న పి.ఎస్.యులలో (విభజన దశలో ఉన్నవి) రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన పెట్టుబడులను చూపే పట్టిక

*(పేరా 1.11లో తెలిపినవి)*

**(వరుస 4 & 6 నుండి 8 వరకు అంకెలు ₹ కోట్లలో)**

| క్రమ సంఖ్య. | రంగం మరియు కంపెనీ పేరు | వార్షిక లెక్కలు ఖరారు కాబడిన సంవత్సరం | చెల్లించిన మూలధనం | ఖరారుకాని లెక్కలకు చెందిన కాలం | వార్షిక లెక్కలు బకాయిపడిన సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన పెట్టుబడులు | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | ఈక్విటి | ఋణాలు | గ్రాంట్లు |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| ఎ. | పనిచేయుచున్న ప్రభుత్వ కంపెనీలు | | | | | | |
| | విద్యుత్ | | | | | | |
| 1. | ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ పవర్ కంపెనీ లిమిటెడ్ | మొదటి లెక్కలు సమర్పించలేదు | 0.25 | 2008-09 | 0 | 0 | 2.44 |
| | | | | 2009-10 | 0 | 0 | 1.57 |
| | | | | 2010-11 | 0 | 0 | 0.23 |
| | | | | 2011-12 | 0 | 0 | 0.89 |
| | | | | 2012-13 | 0 | 0 | 0.98 |
| | | | | 2013-14 | 0 | 0 | 0.52 |
| | | | | 2014-15 | 0 | 0 | 0.67 |
| | | | | 2015-16 | 0 | 0 | 1.31 |
| | | | | 2016-17 | 0 | 0 | 1.41 |
| | మొత్తము | | 0.25 | | 0.00 | 0.00 | 10.02 |
| | మౌలిక సదుపాయాలు | | | | | | |
| 2 | ఆంధ్రప్రదేశ్ రాజీవ్ స్వగృహ సంస్థ లిమిటెడ్ | 2014-15 (2 నెలలు) | 0.05* | 2015-16 | 0 | 0 | 0 |
| | | | | 2016-17 | 0 | 0 | 0 |
| 3 | మౌలిక సదుపాయాల సంస్థ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ | 2014-15 | 30.12 | 2015-16 | 0 | 0 | 0 |
| | | | | 2016-17 | 0 | 0 | 5.00 |
| | మొత్తము | | 30.17 | | 0.00 | 0.00 | 5.00 |
| | ఆర్థిక | | | | | | |
| 4 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలన చిత్ర, టెలివిజన్ మరియు నాటకరంగ స్థల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ | 2015-16 | 6.22 | 2016-17 | 0 | 0 | 2.62 |
| | మొత్తము | | | | 0.00 | | 2.62 |
| | స్థూల మొత్తము | | | | 0.00 | 0.00 | 17.64 |

* నివేదిక ఖరారు చేసే సమయానికి విభజన అనంతర లెక్కలు సవమర్పించకపోవుట వలన విభజనకు ముందు వాటా మూలధనమును చూపించడం జరిగింది.

## అనుబంధం 1.1 (సి)
## వార్షిక లెక్కలు బకాయిలో ఉన్న పి.ఎస్.యులలో (విభజన వలన ఏర్పడినవి*) రాష్ట్ర ప్రభుత్వము పెట్టిన పెట్టుబడులను చూపే పట్టిక

*(పేరా 1.10 & 1.11లో తెలిపినవి)*

**(వరుస 4 & 6 నుండి 8 వరకు అంకెలు ₹ కోట్లలో)**

| క్రమ సంఖ్య | రంగం మరియు కంపెనీ పేరు | వార్షిక లెక్కలు ఖరారు కాబడిన సంవత్సరం | చెల్లించిన మూలధనం | ఖరారుకాని లెక్కలకు చెందిన కాలం | వార్షిక లెక్కలు బకాయిపడిన సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన పెట్టుబడులు | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | ఈక్విటి | ఋణాలు | గ్రాంట్లు |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| ఎ | పనిచేయుచున్న ప్రభుత్వ కంపెనీలు | | | | | | |
| | వ్యవసాయము మరియు అనుబంధము | | | | | | |
| 1 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అభివృధి సంస్థ లిమిటెడ్ | 2013-14 | 12.72 | 2014-15 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2015-16 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| 2 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ | 2014-15 | 21.50 | 2015-16 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| 3 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ | 2014-15 | 133.81 | 2015-16 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| | మొత్తము | | 168.03 | | 0.00 | 0.00 | 0.00 |
| | ఆర్థిక | | | | | | |
| 4 | ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ సంస్థ లిమిటెడ్ | 2015-16 | 16.91 | 2015-16 | 0.00 | 0.00 | 215.22 |
| 5 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రైస్తవ మైనారిటి ఆర్థిక సంస్థ లిమిటెడ్ | 2013-14 | 0.00# | 2014-15 | 0.00 | 0.00 | 0.17 |
| | | | | 2015-16 | 0.00 | 0.00 | 16.50 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 55.68 |
| 6 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటి ఆర్థిక సంస్థ లిమిటెడ్ | 2013-14 | 2.91 | 2014-15 | 0.00 | 3.80 | 20.03 |
| | | | | 2015-16 | 0.00 | 0.00 | 58.00 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 88.32 |
| | మొత్తము | | 19.82 | | 0.00 | 3.80 | 453.92 |
| | మౌలిక సదుపాయాలు | | | | | | |
| 7 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్ | 2013-14 | 0.75 | 2014-15 | 0.00 | 0.00 | 0.00 |

| క్రమ సంఖ్య | రంగం మరియు కంపెనీ పేరు | వార్షిక లెక్కలు ఖరారు కాబడిన సంవత్సరం | చెల్లించిన మూలధనం | ఖరారుకాని లెక్కలకు చెందిన కాలం | వార్షిక లెక్కలు బకాయిపడిన సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన పెట్టుబడులు | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | ఈక్విటీ | ఋణాలు | గ్రాంట్లు |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| | | | | 2015-16 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| 8 | ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ లిమిటెడ్ | 2013-14 | 96.23 | 2014-15 | 0.25 | 0.00 | 0.00 |
| | | | | 2015-16 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| 9 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ లిమిటెడ్ | 2014-15 | 9.52 | 2015-16 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 2.08 |
| 10 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్ | 2013-14 | 0.25 | 2014-15 | 0.00 | 429.12 | 0.00 |
| | | | | 2015-16 | 0.00 | 287.66 | 0.00 |
| | | | | 2016-17 | 0.00 | 132.18 | 0.00 |
| 11 | ఆంధ్రప్రదేశ్ పట్టణ ఆర్థిక మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ | 2013-14 | 0.15 | 2014-15 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2015-16 | 0.00 | 0.00 | 160.00 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 160.00 |
| 12 | ఆంధ్రప్రదేశ్ ఏవియేషన్ సంస్థ లిమిటెడ్ | ప్రారంభం నుండి (2005-06) మొదటి లెక్కలు సమర్పించ లేదు | | 2005-06 | లభించలేదు | లభించలేదు | లభించలేదు |
| | | | | 2006-07 | లభించలేదు | లభించలేదు | లభించలేదు |
| | | | | 2007-08 | లభించలేదు | లభించలేదు | లభించలేదు |
| | | | | 2008-09 | లభించలేదు | లభించలేదు | లభించలేదు |
| | | | | 2009-10 | లభించలేదు | లభించలేదు | లభించలేదు |
| | | | | 2010-11 | లభించలేదు | లభించలేదు | లభించలేదు |
| | | | | 2011-12 | 0.00 | 0.00 | 17.68 |
| | | | | 2012-13 | 0.00 | 0.00 | 17.87 |
| | | | | 2013-14 | 0.00 | 0.00 | 14.90 |
| | | | | 2014-15 | 0.00 | 0.00 | 30.98 |
| | | | 0.25 | 2015-16 | 0.00 | 0.00 | 13.26 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 31.04 |
| | మొత్తము | | 107.15 | | 0.25 | 848.96 | 447.81 |

| క్రమ సంఖ్య | రంగం మరియు కంపెనీ పేరు | వార్షిక లెక్కలు ఖరారు కాబడిన సంవత్సరం | చెల్లించిన మూలధనం | ఖరారుకాని లెక్కలకు చెందిన కాలం | వార్షిక లెక్కలు బకాయిపడిన సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన పెట్టుబడులు | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | ఈక్విటీ | ఋణాలు | గ్రాంట్లు |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| | తయారీ | | | | | | |
| 13 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తోళ్ళ పరిశ్రమల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ | 2013-14 | 2.27 | 2014-15 | 33.42 | 0.00 | 1.56 |
| | | | | 2015-16 | 0.00 | 0.00 | 2.85 |
| | | | | 2016-17 | 1.42 | 0.00 | 0.00 |
| 14 | ఆంధ్రప్రదేశ్ ఖనిజ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ | 2012-13 | 6.31 | 2013-14 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2014-15 | 0.00 | 15.00 | 0.00 |
| | | | | 2015-16 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| | మొత్తము | | 8.58 | | 34.84 | 15.00 | 4.41 |
| | విద్యుత్ | | | | | | |
| 15 | ఆంధ్రప్రదేశ్ నూతన మరియు పునరుద్ధరణీయ ఇంధన అభివృద్ధి సంస్థ లిమిటెడ్ | 2013-14 | 0.22 | 2014-15 | 0.00 | 0.00 | 0.87 |
| | | | | 2015-16 | 0.00 | 0.00 | 1.28 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 1.74 |
| 16 | ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ | 2015-16 | 454.44 | 2016-17 | 0.00 | 0.00 | 148.12 |
| | మొత్తము | | 454.66 | | 0.00 | 0.00 | 152.01 |
| | సేవలు | | | | | | |
| 17 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లిమిటెడ్ | 2013-14 | 3.00 | 2014-15 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2015-16 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| 18 | ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ | 2013-14 | 0.5 | 2014-15 | 0.00 | 0.00 | 0.19 |
| | | | | 2015-16 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| 19 | ఆంధ్రప్రదేశ్ సాంకేతిక సర్వీసుల సంస్థ లిమిటెడ్ | 2015-16 | 0.31 | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| 20 | ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ లిమిటెడ్ | 2013-14 | 2.19 | 2014-15 | 0.00 | 0.00 | 0.63 |
| | | | | 2015-16 | 0.00 | 0.00 | 88.00 |

| క్రమ సంఖ్య | రంగం మరియు కంపెనీ పేరు | వార్షిక లెక్కలు ఖరారు కాబడిన సంవత్సరం | చెల్లించిన మూలధనం | ఖరారుకాని లెక్కలకు చెందిన కాలం | వార్షిక లెక్కలు బకాయిపడిన సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన పెట్టుబడులు | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | ఈక్విటీ | ఋణాలు | గ్రాంట్లు |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| 21 | ఆంధ్రప్రదేశ్ బెవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ | 2014-15 | 0.14 | 2015-16 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| | మొత్తము | | 6.14 | | 0.00 | 0.00 | 88.82 |
| | ఇతరములు | | | | | | |
| 22 | ఓవర్ సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ | 2015-16 | 21.49 | 2015-16 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| 23 | ఆంధ్రప్రదేశ్ హస్త కళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ | 2013-14 | 2.00 | 2014-15 | 0.00 | 0.00 | 0.37 |
| | | | | 2015-16 | 0.00 | 0.00 | 1.48 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 10.00 |
| | మొత్తము | | 23.49 | | 0.00 | 0.00 | 11.85 |
| | పనిచేయుచున్న శాసనబద్ధ సంస్థలు | | | | | | |
| | వ్యవసాయం | | | | | | |
| 24 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ లిమిటెడ్ | 2013-14 | 8.97 | 2014-15 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2015-16 | 0.00 | 0.00 | 0.00 |
| | | | | 2016-17 | 0.00 | 0.00 | 0.00 |
| | మొత్తము | | **8.97** | | **0.00** | **0.00** | **0.00** |
| | సేవలు | | | | | | |
| 25 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ | 2013-14 | 201.27 | 2014-15 | 0.00 | 13.21 | 0.00 |
| | | | | 2015-16 | 0.00 | 249.18 | 118.00 |
| | | | | 2016-17 | 0.00 | 76.50 | 0.00 |
| | మొత్తము | | **201.27** | | **0.00** | **338.89** | **118.00** |
| | మొత్తము | | **998.11** | | **35.09** | **1206.65** | **1276.82** |

* ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆస్తులు మరియు అప్పులను పరిగణలోకి (విభజన ప్రతిపాదనలు) తీసుకొని తమ లెక్కలను ఖరారు చేసిన ఆంధ్రప్రదేశ్ బెవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ తో కలిపి

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ ఆర్థిక సంస్థ లిమిటెడ్ యొక్క చెల్లించిన మూలధనం ₹ 200.

## అనుబంధం 1.2 (ఎ)

### కడపటిగా పూర్తి చేయబడిన ఖాతాలు/లెక్కల ప్రకారము పి.ఎస్.యుల (రాష్ట్రానికి మాత్రమే చెందిన*) యొక్క సంక్షిప్త ఆర్థికస్థితి మరియు నిర్వహణ ఫలితాలను చూపే పట్టిక

(పేరా గ్రాఫ్ 1.1 & 1.14లో పేర్కొన్నట్లుగా)

(వరుస 5 నుండి 12 వరకు ఉన్న అంకెలు ₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | రంగం/ కంపెనీ పేరు | లెక్కల కాలం | వార్షిక లెక్కలు పూర్తి చేసిన సంవత్సరం | చెల్లించిన మూల ధనం | సంవత్సరం చివరి నాటికి బకాయి ఉన్న అప్పులు | పొగైన లాభము (+)/ నష్టము (-) | టర్నోవర్ | నికర లాభము(+)/ నష్టము (-) | ఆడిట్ వ్యాఖ్యల ప్రభావము* | వినియోగించిన మూల ధనం | వినియోగించిన మూలధనం పై రాబడి | వినియోగించిన మూలధనం పై రాబడి శాతము | ఉద్యోగుల సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
